Vol. VI
No. 3.

21st August, 1978.
(Monday)
30 Saravana, 1900 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | PAGES |
|---|---|
| Oral Answers to Questions. | .. 195 |
| Short Notice Question and Answer | .. 222 |
| Written Answer to Question (Starred) | .. 222 |
| Written Answers to Questions (Unstarred). | .. 223 |
| Matter under Rule 329: | |
| re: Payment of excessive compensation for the Lands acquired at Devar Emjal, village Medchal Taluk by the Social Welfare Dept. | .. 235 |
| Matter unper Rule 328: | |
| re: Seeking clarification on the statement on Excise Policy made by the Excise Minister | .. 236 |
| Adjournment Motion: | |
| re: Threat to Dowleshvaram anicut on account of heavy floods in Godavari (Consent not given) | .. 248 |
| Annual Financial Statement (Budget) for 1978-79: (General—Discussion) | .. 252 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1979

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
## PRINCIPAL OFFICERS

| | |
|---|---|
| Speaker: | Sri D. Kondiah Chowdary |
| Deputy Speaker: | Sri K. Prabhakar Reddy |
| Panel of Chairmen: | 1. Sri A. Eswara Reddy |
| | 2. Smt. M. N. Vijayalakshmi Devi |
| | 3. Sri S. Alwardas |
| | 4. Sri K. B. Siddayya |
| | 5. Sri S. Sambiah |
| | 6. Sri K. Govinda Rao |
| Secretary: | Sri K. Sriramachari |
| Joint Secretary: | Sri E. Sadasiva Reddy |
| Deputy Secretary: | Sri D. L. Narasimham |
| Assistant Secertaries: | 1. Sri M. Ramanadha Sastry |
| | 2. Sri S. Purnananda Sastry |
| | 3. Sri R. N. Sharma |
| | 4. Sri Md. Ghouse Khan |
| | 5. Sri T. L. Balarami |
| | 6. Sri M. Viswanatham |
| | 7. Sri P. Bashaiah |
| | 8. Sri A. V. G. Krishna Murthy |
| | 9. Sri V. S. R. Sarma |
| Chief Reporter: | Sri Habeeb Abdur Rahman |

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

Fourteenth Day of the Second Session of the Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 21st August, 1978

The House met at Half-Past Eight of the Clock

Mr. Speaker In The Chair

## ORAL ANSWERS TO QUESTIONS

### FUNCTIONING OF MULTI-PURPOSE CO-OPERATIVE SOCIETY, KASUMUR

252—

*1448-A. Q.—Sri M. Venkaiah Naidu (Udayagiri) :—Will the Minister for Co-operation be pleased to state :

(a) whether the Government have received representations against the functioning of multi-purpose co-operative society of Kasumur village, Nellore District and subsequently ordered supersession of the said society;

(b) whether it is also a fact, that the Government have appointed a new committee for the society but the out-going president has not handed over the minute and cheque books to the new Committee;

(c) if so, the action taken by the Government to recover the books from the past President, and

(d) the action taken by the Government on the President for misappropriation of Rs. 1 lakh of societies funds and on other charges such as cheating, forgery, sanction of Benami loans etc.?

సహకార శాఖా మంత్రి (శ్రీ ఎన్. అమరనాథరెడ్డి):—(ఎ) అవునండీ. 1974, ఏప్రిల్‌లో కసుమూరు బహుళార్ధ సాధక సహకార సంఘం మేనేజిమెంటుపై అర్జీలు అందిన మీదట, నెల్లూరులోని డివిజనలు సహకార అధికారి ఆంధ్రప్రదేశ సహకార సంఘాల చట్టంలోని 52వ విభాగం క్రింద ఆ సంఘాన్ని తనిఖీ చేయవలసిందిగా ఉత్తరువు చేశారు. ఆ సంఘం పని చేసే తీరులో

*An asterisk before the name indicates the confirmation by the Member.

కొన్ని తీవ్రమైన అవకతవకలు కాన వచ్చినందున 16-9-1975 తేదీగల ప్రొసీడింగుల ద్వారా ఆయన ఆ మేనేజిమెంటును రద్దు పరచి, ఆ సంఘానికి పర్సన్-ఇన్-చార్జిగా ఒక విస్తరణాధికారిని నియమించారు. విస్తరణ అధికారి 1-10-1975 తేదీన సంఘం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అయితే మాజీ అధ్యక్షుడు ఆయనకు రికార్డులు అప్పగించలేదు.

(బి) నెల్లూరులోని డివిజనలు సహకార అధికారి 15-6-1977 తేదీగల తమ ప్రొసీడింగుల ద్వారా, ఆ సంఘానికి సింగిల్ పర్సన్-ఇన్-చార్జి స్థానే అయిదుగురు సభ్యులుగల అధికార సంఘాన్ని నియమించారు. మాజీ అధ్యక్షుడు ఈ క్రొత్త సంఘం చైర్మన్‌కు కూడ రికార్డులను అప్పగించలేదు.

(సి) పర్సన్-ఇన్-చార్జిగా ఉన్న వ్యక్తి, పుస్తకాలను, రికార్డులను స్వాధీన పరచవలసిందని కోరుతూ, మాజీ అధ్యక్షునిపై నెల్లూరులోని 3వ అదనపు జుడీషియలు ఫస్టు క్లాసు మేజిస్ట్రేటు కోర్టులో క్రిమి లు కేసు దాఖలు చేశారు. పర్సన్-ఇన్-చార్జికి రికార్డులను అప్పగించవలసినదని మాజీ అధ్యక్షుని ఆదేశిస్తూ, 12-11- 1976 తేదీన కోర్టు తీర్పు ఇచ్చింది. మాజీ అధ్యక్షుడు కోర్టు ఆదేశాలను ఖాతరు చేయనందున ఆయన పై క్రిమినలు కేసు దాఖలు చేయవలసిందని 1977, జూన్‌లో ఏర్పాటు చేయబడిన కొత్త సంఘం ఛైర్మనుకు నెల్లూరు డివిజనలు సహకార అధికారి సలహా ఇచ్చారు. ఆప్రకారమే ఆయనపై కేసు దాఖలు చేయబడింది. ఇది నెల్లూరులోని 3వ అదనపు జుడీషియలు ఫస్టు క్లాసు మేజిస్ట్రేటు కోర్టులో పెండింగులో ఉన్నది

(డి) ఆ సహకార సంఘం కార్యకలాపాల విషయంలో సహకార సంఘాల చట్టంలోని 51వ విభాగం క్రింద విచారణ జరుపవలసిందని నెల్లూరు డివిజనలు సహకార అధికారి ఉత్తరువు చేశారు. అయితే రికార్డులు స్వాధీన పరచవలసిందని కోరుతూ పెట్టిన కేసు కోర్టులో పెండింగులో ఉన్నది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—1974 లో ఈ సహకార సంఘాన్ని సూపర్ సీడ్ చేశారు. ఆరోపణలు 1973 లో వచ్చాయి. 1974 లో సూపర్ సీడ్ చేశారు. మంత్రిగారు చెప్పింది బాగానే ఉంది-చాల ఆలస్యమైనప్పటికి కూడా, రికార్డు తీసుకోవడం కొరకు కోర్టులో కేసు జరుగుతోంది. దాని విషయం బాగానే ఉంది. లక్షా 98 వేల రూపాయలు దుర్వినియోగం, లేని వాళ్ళ పేర్లతో పెట్టినిధులు తీసుకోవడం, కొంతమంది వ్యక్తులు ఈ సంతకాలు మావి కావు అని చెప్పినపుడు దానిపైన ప్రభుత్వం విచారించి ఇది ఫోర్జరీ అని ఋజువు చేయడం, ఇవి అన్నీ జరిగినప్పటికీ కూడా వాటి మీద చర్య తీసుకోడానికి ప్రభుత్వానికి ఏమి ఇబ్బంది వచ్చింది ? ఇప్పటికైనా ప్రభుత్వం దానిపైన చర్య తీసుకుంటుందా ? ఇంత కాలం చర్య తీసుకోని అధికార్లపైన కూడా ప్రభుత్వం చర్య తీసుకుంటుందా ?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—ఆలస్యమైన మాట నిజమే. గౌరవ సభ్యులతో నేను అంగీకరిస్తున్నాను. ఇది 1974 లో సూపర్ సీడ్ కాలేదు 16-9-75లో సూపర్ సీడ్ చేశారు. తరువాత 117 క్రింద ప్రొసీడ్ కావడం, ఆ రికార్డ్సు స్వాధీన పరచుకునేదానికి రిజిస్ట్రార్ సర్టిఫికేట్ తీసుకొని కోర్టులో ప్రొసీడ్ కావడం

జరిగింది. కోర్టు, రికార్డు స్వాధీన పరచమని చర్యలు జారీ చేయడం జరిగింది. కోర్టు ఆదేశాలు కూడా ఉల్లంఘన చేశాడు; ఆ ఎక్స్‌ప్రెసిడెంటు. దాని తరువాత అతని పైన క్రిమినల్ కంప్లయింట్ ఫైలు చేయడం జరిగింది. ఇదీ జరిగిన సంగతి. ఇది కోర్టులో ఉన్న దానివల్ల, చట్టము సరిఅయిన పంథాలో లేని దానివల్ల ఈ లోపము జరిగింది. అతని మిస్ ఎప్రాప్రియేషన్, త్వరితంగా బయటపడేదానికి విచారణ జరిపేదానికి ప్రభుత్వం వెనుకాడదు అని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—రికార్డ్సు అవసరంలేదు. రికార్డులు సెంట్రల్ బ్యాంకువారి దగ్గర ఉన్నాయి. వారి దగ్గర ఉన్న రికార్డులు ఆధారముగానే సూపర్ సెషన్ ఆర్డర్ ఇచ్చారు. ఈ ఆర్డర్‌లో దొంగ పేరుతో ఎంత డబ్బు తీసుకుంది, ఫోర్జరీ చేసి ఎన్ని చెక్కులను ఆర్డర్ చేసింది, ఈ విధంగా 9 కౌంటుల మీద అతనిని పట్టుకున్నట్లు ఏ ఆఫీసరు అయితే సూపర్‌సీడ్ చేశారో ఆ డివిజినల్ కోపరేటివ్ ఆఫీసరు ఇచ్చారు. దాని ఆధారముగా అతని మీద ప్రొసీడు అయ్యేదానికి అధికారం ఉంది. ఎవరైతే అప్పు ఉన్నారని చెబుతారో వారికి అధ్యక్షుడు ఒక చెక్కు వ్రాసి వారు డబ్బు ఇచ్చినట్లుగా ఇచ్చేస్తున్నాడు. ఆ డబ్బును తిరిగి డిక్రీ చేసి, ఆ కట్టిన డబ్బును తిరిగి డిక్రీ ఇచ్చివేయవచ్చు కూడా. తిరిగి బ్యాంకుకు కట్టమని ప్రభుత్వం మీద వేరే కేసు పెట్టవచ్చును కూడా. ఎవరైతే అప్పు ఉన్నారో వారి అందరి పేర్లు సెంట్రల్ బ్యాంకులో ఉన్నాయి. వాళ్ళందరికీ ఇమీడియట్‌గా ఒక డిక్రీ ఇచ్చివేయవచ్చును కదా. ఈ లక్షా 90 వేల రూపాయలు ఇప్పటివరకు తీసివేసిన డబ్బు అంతా కూడా కేవలం అధికారుల కోసమే రాజకీయ నాయకుల కోసమే ఖర్చు పెట్టారు. మీరు వసూలు చేయాలి అన్నాకూడా అతని దగ్గర డబ్బు ఏమీ లేదు. అందువల్ల సెంట్రల్ బ్యాంకులో అసలు ఆలస్యం జరగడానికి ఈ అప్పులమీద డిక్రీలు ఇవ్వకపోవడానికి, డిక్రీలకు తప్పుడు సమాచారం ఇస్తూ వాటిని తిరిగి మళ్ళీ జమ చేయకుండా పోయినదానికి ఈ నేరాల మీద అతనిపైన చర్యతీసుకునేందుకు తక్షణమే మంత్రిగారు ఆదేశాలు ఇస్తారా?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—ఆదేశం ఇచ్చేదానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరము లేదు. ఆదేశం ఇస్తాను. అతను ప్రభుత్వంలో రివిజన్ పిటీషన్ ఫైలు చేశాడు. ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత 20-4-78 వ తేదీన అతని రివిజన్ పిటిషన్ కూడా కొట్టివేయడం జరిగింది. ఈ ప్రభుత్వం మిస్ ఎప్రాప్రియేట్ చేసిన ఎక్స్-ప్రెసిడెంటు పైన ఏ చర్యలైనా తీసుకోడానికి సిద్ధముగా ఉంది. ఇది బయట పెట్టే దానికి సిద్ధముగా ఉంది.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి (కల్వకుర్తి) :— ఈ ప్రశ్నలో రెండు భాగాలు ఉన్నాయి. ఒకటి మిస్-ఎప్రాప్రియేషను, రెండవది మిస్ ఎప్రాప్రియేషన్‌కంటే కూడా చీటింగు, ఫోర్జరీ ఫేబ్రికేషన్ ఆఫ్ రికార్డ్సు దీని మీద సెపరేట్‌గా క్రిమినల్ చర్యలు తీసుకోవచ్చు.

Sri N. Amaranatha Reddy :—I have no objection. We will tae all necessary action as far as this case is concerned, criminal, civil and whatever Sections are there we will take action.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— 1978లో ఎక్స్‌పర్టు కమిటీ శ్రీశైలము నుంచి నీళ్లు తీసుకురావాలని చెప్పింది. ఇది 78. ఇంతవరకు సర్వే అయిందా? ఏ స్టేజిలో ఉంది?

శ్రీ వి. నాగేశ్వర రావు :— శ్రీనివాసరావు గారి అధ్యక్షత క్రింద ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ పరిశీలించి ఒక రిపోర్టు ఇచ్చింది. ఆ రిపోర్టు శ్రీశైలం నుంచి నీటి గొట్టముల ద్వారా వచ్చేట్లయితే ఎంత అవుతుంది, సింగూరు ప్రాజక్టు నుంచి వచ్చేట్లయితే ఎంత అవుతుంది అని దాని మీద ఒక రిపోర్టు ఇచ్చారు, ఆ రిపోర్టు మనవిచేస్తాను. నీటి గొట్టముల పొడవు శ్రీశైలం అయితే 177 కి.మీ. లు, సింగూరు అయితే 60 కి.మీ. లు. ఇందులో పంపింగ్ సింగూరు అయితే 40 కి.మీ.లు, శ్రీశైలం అయితే 104 కి.మీ..లు. పంపింగ్ ఎత్తు సింగూరు అయితే 300 అడుగులు, శ్రీశైలం అయితే 1670 అడుగులు ఎత్తు. ఈ స్కీము అంచనా 7 కోట్ల 25 లక్షల రూ.లు సింగూరు ప్రాజక్టు అయితే డాముతో సహా, శ్రీశైలం అయితే డాము కాకుండా 8 కోట్ల 95 లక్షల రూ.లు అవుతుందని అంచనా వేశారు. 60 మిలియన్ గాలన్ల నీరు సింగూరు నుంచి వస్తుంది. శ్రీశైలం నుంచి 30 మిలియన్ గాలన్ల నీరు వస్తుంది. అయ్యే ఖర్చు సింగూరుకు అయితే వెయ్యి గాలన్లకు రు. రెండున్నర ఖర్చు అవుతుంది. శ్రీశైలంకు అయితే రు. మూడున్నర అవుతుంది. మైంటినెన్సు ఖర్చుల క్రింద శ్రీశైలంకు అయితే 5,33,000 రు.లు మిల్లి మీటరుకు ఖర్చు అవుతుంది. అందువల్ల 8 లక్షల రూ.లు దీనికి ఖర్చు అవుతుంది. ఈ రిపోర్టు ఇచ్చినందువల్ల సింగూరు ప్రాజక్టు ఉపయోగమునకు బాగా ఉంటుంది, ప్రజలకు నీరు అందచేయ డానికి ఖర్చు తక్కువ అనే ఉద్దేశ్యంతో సింగూరు ప్రాజక్టు తీసుకొని మొదలుపెట్టే దశలో ఉంది.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— ముఖ్యమంత్రిగారు శ్రీశైలం నుంచి హైదరాబాదు సిటీకి నీరు తెస్తామని చెప్పారు అపోజిషన్ పార్టీస్ లీడర్సు టాక్సులో. ఇప్పుడు సింగూరు ప్రాజక్టు. శ్రీనివాసరావు రిపోర్టు ఇచ్చి కూడా చాలా కాలం అయింది, ఇంతవరకు పొలిటికల్ డెసెషన్ లేదు. సర్వే కాలేదు, దానిగురించి ఏమంటారు ?

శ్రీ వి. నాగేశ్వరరావు :— మొన్ననే ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. జంటనగరాల జనాభా పెరిగిన దృష్ట్యా శ్రీశైలం ప్రాజక్టు కూడా తీసుకోవాలని ఉద్దేశ్యం ఉంది. దానిని కూడా పరిశీలిస్తున్నారు. నిపుణుల సంఘాన్ని, చీఫ్ ఇంజనీరును సంప్రదించి ఈ విషయం కూడా చేపట్టాలని ఆలోచన చేసి మొన్ననే ఒక నిర్ణయం తీసుకుంది. అపోజిషన్ వాళ్లతో కూడా మాట్లాడి తప్పకుండా ఇది కూడా చేపట్టాలనే ఉద్దేశ్యంతో ఉంది ప్రభుత్వం.

శ్రీ ఎమ్. ఓంకార్ (నర్సంపేట) :— ఇది 1972లో సమర్పించిన సిఫార్సులు, ఖర్చులు కూడా అప్పటివే. ఇప్పుడు 78కి రెండింతలు అయివుంటుంది ఖర్చులు. ఈ రెండు స్కీములలో ఏది శ్రేష్టమైనదానికి నిర్ణయం తీసుకున్నారు? రోజుకు అవసరాలు 101 మిలియన్ గాలన్లు అయితే సప్లయి చేస్తున్నది 60

మిలియన్ గాలన్లు మాత్రమే. మిగిలిన 51 మిలియన్ గాలన్ల లోటును ఏవిధంగా భర్తీ చేస్తున్నారు? ప్రజల ఇబ్బంది ఎలా తీరుస్తున్నారు?

శ్రీ వి. నాగేశ్వరరావు :— ప్రజలకు ఒక్కొక్కరికి తలసరి 40 గాలన్ల నీరు ఇవ్వవలసిన పరిస్థితి ఉన్నది. ఈ పరిస్థితిని బట్టి 20 గాలన్ల నీరు మాత్రమే ఇస్తున్నాము అందువల్ల కొంతమంది ఎక్కువ వాడుకుంటున్నారు. కొంతమంది తక్కువ వాడుకుంటున్నారు. ఇదీ జరుగుతున్న విషయం. సింగూరు ప్రాజక్టు 1976 ఖర్చుతో అంచనా వేశారు. శ్రీశైలం ప్రాజక్టు 1974 ఖర్చుతో అంచనా వేశారు. సింగూరు ప్రాజక్టు ప్రారంభించాము. డామ్ వర్కు పూర్తి అవుతున్నది పైపు లైను వర్కుకు మొన్ననే వాటర్ ట్యాంకుకు ఫవుండేషన్ వేయడం జరిగింది.

Sri S. Jaipal Reddy :-- The Government has already announced that it will take up Srisailam waters issue. What are the steps taken so far?

శ్రీ వి. నాగేశ్వరరావు :- తీసుకుంటాము. ఆలోచన చేస్తున్నాము. ఇంజనీర్లకు ఆదేశాలు ఇవ్వడం అయింది. ఎట్లా చేయాలి అనేది, ఒక కాల్వ తీసుకోవాలి, ఇరిగేషన్‌కు ఒక కాల్వ తీసుకోవాలి, మద్రాసుకు నీళ్లు ఇవ్వాలి అనే దాని మీద ఆలోచన చేస్తున్నారు.

POISONOUS CHEMICALS IN DRINKING WATER WELLS IN TWIN CITIES

256—

*1124 Q.—Sarvasri S. Jaipal Reddy and B. Machinder Rao (Secunderabad):— Will the Minister for Municipal Administration be pleased to state :

(a) whether any survey has been conducted regarding the existence of poisonous Chemicals in the drinking water wells in the twin cities of Hyderabad and Secunderabad.

(b) whether three persons died recently in Bolaram. and

(c) if so, the steps taken by the Government to protect city dwellers against these hazards?

శ్రీ వి. నాగేశ్వరరావు :—

(ఎ) లేదండీ.

(బి) ప్రైవేటు వ్యక్తులకు చెందిన ఒక బావిలో వస్తువులు బయటికి తీసే నిమిత్తం ముగ్గురు వ్యక్తులు ఆ బావిలో దిగినపుడు వారు మరణించినట్లు తెలిసింది.

(సి) కంటోన్మెంటు బోర్డు తమ బావులకు పిట్టగోడలు నిర్మించేందుకై చర్యలు తీసుకుంటున్నది.

Sri S. Jaipal Reddy :—There are number of open and unhealthy wells in the Hyderabad City. ఇంతవరకూ మునిసిపాలిటీ తరఫున సర్వే

చేయలేదు. సర్వే చేయిస్తారా ? ఈ విధంగా ఎన్నో బావులు ఉన్నాయి. ఆ బావులన్నీ వెంటనే క్లోజ్ చేయించాలి. క్లోజ్ చేయనందునే ఈ ముగ్గురూ చనిపోయారు. ఆ చనిపోయిన ముగ్గురికీ మీరు ఎంత ఎక్స్‌గ్రాషియా పే మెంట్ చేశారు. ?

శ్రీ వి. నాగేశ్వరరావు :—ఇది కంటోన్‌మెంటుకు సంబంధించినది. మనకు
8.50. a.m. ఏమీ సంబంధము లేదు. కంటోన్‌మెంటువారు బాధ్యత తీసుకుంటున్నారు. తీసుకోవాలి కూడా. కంటోన్‌మెంటువారు ఇచ్చిన రిపోర్టు చదువుతాను. "కంటోన్‌మెంటు ప్రాంతములో త్రాగేటి బావులలో విషపూరిత రసాయనాలు కనుగొనడానికి ఎలాంటి సర్వే జరుపలేదు. ఈ మధ్యనే ముగ్గురు వ్యక్తులు ఒక ప్రయివేటు బావిలో పడి మరణించినట్లు తెలిసింది. వారు బావిలోపడిన ఏ వస్తువుల కొరకో అక్కడికి వెళ్లారు. కంటోన్‌మెంటు స్వంత బావుల చుట్టూ చిన్న పిట్ట గోడలు ఉన్నాయి. ఆ బావిలో నీరు సాంపిల్సు తీసుకొని దానిని ఎనలైజు చేస్తారు. కంటోన్‌మెంటు ప్రాంతములో ఉన్న ఇతర ప్రయివేటు బావులు సర్వే చేస్తున్నారు. 1924 చట్టం సెక్షను 169 క్రింద అవసరము అయినప్పుడు వారికి నోటీసులు కూడా ఇవ్వడం జరుగుతుందనో కంటోన్‌మెంటు నిర్వహణాధికారి తెలియచేశారు.

శ్రీ యస్. జైపాల్‌రెడ్డి :— నేను హైద్రాబాదు, సికింద్రాబాదు నగరాల గురించి కూడా ప్రశ్న వేశాను. There are numbers of open and unhealthy wells in Hyderabad City — whether any survey has been made in respect of such wells in twin cities ? రెండవ ప్రశ్న బొలారమ్‌కి సంబంధించినది కావచ్చు. ప్రశ్న (ఎ) మాత్రము హైద్రాబాదు సికిందారాబాదు నగరాలకు సంబంధించినది.

శ్రీ వి. నాగేశ్వరరావు :— హైదరాబాదు గురించి అడగలేదు. మీరు కంటోన్‌మెంటు విషయమే అడిగినారు.

Sri S. Jaipal Reddy:— Whether any survey has been conducted regarding the existence of poisonous chemicals in the drinking water wells in the twin cities of Hyderabad and Secunderabad? సర్వే జరిపిస్తారా ? ఒక్క కంటోన్‌మెంటు ఏరియా బొలారమ్ లోనే కాకుండా హైదరాబాదు సిటీలో చాలా ఉన్నవి. సర్వే జరిపించాలి. Municipal Corporation of Hyderabad must take immediate steps.

Sri V. Nageshwara Rao :— Yes Sir.

### Drilling of Borewells in Twin Cities.

257--

*697 Q.-Sri B. Machinder Rao:- Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether bore wells were drilled in the twin cities to augment drinking water supply:

(b) if so, the number of such wells:

(c) the expenditure incurred;

(d) the quantity of drinking water made available; and

(e) the number of borewells requiring repairs?

శ్రీ వి. నాగేశ్వరరావు.: —

(ఎ) అవునండి

(బి) 1978లో హైదరాబాదులో 650, సికింద్రాబాదులో 154 బావులు. 1978లో హైదరాబాదులో 41, సికింద్రాబాదులో 11 బావులు త్రవ్వబడ్డాయి.

(సి) రూ. 12,64,120/-

(డి) ఒక్కొక్క బోరు బావి నుండి గంటకు సుమారు 200 గ్యాలన్లు మంచినీరు లభిస్తుంది.

(ఇ) 1978లో త్రవ్వబడిన 804 బోరు బావులలో 331 బావులకు మరమ్మతు చేయవలసి వచ్చింది. ఆ బావులు ఇప్పుడు మరమ్మత్తు చేయబడ్డాయి.

శ్రీ యస్. జైపాల్ రెడ్డి:— ఈ బోర్ వెల్స్ అండర్ గ్రౌండ్ వాటర్ కాబట్టి డ్రయినేజి నీరు కూడ మిక్స్ అయ్యే ప్రమాదము ఉంది. What are the preventive steps taken by the Department.

శ్రీ వి. నాగేశ్వరరావు:— అది జరగకుండా ఉండడానికి ప్రభుత్వము వారు ఎప్పటికప్పుడు నీటిలోంచి సాంపిల్సు తీసి పరీక్ష్యా చేస్తున్నారు. అట్లాగ జరిగినటువంటి వాటిని క్లోజ్ చేయడం కూడ జరుగుతుంది

## Mobile Coaching Unit in Rural Areas By A. P. Sports Council.

258---

*271 Q.-Sri E. Subba Rao (Kuchinapudi):- Will the Minister for Finance and Power be pleased to state:

(a) whether the A. P. Sports Council started mobile coaching units with a view to discover latent talent in rural areas;

(b) if so, the cost of enquipment including vehicles acquired by the Sports Council; and

(c) the progress made in this regard?

శ్రీ జి. రాజారామ్ (ఆర్థిక విద్యుచ్ఛక్తి శాఖామంత్రి.)

(ఎ) అవునండి.

(బి) రూ. 81,670/-

(సి) సంచార శిక్షణ విభాగం, 8 జిల్లాలలో వున్న 108 గ్రామాలలో శిక్షణ ఇచ్చింది కాని ఈ కార్యక్రమం వల్ల ఖర్చు ఎక్కువ అవు

తుందని కనుగొనడంవల్ల, ఇది 1975 జనవరి నుండి నిలిపివేయ బడింది.

ఈ క్రింద తెలిపిన కారణాలదృష్ట్యా, ఆంధ్రప్రదేశ్ క్రీడామండలి ఈ పథకాన్ని నిలిపివేసింది.

1. క్రీడలకు సంబంధించిన ఫిల్ములు దొరకకపోడం.
2. నిర్వహించడానికి ఖర్చు ఎక్కువ కావడం.
3. క్రీడామండలి కోచీలు దాదాపు అన్ని జిల్లాలలోను ఉండడం.

### Construction of Swimming Pools in the Districts

259—

*272 Sri E. Subba Rao:—Will the Minister for Finance and Power be pleased to state:

(a) the amount of grant paid by the Andhra Pradesh Sports Council for the construction of Swimming Pools in the districts;

(b) whether the grants have been utilised for this purpose; and

(c) if not, the steps taken in this regard?

శ్రీ జి. రాజారామ్:—

(ఎ) 1. కర్నూలు రూ. 95,000/-
2. శ్రీకాకుళం రూ. 10,000/-

(బి) కర్నూలుకు మంజూరుచేసిన గ్రాంట్లు పూర్తిగా వినియోగించ బడ్డాయి. కాని, స్విమ్మింగుపూల్ నిర్మాణంకోసం ఉద్దేశించిన స్థలం సరిపోని కారణంగా, శ్రీకాకుళంకు మంజూరుచేసిన గ్రాంటు వినియోగించబడలేదు.

(సి) మరొక స్థలాన్ని కేటాయించవలసిందిగా శ్రీకాకుళం మునిసిపాలిటీ కమీషనరును కలెక్టరు కోరారు. కేటాయింపు జరిగిన తర్వాత, స్విమ్మింగుపూల్ నిర్మాణ కోసం గ్రాంటు వినియోగించబడుతుంది.

శ్రీ గౌతు లచ్చన్న :—కలక్టరుగారు వేరే స్థలము గురించి శ్రీకాకుళం మున్సిపాలిటీని ఏ తేదీన అడిగారు? ఈ గ్రాంటుకు ఏమయినా టైము లిమిట్ ఉంటుందా? లేప్స్ అయ్యే అవకాశం లేకుండా చేస్తారా?

శ్రీ జి. రాజారామ్ :—ఈ డబ్బు లాప్స్ ఏమీ కాదు. శ్రీకాకుళం మున్సిపాలిటీ వారు చూపించిన స్థలము సరిపోదని, అది స్టాండర్డ్సు ప్రకారంగా లేదని చెప్పడంవల్ల వేరే స్థలం చూపించమని అడగడం జరిగింది. వారికి వ్రాయడం జరిగింది. ఇంకొక స్థలము ఐడెంటిఫై చేసే ప్రయత్నము వారు చేస్తున్నారు. డబ్బు మాత్రము లేప్స్ కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న :—మరొక స్థలం కేటాయించమని కలక్టరుగారు మున్సిపాలిటీ వారికి ఏ తేదీన వ్రాశారు?

శ్రీ జి. రాజారామ్ :—దీనిలో సరిగా లేదు. 1976 లో వ్రాయడం జరిగింది.

శ్రీ గౌతు లచ్చన్న :- తేదీ సరిగా లేదంటే అచ్చులో పొరపాటు, లేకపోతే తేదీ అసలు మీ రికార్డులోనే లేదా?

Sri G. Rajaram :—In the year 1976 నెల తేదీ ఇక్కడ సరిగాలేదు.

శ్రీ కె. వెంకటరామయ్య :—స్విమ్మింగు పూల్స్ ఆంధ్రప్రదేశ్‌లో ఏ ఏ జిల్లాలలో ఉన్నవి? ఏ ఏ జిల్లాలలో లేవు? లేని చోట్ల ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా?

శ్రీ జి. రాజారామ్:—అనేక జిల్లాలలో లేవు. రాష్ట్ర ప్రభుత్వము, రాష్ట్ర క్రీడామండలి వారు ప్రతి జిల్లాలోను ఒక్కొక్క స్విమ్మింగుపూల్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉంది. ప్రస్తుతానికి హైదరాబాదులో మాత్రము ఉంది. కర్నూలులో ఇప్పుడు స్విమ్మింగుపూల్ కోసం 70 వేల రూపాయల వరకు ఖర్చు అయింది. దాదాపు నిర్మాణం పూర్తి అయింది. గుంటూరు, కృష్ణా జిల్లాలలో కూడా ఏర్పాటు కామన్నవి. అక్కడ స్థలాల సేకరణ జరుగుతోంది.

శ్రీ పోతిన చిన్న :—విజయవాడలో కృష్ణానది ఒడ్డున 50 ఎకరాల స్థలములో పార్కు నిర్మిస్తున్నారు. అందులో ఈ కొలనుకు కావలసిన ఎన్ని ఎకరాల భూమి సయినా ఈయవచ్చు. అది గవర్నమెంటు భూమి మునిసిపాలిటీ క్రింద ఉంది. రెవెన్యూ పోరంబోకు. కాబట్టి అక్కడ కొలను నిర్మించే దానికి కావలసిన చర్యలన్నీ తీసుకోవలసినదిగా మనవి చేస్తున్నాను.

శ్రీ జి. రాజారామ్ —నా దగ్గర ఉన్న భోగట్టా ప్రకారం విజయవాడ మున్సిపాలిటీ వారు ఇది వరకే కొంత భూమి ఇవ్వడం జరిగింది. వారికి డబ్బు ఇవ్వడానికి క్రీడామండలి వారు ప్రయత్నము చేస్తున్నారు. ఈ క్రీడలకు ఖర్చు పెట్టే డబ్బు చాలా తక్కువగా ఉంటోంది. కాబట్టి అది జరగలేదు. ఈ సంవత్సరము దీని కొరకు బడ్జెట్ ఎలాట్‌మెంటు డబుల్ చేయడం జరిగింది.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—అసలు విజయవాడ మున్సిపాలిటీ వారు ఎంత స్థలము కేటాయించారు? మన ప్రభుత్వము ఎంత డబ్బు ఇవ్వడానికి ఒప్పుకున్నారు. స్థల నిర్ణయము జరిగిందా? దాని వివరములు స్పష్టముగా తెలియ చేయమని కోరుతున్నాను.

శ్రీ జి. రాజారామ్ :—విజయవాడ మున్సిపాలిటీ వారు ఆ స్థలము ప్లాండర్సు, ఎస్టిమేట్సు ఇచ్చిన తరువాత డబ్బు ఇవ్వడం జరుగుతుంది. క్రీడల కోసం 30 లక్షల ఎలాటుమెంటును ఈ సంవత్సరము 62 లక్షలు చేశాము.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం) :—ఇది మంచి ఎక్సరసైజే. మంత్రుల ఇళ్ళలో వీటిని నిర్మించే ఏర్పాటు ఏమయినా చేశారా ?

Mr. Speaker :—The Minister need not answer.

Seperate Directorate for Sports

260—

* 7-(F)-Sri Bhattam Srirama Murthy:—Will the Minister for Finance and Power be pleased to state:

(a) whtheer the Government intends to consistitute a separate Directorate for sports;

(b) if so, when and the nature of its functions; and

(c) the other details thereof?

శ్రీ జి. రాజారాం:—

(ఎ), (బి (సి) :-క్రీడల కొరకు ప్రత్యేక డైరక్టరేటు ఏర్పాటుచేయడానికి ఆంధ్రప్రదేశ క్రీడామండలి, ప్రతిపాదనలు సమర్పించింది. విద్యాశాఖతో సంప్రదించి ఈ విషయం పరిశీలించబడుతున్నది.

Submersion of Villages Under the Lower Manar Dam

261—

*278 Sri Ch. Kasaiah (Kothagudem):—Will the Minister for Major Irrigation be pleased to state:

(a) the number of villages in Adilabad and Nizamabad districts likely to be submerged under the Lower Manar dam:

(b) the population that would be affected by this submersion;

(c) the amount of compensation that would be paid to the affected people; and

(d) the steps taken by the Government for the rehabilitation of these affected families?

పార్లమెంటరి సెక్రటరీ (శ్రీ ఆర్. నాగభూషణం):—

(ఎ) దిగువ మానేరు డాము క్రింద ఆదిలాబాదు, నిజామాబాదు జిల్లాలలో ఏ గ్రామాలుగాని మునిగిపోవడం లేదు.

(బి) (సి) (డి) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

Seminar on Better Water Management at Vijayawada

262—

*1067 Sri K. Govinda Rao (Anakapalli):—Will the Minister for Major Irrigation be pleased to state:

(a) whether a Seminar was conducted on better water management at Vijayawada in the month of April, 1978;

(b) if so, the suggestions made in the said Seminar; and

(c) the steps proposed to be taken by the Government for better water Management?

పార్లమెంటరి సెక్రటరి (శ్రీ ఆర్. నాగభూషణం)—(ఎ) "జలాల ఉత్తమ నిర్వహణ" అనే విషయంపై విజయవాడలో ప్రభుత్వం ఎట్టి గోష్ఠి నిర్వహించలేదు అయితే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) వారికి చెందిన అనధికార సంస్థ అయిన విజయవాడ సెంటర్ 29-4-78, 30-4-78 తేదీలలో నీటిపారుదల వ్యవస్థ నిర్వాహణలో ఎదురవుతున్న సమస్యలపై ఒక గోష్ఠి నిర్వహించింది.

(బి) ఈ గోష్ఠిలో ఆమోదించిన ముఖ్య తీర్మానాల జాబితా సభా సమక్షంలో ఉంచబడింది.

(సి) పంటలు పండించడంలో ఆధునిక పరిస్థితులను ప్రవేశ పెట్టడానికి జలాల ఉత్తమ నిర్వహణకు సంబంధించిన విషయాలను చూసేందుకు పారుదల ప్రాంతం అభివృద్ధి శాఖను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కృష్ణా, గోదావరి డెల్టాలు తుంగభద్రా ప్రాజెక్టు సముదాయంలోని పాతకాలువ పద్ధతులను ఆధునీకం చేసే నిమిత్తం పెద్ద తరహా నీటి పారుదల ఛీఫ్ ఇంజనీరు కార్యాలయంలో "ఆధునీకీకరణ" విభాగం పనిచేస్తున్నది.

ఇన్‌స్టిట్యూటు ఆఫ్ ఇంజనీర్సు (ఇండియా), విజయవాడ సబ్ సెంటరు 29-4-78 మరియు 30-4-1978 తేదీలలో నిర్వహించిన గోష్టిలో ఆమోదించిన ముఖ్య తీర్మానముల జాబితా.

1. నీటి పారుదల పద్ధతుల సమర్ధవంతమైన ప్రణాళికకు, అమలుకు విశ్వాసనీయమైన జలసంబంధమైన సమాచారము ముందే అవసరమైనందున పాత నీటి పారుదల ప్రాంతముల, క్రొత్త ప్రాజెక్టుల పారుదల ప్రాంతాలలో తనంతట ను రికార్డు చేసే వర్షపాతములను కొలచు కేంద్రాలను స్థాపించుట అవసరమని భావించబడింది. జలాల క్రమీకరణపై సమర్ధవంతమైన అజమాయిషీ వినియోగించేటందుకు అన్ని ముఖ్య కాలువలు, మురుగు కాల్వలపై నీటి మట్టములను రికార్డు చేసే ఆటోమాటిక్ కేంద్రాలను కూడా ఏర్పాటు చేయాలి. వివిధ వ్యవసాయ వాతావరణ పరిస్థితుల క్రింద పంటల నీటి అవసరములను అంచనా వేసేటందుకు, కావలసిన ముఖ్యమైన వాతావరణ సంబంధ సమాచారములను కలిపేటందుకు మెటీరియొలాజికల్ స్టేషన్లను కూడా ఏర్పాటు చేయాలి.

2. వ్యవసాయ ఉత్పత్తిని గరిష్ఠ స్థాయికి పెంచే నిమిత్తం లభ్యమైన నీటి వనరులను సాధ్యమైనంత ఎక్కువగా వినియోగించేటందుకు వెంటనే తక్షణ చర్యగా కృష్ణా డెల్టా, గోదావరి డెల్టా, నిజాంసాగర్, కె.సి. కాలువ, పెన్నారు డెల్టా వంటి పాతనీటి పారుదల పద్ధతుల ఆధునికీకరణ చేపట్టాలి. వెంటనే పైన తెలిపిన వాటికి ప్లాను తయారు చేయటానికై రాష్ట్ర నీటి పారుదల శాఖలో ప్రస్తుతమున్న ఆధునికీకరణ విభాగంలోని సిబ్బంది సంఖ్యను పెంచాలి.

3. వ్యవసాయ అభివృద్ధి పనులకు హాజరయ్యేందుకు కేంద్రీకృత వ్యవసాయ ఉత్పత్తి పథకాలను అమలు పరచేందుకు కృష్ణా, గోదావరి డెల్టాలవంటి పాత నీటి పారుదల పద్ధతులకు కూడా పారుదల ప్రాంత అభివృద్ధి అధికార వర్గాలను ఏర్పాటు చేయాలి.

4. నీటి పారుదల పద్ధతుల సమర్ధవంతమైన నిర్వహణకు, ఏకీకృత నియంత్రణం కలిగి ఉండేటందుకు వెంటనే భారత ప్రభుత్వం రాష్ట్రాలకు పంపి, సర్క్యులేట్ చేసిన మోడల్ ఇరిగేషన్ బిల్లును త్వరగా శాసనం చేయాలి.

5. నీటి పారుదల, వ్యవసాయ తదితర శాఖల సమన్వయ కృషి ద్వారా, వ్యవసాయ పరిశోధనా ప్రయోజనములను క్షేత్ర స్థాయికి బదిలీ చేసేటందుకు వ్యవసాయ విస్తరణ సర్వీసులను పెంచాలి.

6. నీటి పారుదల, వ్యవసాయ శాఖల్లోని అధికారులకు సర్వీసు శిక్షణ లోను, భూమి మరియు నీటి నిర్వహణలోని నవీన పద్ధతుల్లోను సౌకర్యాలు కల్పించడానికి సిబ్బంది శిక్షణ సంస్థలు ఏర్పాటు చేయాలి. అమరావతి, గరిక పాడులలో ప్రస్తుతం వున్న ప్రదర్శన క్షేత్రాల స్థాయిని నీటి నిర్వహణ,. పరిశోధన, మరియు శిక్షణ కేంద్రాల స్థాయికి పెంచవచ్చును.

7. నీటి పారుదల విధానాలను నిర్వహించడానికి తగినన్ని నిధులు కేటాయించాలి. రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రులు 1977 నవంబరులో, ఢిల్లీలో జరిపిన తమ 6వ సమావేశంలో సిఫార్సు చేసినట్లు పారుదల ప్రాంతానికి ఒక హెక్టారుకు ఇప్పుడున్న రూ. 25 రేటును కనీసం రూ. 50 కు పెంచాలి.

8. నీటి నిర్వహణకు సంబంధించిన ఆధునాతన పద్ధతుల్లో ఉన్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని సాధించడానికి నీటి పారుదల శాఖలో అర్హులైన ప్రతిభ గల అధికారులు దేశంలోను, విదేశాలలోను పర్యటనలు చేసేటందుకు సౌకర్యాలు కల్పించాలి.

9. భూగర్భ నీటిని మెరుగు పరుస్తున్న కాలువ నీటితో కలిపి ఉపయోగించే ప్రణాళిక తయారు చేయడానికి,పంటలను పండించే పద్ధతుల్లో తగు మార్పులు తేవడానికి పాత నీటి పారుదల పద్ధతులు మరియు కొత్త నీటి పారుదల ప్రాజెక్టుల క్రింద గల పారుదల ప్రాంతాలలో భూ సర్వేలను, భూగర్భ నీటి సర్వేలను త్వరగా చేపట్టాలి.

10. పారుదల ప్రాంతాలలో మురుగు పారుదలసౌకర్యాలు మెరుగు పరచడానికి ప్రత్యేక ప్రాధాన్యత చూపాలి.

11. పారుదల కాలువలను కొన్నింటిని ఎంపికచేసి వాటి అడుగు భూభాగానికి సిమెంటు చేయడం ద్వారా నీరు వృథా కావడాన్ని తగ్గించేటందుకు ప్రయత్నాలు చెయ్యాలి.

12. ప్రయోజనంపొందే వారు నీటి పారుదల నిర్వహణ లోపాలు పంచుకొనేటట్లు చేయాలి. ప్రాజెక్టులోని ప్రతి పంపిణీ కాలువకు నీటి వినియోగదార్ల సంఘాలు ఎర్పాటు చేయవచ్చు.

శ్రీ పూలసుబ్బయ్య :—దానిలో కొన్ని సిఫార్సులు చేయబడినాయి. ఆ
9-00 a.m. సిఫార్సులలో ప్రభుత్వం వేటిని ఆమోదించి అమలు జరిపేదానికి తీర్మానించుకొన్నది ?

శ్రీ జి. వి. సుధాకరరావు (పెద్దతరహా నీటిపారుదల మరియు వాణిజ్య పన్నుల శాఖామంత్రి) :—ఆ సలహాలన్నీ పరిశీలనలో ఉన్నాయి. వేటిని ఒప్పుకోవాలో, వేటిని ఒప్పుకోవద్దో, వేటిని ఎప్పుడు అమలులోకి తేవాలో, వేటిని తేవద్దో ఆలోచించబడతాయి.

శ్రీ పూల సుబ్బయ్య :—ఆ సిఫార్సులలో రెండవది- వ్యవసాయోత్పత్తిని గరిష్టస్థాయికి తెచ్చే నిమిత్తం లభ్యమయ్యే నీటివనరులను సాధ్యమైనంత ఎక్కువగా వినియోగించేందుకు తక్షణ చర్య తీసుకోవాలి. కృష్ణా,గోదావరి, నిజాంసాగర్, కె.సి.కెనాల్. పెన్నార్ డెల్టా వగైరా. ఇది చాల ముఖ్యమైనటువంటిది. ఆ సిఫార్సులను అమలు జరుపుతారా లేదా ? సిఫార్సు సిఫార్సుగానే వదలి వేస్తారా ?

శ్రీ జి.వి. సుధాకరరావు :—ప్రైవేటు సంస్థలు ఎన్నో సిఫార్సులు,ఎన్నో సలహాలు చేస్తూ ఉంటాయి. ఇది కూడ ప్రైవేటు సంస్థ. ఏ సలహావచ్చినా, ఏ సిఫార్సు చేసినా ప్రభుత్వం ఆలోచిస్తుంది. వారు అడిగిన ప్రశ్న ఆలోచనలో వున్నది. దానిని గురించి నిర్ణయం తీసుకుంటాము. అది మేముకూడ అవసరం అనుకుంటున్నది. వారు యిచ్చిన సిఫార్సు, మా ముందు ఉన్న సమస్య యివి రెండూ కలుస్తూనే ఉన్నాయి. వాటిని గురించి ఆలోచిస్తాము.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—వాటర్ యూజ్ మేనేజిమెంట్ టెక్నిక్స్‌ను విరివిగా వాడాలని సిఫార్సు చేశారు. వాటర్ యూజ్ మేనేజిమెంట్ కొరకు ఒక సెల్‌ను ఎస్టాబ్లిష్ చేస్తారా ?

శ్రీ జి.వి. సుధాకరరావు :—కమాండ్ ఏరియావారు సలహా యిచ్చినట్లు దీనిలో ఈ విషయం వున్నది. అట్లాగే కృష్ణా గోదావరి డెల్టాల మాడరనైజేషన్ సెల్ అని కూడ వున్నది. ఈ పనే వారు చేస్తూ ఉంటారు.

శ్రీ పోతినచిన్న (విజయవాడ-వెస్ట్) :— అప్పారావుపేట, నైనవరం పొలాలు సేద్యం చేసుకోడానికి మొదటినుంచి నీళ్ళు లేవు. ఒక కాలవ త్రవ్వి పోశారు. రైతులందరు ఏ మాత్రం పండించుకోడానికి వీలు లేనటువంటి స్థితిలో అప్పారావుపురం, మంగళాపురం, నైనవరం మొదలైన అయిదారు గ్రామాలు ఉన్నాయి. భూమి అయితే వున్నది. మెట్ట సేద్యానికి ఉపయోగం లేకుండా ఉన్నది. పల్లం చేసుకోడానికి వీలులేకుండా వున్నది. దానికి నీరు అందించ డానికి కృష్ణానది నీరును కొంతవరకు కాలవ త్రవ్వారు. ఆ కాలవ అవతలకు వెళ్ల కుండా వున్నది. అది త్వరగా చేయించి రైతులకు సౌకర్యం కలుగజేస్తారా ?

శ్రీ జి. వి. సుధాకరరావు:—డ్రైనేజీ నీళ్లు, వర్షాకాలంలో పొలాలలో నీళ్లు అన్నీ కలిసిపోతున్నాయి. వర్షాకాలంలో వర్షం నీరు పొలాలలో నుంచి పారుతున్నప్పుడు ఆ నీరు మళ్లీ పొలాలకు ఉపయోగించే సమస్య ఎట్లా ఉత్పన్నం అవుతుంది ? కాదు. అది పోను యింకా ఎక్కడైనా నీరు వృథాగా పోతూ ఉన్నాయి అంటే వాటిని తప్పకుండా ఉపయోగించుకొని అయినంత వరకు వాటిని పొలాలకు వాడుకోజాలుతాము. తక్షణమే అంటే దానికి స్కీమ్స్, ప్లాన్

ప్రొవిజన్, ఫండ్స్ యివన్నీ ఉంటాయి ఇవన్నీ ఉన్నప్పటికి కూడ చేయాలనే ఉద్దేశ్యము. తప్పకుండా ఆ నీటిని ఉపయోగించుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వున్నది.

శ్రీ పూల సుబ్బయ్య :—ఇన్‌స్టిట్యూట్ అఫ్ యింజనీర్స్ సిఫారసులు చేశారు. అంతకు పూర్వమే రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రులు 1977 నవంబరులో సమావేశమై దీనికిగాను నిధులు కేటాయించాలని తీర్మానం చేశారు. దానిననుసరించి నిధులు కేటాయింపు చేస్తారా? మోడరనైజేషన్ ఆఫ్ యిరిగేషన్ సిస్టమ్. దానిని గురించి బడ్జెట్‌లో లేనట్లుగా వున్నది. ప్రభుత్వం తీసుకొన్న టువంటి సిఫారస్సుల ప్రకారం కేటాయింపులు చేస్తారా ?

(జవాబులేదు)

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (వుయ్యూరు) :— టెయిల్ ఎండ్ యిరిగేషన్‌కు సంబంధించి కొన్ని వేల మంది రైతులు బాధపడుతున్నారు. నీళ్లన్నీ సముద్రంలోకి పోతున్నాయి. నారు పెరిగిపోయి వున్నది. చేలో ఊడ్పువేసు కోడానికి నీరు ఇవ్వడం లేదు. దాదాపు నాలుగు సంవత్సరాలుగా యిదే పరిస్థితి కొనసాగుతున్నది. అది క్లారిఫై చేసి చెప్పండి.

శ్రీ జి. వి. సుధాకరరావు :—రెండు మూడు ప్రశ్నలు ఉన్నాయి. అయినా ఒక దానికొకటి సంబంధం ఉన్నది. మాడరనైజేషన్ సెల్ వారు కృష్ణా గోదావరి డెల్టా ఏరియాలో ఏమి చేయాలని స్టడి చేస్తున్నారు. స్టడీ చేసి ప్రిపోజల్స్ వచ్చినప్పుడు అదే ప్రకారం తప్పకుండా బడ్జెట్‌లో నిధులు కేటాయించవలసి వస్తుంది.

శ్రీ పూల సుబ్బయ్య :—ఈ బడ్జెట్‌లో కేటాయింపులు లేవా ? ఆలోచన వున్నదా ?

శ్రీ జి. వి. సుధాకరరావు:—ఆ స్కీమ్స్, ప్రిపోజల్స్ ముందుకు వచ్చిన తరువాత అవసరమైన ఖర్చు కొంతవరకైనా కేటాయించుతాము. స్కీమ్స్, వాటి ఎస్టిమేట్స్, ప్లాన్స్ ఏమి అనేవి రావాలి వచ్చిన తరువాత తప్పకుండా బడ్జెట్‌లో కేటాయించవలసి వస్తుంది.

శ్రీ పి. వెంకటరావు (నూజివీడు):—ఈ సమావేశం కృష్ణా వాటర్ గురించి కాదు. రాష్ట్రంలో ఎవైలబిలిటీ ఆఫ్ వాటర్, తక్కువ నీటితో ఎక్కువ పంటలు ఎట్లా పండించుకుంటాము అని. మోడరైజేషన్ ఆఫ్ స్కీమ్, ఇరిగేషన్ ఫెసిలిటీస్ వీటిమీద చర్చ జరిగింది అది నిజాం సాగర్ కావచ్చు. నాగార్జున సాగర్ కావచ్చు. ఇప్పటివరకు వాటర్‌ను ఎక్కువగా వృధా చేస్తున్నాము అని ఒప్పుకున్నాము. కమాండ్ ఏరియా ఒకదానిని పెట్టి చేయడం జరుగుతోంది. ఎంతసేపు మంత్రిగారు రాష్ట్రం యొక్క నిధులు కేటాయిస్తామనే మాట చెపుతు చెప్తుతున్నారు, మీవల్ల కాదు. మీరు చేయలేరు ఈ పని. ఈ నాటికి ఆ ఆలోచన మూలంగా సర్వనాశనం అవుతున్నారు ఫర్కాదు జిల్లాలలో. మీ దగ్గర ఏమి వున్నది ? డబ్బు తీసుకవచ్చి అది చేయడం సాధ్యంకాదు. క్లియర్‌గా

ఈఒపీనియన్ తో ఉండండి. సెంట్రల్ గవర్నమెంట్ ఫండ్స్ యివ్వనిదేయిక్కడున్నటు వంటి వాటర్ ను, మోడరనైజేషన్ అఫ్ కెనాల్స్ను సరిగా ఉపయోగించలేము అని కాటగారికల్ గా చెప్పండి. రాష్ట్రంలో నిధులు కేటాయిస్తామని పూల సుబ్బయ్యగారు అడిగినదానికి సమాధానం చెపుతున్నారు. ఏమి ఉన్నది మీదగ్గర? మీ దగ్గర ఉన్న డబ్బు ఎంత? మీరు యివ్వడానికి సాధ్యం కాదు. సెంట్రల్ గవర్నమెంట్ నుంచి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామని చెప్పండి. దానికి కావలసిన ఫాలో అప్ కార్యక్రమం తీసుకోండి.

శ్రీ జి. వి. సుధాకరరావు:— వెంకట్రావుగారు సెలవిచ్చినట్లుగా సెంట్రల్ గవర్నమెంటుతో ప్రయత్నం చేస్తాం, వస్తే మంచిదే. సెంట్రల్ గవర్నమెంటు 9-10 a.m.
నుంచి ఎంత రాబడితే అంత త్వరగా మన పనులు జరుగుతాయి.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :— ఇప్పటికి నేను మూడు సార్లు అడిగాను టెయిలెండ్ యిరిగేషన్ కు సంబంధించి, అక్కడ నీళ్ళు రాక చాలా యిబ్బంది కలుగుతున్నది. మీరు దీనికి సంబంధించి ఏదయినా సమావేశం ఏర్పాటు చేస్తారా, లేదా ?

శ్రీ జి. వి. సుధాకరరావు :— టెయిలెండ్ నీళ్ళ సమస్య ప్రతి ప్రాజెక్టు క్రిందా వుంది. దానికి అనేక కారణాలు వున్నాయి. ఏ పొలానికి ఎంత నీరు కావాలి అనే విషయానికి సంబంధించి కమాండ్ ఏరియా డెవలప్ మెంట్ స్కీము వుంది. దానిక్రింద అయినంతవరకు. నీళ్లు ఆపకుండా చేయడానికి ఎన్నో ప్రపోజల్స్ వున్నాయి. క్రింద నుంచి నీళ్ళు యిచ్చుకుంటూ రావాలని యీ విధంగా పది పన్నెండు పద్ధతులు వున్నాయి. దాని ప్రకారం టెయిలెండ్ కు నీళ్లు యిచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొన్ని పరిస్థితులలో, టెయిలెండ్ కు నీళ్లు అందనప్పుడు, వేరే స్థానికంగా . వుండే సోర్సెస్ ద్వారా, వాటిని కూడా వుపయోగించుకుని టెయిలెండ్ కు నీళ్ళు యివ్వాలని వుద్దేశం. ..

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు :— వేరే రిసోర్సెస్ ఎక్కడ నుంచి వస్తాయి ? వృధాగా కాల్వలో నీళ్ళు సముద్రంలోకి పంపించేస్తున్నారు. ఇక్కడ నార్లు రెడీగా పెట్టుకుని, దుక్కిదున్ని వున్నదానికి నీళ్ళు యివ్వడంలేదు. నాలుగేళ్ళ నుంచి రైతులు గోలపెడుతున్నారు. బోలెడు పెటిషన్సు వచ్చాయి. ఈ విషయం ప్రభుత్వం అర్థం చేసుకున్నట్లు కనబడడంలేదు. దయచేసి ఇప్పుడైనా ఆలోచిస్తారా ?

మిస్టర్ స్పీకర్ :— గవర్నమెంటు దీనిని యాక్టివ్ గా కన్సిడర్ చేస్తుంది.

## Sanction of Old Age Pensions by Government

265

*4-R Q— Sri Nallapareddi Sreenivasulu Reddy (Venkatagiri):— Will the Minister for Social Welfare be pleased to state:

(a) whether the Government have instructed the officers concerned not to sanction old age pensions until further orders;

(b) if so, the renasons therefor : and

(c) whether the District Treasury Officers are sending money order to the pensioners on 1st of every month, and if not the reasons therefor ?

సాంఘిక సంక్షేమం, ఆదివాసి సంక్షేమ శాఖామంత్రి (శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభరాజు :—(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

(సి) ఆంధ్రప్రదేశ్ వృద్ధాప్యపు పింఛను నియామకళి ప్రకారం, సాధారణంగా ప్రతినెల ఆరంభంలో మనిఆర్డర్ల ద్వారా వృద్ధాప్యపు పింఛనులు పంపిణీ చేయటం జరుగుతుంది. జిల్లా ట్రెజరి కార్యాలయాలలో పనికి, పింఛనుదార్లకు ఉపకరించే విధంగా పింఛనుదార్లు తమ పింఛను మొత్తాన్ని నిర్ణీత కాలంలో అందుకొనేటట్లుగా పంపిణీ ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. ఇందుకోసం ప్రతినెలా మొదటి తేది నుండి 15వ తారీఖు వరకు జిల్లవారిగా పింఛనుదార్లకు మనిఆర్డరు పంపించబడతాయి.

శ్రీ కె. వెంకట్రామయ్య (గూటి) :—ఈ ఓల్డ్ ఏజ్ పెన్షన్స్‌కు సంబంధించి అనంతపురం జిల్లాలో వేలకొద్ది అప్లికేషన్స్ శాంక్షన్ అయి రెడీగా వున్నాయి. కాని, వారికి మాత్రం డబ్బు యివ్వడం లేదు. శాంక్షన్ అయివున్నా, వారికి యివ్వడం లేదు. వారు చనిపోతున్నారు. కాబట్టి ప్రభుత్వం దయచేసి వారు బ్రతికివున్నంతవరకు కనీసం ఒకటి రెండు సార్లయినా యీ పెన్షన్ యిస్తే మంచిది. అందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా ?

శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు :—ఇటువంటి యిబ్బందులు విశేషినా ఎక్కడైనా వుంటే వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తే తప్పకుండా వాటిగురించి తెలుసుకుంటాను.

శ్రీ కొరటాల, సత్యనారాయణ (రేపల్లె):—మంత్రిగారు 77-78 లో కొత్తగా మంజూరు చేయడం ఆపు చేయలేదు. అంటున్నారు. ఈ ఆరుదాకు మాసాలలో క్రొత్తగా మంజూరు చేసినవి ఏమైనా వున్నాయేమో చెబుతారా ? నాకు తెలిసినంతవరకు, యీ మధ్య గుంటూరు జిల్లాలో రెండు మూడు మాసాలుగా పెన్షన్ రావడం లేదు. శాంక్షన్ చేసినప్పటికి, వారికి యివ్వక పోవడంవల్ల వారు గతించిపోతున్నారు. ఇది చాలా విచారకరమైన విషయం, అందుకని శాంక్షన్ చేసిన వెంటనే యివ్వడానికి అవసరమైన చర్యలు తీసుకుంటారా ?

శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు :—నేను మనవిచేశాను. ఇటువంటివి ఏవయినా వుంటే, ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే తప్పకుండా కనుక్కుంటాము. ప్రివియస్‌గా యిస్తున్నవారికి మనిఆర్డర్స్ రావడంలో డిలే జరుగుతున్నదని తెలిసి పోస్టల్ డిపార్టుమెంటుకు వ్రాసి పంపించమని చెప్పాను. అందుచేత, ఏదయినా వుంటే నా దృష్టికి తీసుకువస్తే నేను కనుక్కుంటాను.

శ్రీ వి. రంగారావు (బందరు) :—ఈ ఓల్డు ఏజ్ పెన్షన్స్‌కు సంబంధించి అప్లికేషన్స్ బాగా పేరుకుపోయి వున్నాయి. జిల్లాకు యిన్ని అని ఒక పద్ధతి ప్రకారంగా యిస్తారా ? రాష్ట్రంమొత్తంమీద యివ్వడానికి మీకు శక్తి వుందా ? ఏదో ఒక నిర్ణయం తీసుకోకపోతే లాభం లేదు. ఎగబడి అప్లికేషన్స్ యివ్వడం, అవి డిస్పోజ్ గాకుండా పెండిగుగావుండి సంవత్సరాలు గడచిపోవడం జరుగుతున్నది ఏదయినా ఒక నిర్ణం తీసుకుని, యీ జిల్లాకు యింత మొత్తం యీ జిల్లాకు యింత మొత్తం అని ఒక నిర్ణయం తీసుకుంటే, ఆ మొత్తంలో అయినా కొన్ని అప్లికేషన్స్ సెటిల్ అవుతాయని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. వి. ఆర్. ఎన్. పద్మనాభరాజు.— ఇది రాష్ట్రం మొత్తంమీద గాని, జిల్లా వారీగా చేసేది కాదు.

శ్రీమతి కె. ప్రభావతమ్మ (రాజంపేట) :— శాంక్షన్ అయినా యివి రావడం లేదు— నాలుగైదు మాసాలయినప్పటికి, స్పెసిఫిక్ ఒకటవ తేదీన అని గాని, అయిదవ తేది లోపల అనిగాని వారికి యీ డబ్బు చేరాలి అనే నిర్ణయం తీసుకుని ఆర్డర్సు యిస్యూ చేస్తారా?

శ్రీ కె. వి. అర్. ఎన్. పద్మనాభరాజు:— వారికి పదవ తేదీ లోపల అందాలి అని ప్రభుత్వం ఆర్డర్సు యిచ్చింది.

శ్రీమతి కె. ప్రభావతమ్మ — అది జరగడం లేదు.

శ్రీ కె. వి. అర్. ఎన్. పద్మనాభరాజు :— పర్టిక్యులర్‌గా వున్న కేసెస్ గురించి చెబితే నేను కనుక్కుంటాను.

శ్రీ సి. రామచంద్రా రెడ్డి (ఆదిలాబాదు):—దరఖాస్తు పెట్టిన యిన్ని రోజులకు మంజూరు చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వున్నాయా ? రెండవది ఆదిలాబాద్ నియోజకవర్గంలో అయిదారు మాసాల నుంచి డబ్బులు దొరకని విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? లేదా ?

శ్రీ కె. వి. ఆర్. ఎన్. పద్మనాభరాజు :—దరఖాస్తులు పెట్టిన తరువాత వాటిని కలెక్టరు ఫైనలైజ్ చేసిన తరువాత శాంక్షన్ అవుతాయి. ఒక జిల్లా గురించి చెబుతున్నారు. ఆ విషయం తెలుసుకుని చెబుతాను.

శ్రీ పూల సుబ్బయ్య :—దీనితో రెండు బాటిల్ నెక్స్ వున్నాయి. ఒకటి— డిస్ట్రిక్టు ట్రెజరీ ఆఫీసులో ఒకె ఒక ఎల్.డి.సి. వున్నాడు. పని భారంవల్లన తానొక్కడినే యీ పని చేయలేకపోతున్నానని, ఒక యు. డి. సి. గాని లేక మరొక ఎల్. డి.సి. గాని వుంటే పని జరుగుతుందని నేను పోయినప్పుడల్లా చెబుతున్నాడు. అందువలన స్టాఫ్ ఇనెడిక్వసి వుంది. దానిని తీర్చాలి. రెండవది— యీ డెస్టిట్యూట్స్ వారు అక్కడ లేకు అనంగానే ఆ డబ్బు వాపసు అయిపోతున్నవి. అందుకని ఆర్.డి.ఓ గాని, తహసిల్దారుగాని వారు అక్కడ లేన్నారు అని అంటే ఇమ్మిడియేట్‌గా వారికి తిరిగి వచ్చే వీలుండాలి. లేకపోతే తిరిగి కలెక్టరు వద్దకుపోయి డిస్ట్రిక్టు ట్రెజరీ ఆఫీసుకు పోవాలంటే వారు పోలేక మాను

కుంటున్నారు. అందువలన యీ రెండు బాటిల్ నెక్స్‌ను సరిచేస్తే తప్ప వారికి యిది రాదు.

శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభరాజు :— స్టాఫ్ విషయంలో గౌరవ సభ్యులు చెప్పిన దానిని నేను అంగీకరిస్తాను. పోతే, మేము కలెక్టర్సుకు కొన్ని ఆదేశాలు పంపాము. అవసరమైతే అదనపు స్టాఫ్‌ను ఎలాట్ చేయమని, వారు చెప్పిన యీ డిఫికల్టీస్ గురించి తప్పకుండా ఆలోచిస్తాము.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు (రాపూర్) :— కొత్తదరఖాస్తులు పెట్టుకోపోవాలంటే, యీ ప్రొసీజరు చాలా లోపభూయిష్టంగా వుంది. లెజిస్లేటర్ స్వయంగా యిది ఎలజిబుల్ కేసు తీసుకోమని చెప్పినప్పటికి ఏ సబ్ కలెక్టరు, ఆర్.డి.ఒ.-వారికి వున్న పనిభారంలో వారిద్వారా యివి ఫైనలైజ్ కావాలంటే యిబ్బందికరంగా వున్నది. అందువలన, దీనిని క్రింది సాయికి తగ్గించి లిబరలైజ్ చేయడానికి ఏదయినా ప్రయత్నం చేసారా?

శ్రీ కె. వి.ఆర్.ఎస్. పద్మనాభరాజు :— ఇవి సబ్ కలెక్టరు, ఆర్.డి.ఒ. వారు చెయ్యాలని ప్రభుత్వం తాలూకు యిది వరకు నిర్ణయం, జాగ్రత్తగా చూడవలసి వుంటుంది కాబట్టి, లెజిస్లేటర్ రికమెండ్ చేస్తే సరిపోతుంతో లేదో అద్ది కూడా ఆలోచన చేస్తాం.

శ్రీ కె. వి. పతి (అల్లవరం) :— వృద్ధాప్య పింఛను వారు గ్రామంలో లేరని పోస్టుమన్ సర్టిఫై చేయడంతో ఆ ఫిన్షన్ కాన్సిల్ చేయడం జరుగుతున్నది. అది వాస్తవమేనా? దాని గురించి మంత్రిగారు ఏమి చెబుతారు?

శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభరాజు :— పోస్టుమన్ చెప్పినంత మాత్రంచేత కాన్సిల్ చేయడమంటే-అది మంచి నిర్ణయంకాదు. అటువంటిది యింతకుముందు మా దృష్టికి రాలేదు. గౌరవ సభ్యులు అటువంటిదేదయినా వుంటే నా దృష్టికి తీసుకవస్తే తప్పకుండా నేను ఆలోచన చేసాను.

9–20 a. m. శ్రీ పోతిన చిన్న :— వృద్ధాప్య పెన్షన్‌కు అప్లికేషను పెట్టిన తరువాత ఎన్ని రోజులలో గ్రాంటు చేయాలనే దానిపై ఏమైనా నిబంధన ఉందా? 65-70 సంవత్సరాలు దాటిన వారు లేవలేని స్థితిలో కరణం, మునసబుల వద్దకు పోయి సర్టిఫికేటు తెచ్చుకున్న తరువాత ఎల్.డి.సి., యు.డి.సి., తహసిల్దారు చుట్టూ తిరిగి తిరిగి విసిగి పేసారిపోతున్నారు. మాసాలు, సంవత్సరాలు గడిచినప్పటికి రావడం లేదు. ఇది వరకు కలెక్టరుకు ఉండేది ఇప్పుడు సబ్ కలెక్టరుకు పెట్టారు. అది కొంత నయమైనా ఎంత కాలం గడిచినా రావడం లేదు. విజయవాడ తాలూకా ఆఫీసు చుట్టూ తిరగలేకపోతున్నారు.

మిస్టర్ స్పీకర్ :— ఉపన్యాసం చెబుతున్నారు.

శ్రీ పోతిన చిన్న :— కష్టం చెబుతున్నాను. లేదంటారా, అసలు వృద్ధాప్యం పెన్షన్లు తీసివేయండి. తహసిల్దారు రమ్మాంటాడు. వచ్చేసరికి ఆయన ఎక్కడికో పోతాడు. ఇప్పుడే గౌరవ సభ్యులు చెప్పినట్లు, ఆ ఎడ్రసులో పోస్టుమాన్ అంటే చాలు, కాన్సిల్—అట్లా అయిపోయినవి కొన్ని ఉన్నాయి. అసలు మనిషి ఉన్నాడా లేదా ఆలోచించి కలెక్టరు ఆఫీసులో విచారించి రద్దు చేయడం మంచిది. వారిని ఎవరు చూస్తాడు? అరుగుల మీద పడుక్కునేవాళ్లు, ఎన్ని

రోజులలో శాంక్షన్ చేస్తారో చెప్పమనండి. అక్కడికక్కడే శాంక్షన్ చేయించే పద్ధతికి ఏదైనా ఆర్డినెన్సు ఇవ్వండి.

శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు:—ఆర్డినెన్సు కాదు కాని అందులో ఉండే ఇబ్బందులు సరిచేయడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ కె. వెంకట్రామయ్య:—ఎమ్.ఎల్.ఏ. కాని ఎమ్.ఎల్.సి. కాని సర్టిఫికేట్ ఇస్తే సరిపోతుందనే పద్ధతి పెడితే బాగుంటుంది. దానిని ఆలోచిస్తారా?

శ్రీ కె. వి. ఆర్. యస్. పద్మనాభరాజు:—తప్పనిసరిగా ఆలోచిస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్):—ప్రతి నెల 10-15 తారీఖుకున డబ్బులు అందుతున్నాయని మంత్రిగారు అంటున్నారు. అందడం లేదని మా అనుభవం చెబుతోంది. జిల్లాల వారీగా ఏ నెలకు ఎప్పుడు ఇచ్చింది రిపోర్టు తెప్పించుకుని మంత్రిగారు చూస్తారా? అందేట్లా ఖచ్చితమైన ఏర్పాటు చేస్తారా?

శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు:—ఏర్పాట్లు ఇప్పుడే ఉన్నాయి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—నల్లగొండ డిటివో స్వయంగా మేము పంచడం లేదని చెబుతుంటే వారు ఖచ్చితంగా పంచుతున్నాం అంటున్నారు.

శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు:—అటువంటిది ఎక్కడైనా ఉంటే ప్రభుత్వం చర్య తీసుకుంటుంది.

మిస్టర్ స్పీకర్:—అటువంటి కేసులు వారి నోటీసుకు తెండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—మొత్తం నల్లగొండ జిల్లాకు డబ్బు అందలేదని డిటివో గారు నాతో చెప్పారు.

శ్రీ గౌతులచ్చన్న (సోంపేట):—వృద్ధాప్యం పెన్షన్లు కావాలని పెట్టుకొన్న అప్లికేషన్లు ఎన్ని ఇప్పుడు పెండింగ్‌లో ఉన్నాయి? వాటికి కావలసిన డబ్బు ఎంత? ఇప్పుడు ఎంత ఎలాట్‌మెంట్ ఉంది? ఇంకా ఎంత డబ్బు కేటాయిస్తే ప్రస్తుతం పెండింగ్‌గా ఉన్న వాటిని ఫైనలైజ్ చేయవచ్చు?

శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు:—ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే సమాధానం చెబుతాను. అధ్యక్షుల వారు అనుమతి ఇస్తే సభ ముందు పెడతాను

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి:—మాకు తమరి రక్షణ కావాలి. మంత్రిగారు ప్రత్యేక ప్రశ్న కావాలి అన్నారు. మెయిన్ క్వశ్చన్‌కు నాచురల్‌గా వచ్చే సప్లమెంటరీ.అటువంటి వాటికి సపరేటు క్వశ్చన్ అనకుండా మాకు రక్షణ కావాలి.

శ్రీ పూల. సుబ్బయ్య:—జిల్లా వారీగా వివరాలతో టేబిలుపై పెట్టమనండి.

శ్రీ కె. వి, ఆర్. ఎస్. పద్మనాభరాజు:—తప్పనిసరిగా ఇస్తాను.

శ్రీ ఎమ్. ఓంకార్:—1977-78 లో వీటి క్రింద ఎంత మొత్తం లాప్స్ ఐనది?

శ్రీ కె. వి. ఆర్. ఆర్. ఎస్. పద్మనాభ రాజు:—ఇంకా లాప్స్ కాలేదు.

శ్రీ వి. పద్మరాజు:—భార్యాభర్తలు ఇరువురు నిస్సహాయ స్థితిలో ఉంటే ఇరువురికి వృద్ధాప్యం పెన్షను ఇవ్వవలసి ఉంటుంది, అట్లా ఇస్తారా?

శ్రీ కె. వి. ఎస్. పద్మనాభ రాజు:—ఎలిజిబిలిటి ఉంటే ఇద్దరికి ఇస్తాము.

Amount spent for Ameliorating the condition of S. Cs. and S. Ts.

9-30 a.m. 264—

*720. Q—Sri K.Anki Reddy (Koilkunta):—Will the Minister for Social Welfare be pleased to state:

(a) whether the amount ear-marked in the previous budget for ameliorating the condition of Scheduled Castes and Scheduled Tribes were spent; and

(b) if not, the reasons therefore ?

శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభరాజు:—(ఎ) (బి) షెడ్యూల్డు కులాల వారికి సంబంధించి కేటాయించబడిన మొత్తం పూర్తిగా ఖర్చుచేయబడింది. షెడ్యూల్డు తెగల వారికి సంబంధించి కేటాయించబడిన మొత్తంలో 96 శాతం ఖర్చు చేయబడింది. కేటాయించబడిన మొత్తం, వినియోగించబడిన మొత్తం, ఖర్చుచేయనందుకు గల కారణాలను చూపే వివరణ సభా సమక్షంలో ఉంచబడింది షెడ్యూల్డుకులాలు షెడ్యూల్డు తెగలవారి పరిస్థితులను మెరుగుపరచే నిమిత్తం గత. 1977–78 బడ్జెటులో కేటాయించబడి ఖర్చు చేయబడిన మొత్తం.

షెడ్యూల్డు కులాలు

(రూ. లక్షలలో)

| | కేటాయింపు | ఖర్చు | శాతం |
|---|---|---|---|
| ప్రణాళికేతరం | 884.244 | 884.244 | 100 శాతం |
| ప్రణాళిక | 816.50 | 816.50 | 100 శాతం |
| కేంద్ర ప్రతిపాదిత పథకాలు | 90.00 | 90.00 | 100 శాతం |
| ఆరుసూత్రాల పథకం నిధులు | 69 01 | 69.01 | 100 శాతం |
| మొత్తం | 1859.754 | 1859.754 | 100 శాతం |

షెడ్యూల్డు తెగలు.

| | కేటాయింపు | ఖర్చు | శాతం |
|---|---|---|---|
| ప్రణాళికేతరం | 658.06 | 642.78 | 98 శాతం |
| ప్రణాళిక | 283.04 | 247.24 | 98 శాతం |
| కేంద్ర ప్రతిపాదిక పథకాలు | 289.50 | 294.30 | 100 శాతనికి పైబడి |
| ఆరుసూత్రాల పథకం నిధులు | 12.10 | 12.10 | 100 శాతం |
| ప్రత్యేక [illegible]కాహారం | 56.04 | 24.84 | 44 శాతం |
| మొత్తం | 1,242.70 | 1,196.42 | 96 శాతం |

పైకాలను ఖర్చుపెట్టకపోవడానికి కారణాలు.

[illegible] తరుగుదల మామూలే. ఒప్పందం ప్రకారంగా కేంద్ర ప్రభుత్వం నుంచి [illegible] చెల్లింపులన్ని అయినా అదనపు మొత్తం ఖర్చు చేయబడింది. ఉచిత [illegible] ఆహారం ప్రవేశపెట్టినందువలన.

శ్రీ గౌతు లచ్చన్న :— షెడ్యూల్ కులాలకు చేసిన అలాట్ మెంట్ పూర్తిగా ఖర్చు అయింది. షెడ్యూల్ తెగలకు సంబంధించి స్పెషల్ న్యూట్రిషన్ క్రింద ఎలకేషన్ రు. 56 04 అంటే 44 సాతము. షెడ్యూల్ తెగలలో న్యూట్రిషన్ కెపాసిటీ పెరగనందువల్ల ఈ తరుగుదలవచ్చిందా? ఇది ఎందుకు ఖర్చుకాకుండా వుండిపోయింది? షార్ట్ ఫాల్ ఇన్ ఎక్స్పెండిచర్ నార్మల్ అన్నారు. ఇది ఎప్పుడు అమలులోకి వచ్చింది? మమ్ములను ఇటువంటి ప్రశ్నలను వేయవద్దంటే మంచిది. న్యూట్రిషన్ కి సంబంధించిన దానిలో షార్ట్ ఫాల్ చూపించారు. ఈ అమౌంట్ ఏక్వార్టర్స్ న్యూట్రిషన్ కి వెళ్లిందో తెలవిస్తారా ?

శ్రీ కె. వి. ఆర్. యస్. పద్మనాభ రాజు :—ఈ అమౌంట్ వుండిపోయిన మాట నిజమే. ఉచిత కేర్ అహారం ప్రవేశపెట్టింపందువల్ల మిగిలిపోయి వుండ వచ్చు.

శ్రీ పూల సుబ్బయ్య :—44 శాతము మాత్రమే ఖర్చు అయినది, 56 శాతము ఖర్చు కాలేదు. ఖర్చు కాకపోవడానికి కారణము మన ఏజెన్సీలోపము తప్ప ఇంకొకటి కాదు. ఈ అమౌంట్స్ ఖర్చు చేస్తే తప్ప న్యూట్రిషన్ వారికి అందదు. దానిపైన చర్య తీసుకోవాలి.

Sri K.V.R.S. Padmanabha Raju :—Due to introduction of free care food.

శ్రీ గౌతు లచ్చన్న :—ఫ్రీ కేర్ ఫుడ్ వీరి అలాట్ మెంట్ తరువాత వచ్చినదా ? లేక ముందు వచ్చినదా ? ఏదో కారణాలు వ్రాయాలి కాబట్టి సెక్రటేరియట్ లో వ్రాశారు. ఫ్రీ కేర్ ఫుడ్ అనేది ఎప్పుడు అమలులోకి వచ్చింది ? ఈ అలాట్ మెంట్ ఎప్పుడు అయినది ? ఫ్రీ కేర్ ఫుడ్ చాల సంవత్సరాలనుంచి వుంది కదా. ఈ అలాట్ మెంట్ 1977-78 ది కదా.

శ్రీ కె.వి.ఆర్.యస్. పద్మనాభరాజు :—ఏవో కారణాలు చూపించా లని చూపించినది కాదు. ఫ్రీ కేర్ ఫుడ్ రావడమువల్ల ఈ మొత్తము ఖర్చు కాకుండా మిగిలిపోయిందితప్ప యింకేమీ కాదు.

శ్రీ గౌతు లచ్చన్న :—ఫ్రీ కేర్ ఫుడ్ ఎప్పుడు ఇంట్రడ్యూస్ అయింది? ఈ అలాట్ మెంట్ ఎప్పుడు జరిగింది ?

శ్రీ కె. వి. ఆర్. యస్. పద్మనాభరాజు:— వివరాలు తెప్పించి చెబుతాను.

శ్రీ గౌతు లచ్చన్న:— దీనికి వేరే ప్రశ్న ఎందుకు? ఈ అలాట్ మెంట్ ఏ తేదీన జరిగింది? కేర్ ఫుడ్ ఇంట్రడక్షన్ తేదీ ఏది?

శ్రీ కె. వి. ఆర్. యస్. పద్మనాభరాజు:— తరువాత తెలియచేస్తాను.

మిస్టర్ స్పీకర్:— ఈ క్వశ్చన్ ని పోస్ట్ పోన్ చేస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న:— ఇటువంటి బాధ్యతా రహితమైన సమాధానాలు ఇక ముందు అయినా రాకుండా చూడాలి.

మిస్టర్ స్పీకర్:—కేర్ ఫుడ్ ఎపుడు వచ్చింది అలాటిమెంటు వచ్చింది, ఎపుడు? ఏ కారణాల వలన ఖర్చు కాకుండా వుండిపోయింది. గిరిజనులకు కేటాయించిన మొత్తము ఖర్చు కాకుండా వుండిపోవడమంటే శోచనీయమయిన విషయమే. అన్ని వివరాలు తెలియచేస్తే బాగుంటుంది. అందువల్ల ఈ ప్రశ్నను పోస్ట్‌పోన్ చేస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్:— యూనిసెఫ్ వారు ఇస్తున్నారు కదా అని ఈ డబ్బు ఎందుకు ఖర్చు పెట్టాలనుకొన్నారేమో? దానిని ఖర్చు పెడదాము అనుకొనడమువల్ల ఈ మొత్తము ఖర్చు పెట్టకుండా వున్నారేమో అనేది కూడ పరిశీలనలో వుంచుకోవాలి.

## Setting up of the Civil and Criminal Courts in the Tribal Areas.

265--

*287 Q-Sri E. Seetharama Sastry(Chodavaram):-Will the Minister for Law be pleased to state:

(a) whether there is any proposal to set up Civil and Criminal Courts in the Tribal Areas to transfer judical functions from the executive to the judiciary; and

(b) if so, the additional expenditure involved in the implementation of this proposal?

శ్రీ యస్. భాస్కరరావు (వడరేవుల శాఖామంత్రి). (ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ గౌతు లచ్చన్న:—ఇటువంటి ప్రతిపాదన లేదని మంత్రిగారు శెలవిచ్చారు ప్రభుత్వానికి ఈ సూచన ఎప్పుడైనా వచ్చినదా? వస్తే రిజెక్ట్ చేసినందువల్ల లేదని అంటున్నారా? అసలు ప్రపోజల్ రాలేదా ?

శ్రీ యస్. భాస్కరరావు:—ఇది క్రితముసారి పరిశీలించడం జరిగింది. అయితే సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు ట్రైబల్ వెల్‌ఫేర్ అడ్వైజరీ కౌన్సిల్‌తో సంప్రతించి చేయడం మంచిదని భావించారు. గిరిజనులు ఇంకా, ఆ స్థాయికి రాలేదని, వారు కోర్టుకు వెళ్ళే తాహతు లేదని భావించడం జరిగింది.

in Tcs and TFc., but the number of shops to be allotted అన్నారు. ఇంత కన్నా ముందు ఉన్న ప్రభుత్వం ఏమి చేసేది అంటే రాబోయే సంవత్సరంలో 500 షాప్స్ అధికంగా ఇంకా టి. సి ఎస్‌కి ఇవ్వబోతున్నాము అని పాలసీ నిర్ణయం చేసింది. దాని తరువాత కొన్ని సంవత్సరాలు ఏమిటి అన్నారు అంటే ఒక వెయ్యిచెట్లు ఇస్తే, షాపు ఇస్తామని. ఈ సారి ప్రభుత్వము ఏమి అన్నది అంటే అట్లా ఏమీ రెస్ట్రిక్షన్ పెట్టకుండా ఎగ్జిస్టింగు రూల్స్ ప్రకారం ఎన్ని సొసైటీలు కాగలుగుతాయో వీరందరికి ఇవ్వాలి ఒకటి పరిమితం ఏమి పెడుతున్నామయ్యా అంటే 25 వేల జనాభకన్న తక్కువ ఉన్న గ్రామాలలో అన్ని ఇవ్వాలని ఒక నిర్ణయం తీసుకున్నారు. ఎగ్జిస్టింగు రూల్స్ ఏమి ఉన్నాయి అంటే చిన్న నియామావళులు ఉన్నాయి. ఏమిటంటే అక్కడ గీత పారిశ్రామికులు ఉండాలి. రెండవది లోకల్ చెట్టు ఉండాలి. ఎందుకంటే బీద వాళ్లు కాబట్టి పెద్ద డబ్బు పెట్టి ఏదో 500 మైళ్ళో 200 మైళ్ళమీదనుంచి తీసుకునే దానికి సాధ్యపడదని లోకల్‌గా ఉంటే మంచిది అన్నారు. అది కూడా లేకుండా 16 కిలోమీటర్ల లోపల ఉంటే అవి అన్నీ సొసైటీస్ ఇవ్వాలి అని అన్నారు మీరు సందేహపడే అవసరం లేదు. ఇప్పుడు అనుకొన్న దానికి 95 పెర్సంట్లకు ఈ క్లాజువలన వారికి ఏమీ ఇబ్బంది కలుగదు. పోతే 25 వేల కన్నా ఎక్కువ జనాభా, ఎందుకు అన్నాము అంటే పెద్ద పెద్ద పట్టణాలు— ప్రభుత్వానికి ఉన్న ఎక్స్‌పీరియన్స్ ఏమిటి అంటే ఈ పెద్ద పెద్ద చోట్ల ఎక్కడైతే లక్షల రూపాయలు మన్‌త్లీ రెంటల్స్ ఉన్నాయో అక్కడ చాల పెద్ద పెద్ద షాపు ఉన్నాయి. హైదరాబాదులో ఉంది. ఇక్కడ ఇంచుమించు 18 లక్షల రూపాయలు మాసానికి సబ్జెక్టు టు కరెక్షన్ ఆఫ్ ది ఫిగర్ ఇక్కడ మన్‌త్లీ రెంటల్ ఉంది. ఇది పెద్దది. గౌండ్లకి ఇస్తే వారు ఇంత పెద్ద డబ్బు పెట్టి ఏదో రెండు వందల మైళ్ళలో ఉన్న చెట్లనుంచి కల్లు తెచ్చి ఇక్కడ చేసేది వీలుపడదు వారితో కూడా కాబట్టి, వారు పేదలు కాబట్టి వారికి ఎవరో ధనికులు వెనుకనుండి వాళ్లను ముందుపెట్టి లాభాలు వారు పంచుకుంటారు అనే ఉద్దేశంతో అది కూడా అన్నాము. రెండవది ఇప్పుడు అటువంటివి నేను ఎగ్జామిన్ చేయించాను ఒక వెయ్యి గ్రామాలు కన్న ఎక్కువ ఉండవు. ఇప్పుడు 5,000 గ్రామాలు చిల్లర మేము ఇచ్చినాము, 7,000 గ్రామాలు ఇంకా ఉన్నాయి షాప్స్. ఇంకో 6,000 ఈ సంవత్సరం ఇవ్వబోతాము అని మేము ప్రకటించాము. అంటే నో రెస్ట్రిక్షన్ అంటే 6000 ఇవ్వమని. ఈ సంవత్సరం మంచిగా చేస్తే వచ్చే సంవత్సరం అది కూడా ఆలోచించవచ్చు. దాని విషయం మీరు చింత చేసేది ఏమీలేదని నేను మీకు క్లుప్తముగా మనవి చేశాను. ఈ టాపర్స్‌కి ఏమి ఫెసిలిటీస్ ఇచ్చారని, ఏమి చేశారని అంటే ట్రీఫర్ టేపర్ దీంట్లో జోగస్ అయ్యే అవకాశం లేదు. చెట్టు ఎక్కే వాడికే లాభం అవుతుందని అనేదానికి దీంట్లో ఈ సంవత్సరం కొత్తగా మార్పు తెచ్చాము. ఇప్పుడు కనీసం ఇందరు మెంబర్స్ ఉండాలి అనే ప్రతిబంధన తీసివేసి ఒక్కడికి కూడా ట్రీ ఫర్ టాపర్ అడిగితే ఒక్కడికి కూడా చెట్లు ఇవ్వాలని ఒక ఆదేశం ఇచ్చాము. అదిగాక ఇంతకుముందు సొసైటీ కాన్సిల్ చేసే అధికారం కమిషనర్‌కి ఉంటే వందల మైళ్ళనుంచి

కావాలి అన్న వాళ్లు హైదరాబాదు వచ్చి ఎన్నో రోజులు ఉండి బాధలు పడి ప్రతి ఇల్లు తిరిగి బాధపడుతున్నారు అని అదికూడా వారికి బాధ వద్దు అని డిస్ట్రిక్టులోనే కలెక్టరుని ఎంపవర్ చేశాము. ఇది కాకుండా కొంత ఇప్పుడు టాపర్స్‌కి డిస్ట్రిక్టు హెడ్ క్వార్టర్స్‌కిపోయి బాధపడి ఖర్చు పెట్టుకొని లైసెన్సులు తీసుకోవాలని, అది తాలూకా లెవెల్‌లోనే లైసెన్సులు ఇవ్వాలని అన్నాము. దాని తరువాత ఎక్కడైనా వీలుపడితే ఎక్సయిజ్ సబ్ ఇన్స్‌పెక్టరు ఎక్కడైతే ఉంటాడో అక్కడ ఇవ్వాలి అన్నాము. కాబట్టి ఎంతవరకు మాకు వీలుఅవుతుందో అది మాత్రం వారికి ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నాము. మా ఉద్దేశము వారిని బాధ పెట్టాలని కాదు. తోడ్పడాలి అని మేము ఈ అన్ని చర్యలు తీసుకున్నాము. అది కాకుండా ఒకచోట తమరు అన్నది ఒకటి నేను పాటించలేదు. ఒకచోట ఎక్కడైనా కొందరు చెట్లు గీసుకుంటామని ట్రీఫర్ షేపర్స్‌కి ఇవ్వమంటే మీకు ఏమి సందేహం ఉన్నది అన్నారు. ఒకచోట డ్యూల్ పోలసీలో ఇబ్బందులు వస్తున్నాయని మేము ఒప్పలేదు గాని లేకుంటే మాకు ఏమీ ఇబ్బంది లేకుండె. ఒకటే గ్రామంలో కొంచెము ఏరియా ఆక్షన్ చేసి కొంచెం ఏరియా ట్రీ ఫర్ షేపర్‌కి ఇస్తే అక్కడ గొడవలు ఉంటాయని ఒప్పలేదు గాని వేరే ఉద్దేశము ఏమీ లేదు. ఈ సంవత్సరం ఇవి బాగా నడిస్తే నేను మీకు విశ్వాసం ఇస్తాను, వచ్చే సంవత్సరం మిగతావి కూడా ఆలోచిద్దాము. మీరు ఏ ధ్యేయంతో నడుస్తున్నారో అంతకన్న తక్కువ కుతూహలం మాకు లేదు. అయితే నా పాయింటు, తమరు ఏమి అన్నారు అంటే ఈ ఫైనాన్షియల్ ఎసిస్టెన్సు ఆలోచించలేదు అన్నారు, అయ్యా తమరికి మీటింగు లల్కో మనవి చేశాను. నా ఈ స్టేటుమెంటులో క్లియర్‌గా చెప్పాను; చీఫ్ మినిష్టరుగారు ఎవరు అడిగిందికూడా వారు చెప్పినారు. బి. సి. కార్పొరేషన్‌లో గాని ట్రయిబల్ కార్పొరేషనులో గాని వారికి డబ్బు కలిగించాలని అది వేరే మేము ఇన్‌స్టిట్యూషన్స్ వారికి ఎగ్జామిన్ చేసి కలిగించండి మనం ఇచ్చేది ఇవ్వాలి తప్పకుండా అని ఆదేశాలు ఇచ్చారు. నేను కన్సర్‌వ్‌డ్ డిపార్టుమెంట్సుకు తెలియ చేశాను. దీని విషయంగా మేము చర్య తీసుకోబోతున్నాము. మీరు సందేహ పడవలసిన అవసరం లేదు గ్రూపింగు పోలసీని గురించి అన్నారు. అందరికన్నా ఎక్కువ బాధ అయ్యేది అదే ఉంది. గ్రూపింగు పోలసీ విషయంలో నా విషయం మీరు కూడా ఏదో అనుమానం పడుతున్నారు. మీకు ఏదో పెద్ద కంట్రాక్టరుకి తోడ్పడి చిన్నవాళ్ళను తీసివేసి పెద్దవాళ్ళకు లాభం కలగజేస్తారని ఈ ఎక్సయిజ్‌లో మోనాపలీస్ క్రియేటు చేస్తామని మీకు సందేహాలు కలుగుతాయి. తమకు కూడా మనవి చేసేది ఏమిటంటే ఇంగ్లీషు భాష, ఇది ఫారిన్ లాంగ్వేజి చాలా కాంప్లికేటెడ్ లాంగ్వేజి. అందుకే ఇక్కడకూడా నా వంటి తెలుగు రానివాళ్ళకుకూడా తెలుగులో మాట్లాడితే బాగుంటుందని నిర్ణయం తీసుకున్నారు కాబట్టి కాబినెట్‌లో ఏమిఅన్నారు అయ్యా అంటే నేను చదివి వినిపిస్తాను వినండి.

[illegible]

"Shops within 8 Kms. radious may be grouped with the existing groups where unhealthy compe[t]ition is feared." ఇది గమనించండి,

Where however, unhealthy competition is not feared those shops in belt areas should not be clubbed.
మే అండ్ షుడ్‌లో ఏమి బేధం ఉందో తమరు అర్థంచేసుకోండి.

శ్రీ జి. గౌతు లచ్చన్న:-మీరు చదివిన సెంటెన్సు మళ్లీ ఒకసారి చదవండి.

Sri P. Ganga Reddy:—Where however, unhealthy competition is not feared those shops in belt area should not be clubbed. 10-20 a.m.
నాకు ఇంగ్లీషు తెలిసినంతవరకు షుడ్ నాట్ ఓ అంటే మేండేటరీ మే అంటే ఆప్షన్. తరువాత పెద్దలు నాతో ఈ క్లాజు క్రింద ఇంట్రెస్టెడు పార్టీస్ పోయి నానా గొడవలు తెస్తున్నారు అని చెప్పిన తరువాత I issued one clarification Sir, and I have clearly, stated in my statement here Sir, and I will read it. So, Instructions have been issued in this regard and it should be better in only those cases where there is no other way to avoid unhealthy competion. This has to be done very carefully and very sparingly and seeing that no Tappers Co-oprative Societies or Tree for Tappers shop is unnecessarily clubeledbecause it existed in 8 Kms.belt. Not only thisSir, I had contacted all theD.Cs, on phone and I myself personally went to Warangal and saw. Sir, when you see the final report, if you want. I will circulate it after four or five days. I think Sir, it will be so negligible and you will bear with me, no unjust case is considered Sir. నా అనుభవం ఏమంటే బీదవాడు, నోరు లేనివాడు పోయి ఎక్కడెక్కడో తీసుకుంటే పెద్ద కంట్రాక్టర్లు పోయి అక్కడ ఉన్న ఆఫీసర్లకు అనుకూలంగా పెట్టుకొని వీణ్ణి అక్కడ నానా బాధలు పెట్టి, వాడికి స్వతంత్రం లేకుండా అయింది. కాబట్టి తెలుసుకుంటూ కూడా అక్కడ జగడాలు అవుతాయని, ఆక్షను చేసో, సొసైటీ ఇచ్చే వాళ్లను తీసుకుపోయి చిక్కులో పెట్టి నష్టపెట్టి. కష్టపెట్టద్దన్న ఉద్దేశ్యంతోనే చేశాము. వారికి నష్టంకాకుండా నేనువ్యయంగా చూస్తాను ఎక్కడన్నా లోపం అయితే నాకు ఉన్న రివిజనరీ పవర్సు ఉపయోగిస్తాను

I will take all care and I can assure the House, that it will be used in favour of the Tappers and poor people and after this Sir, I request you that there should be no hesitation or no doubt about it.

I can assure the House that unnecessarily and mischievously, nothing will be done. If anything is done, I will correct it and if it is brought to my notice, I will take action against those officers who purposely do it.

I categorically assure you that.

టి.ఎఫ్.టి., టి.ఎన్.టి., విషయం చాలా జాగ్రత్తగా పోతాము. దాంట్లో లచ్చన్న గారికి కొంచెం సందేహం ఉంది. నో ఎన్‌హాన్సుమెంట్ ఆఫ్ రెంటలును అని చెప్పినారు. అదే పేరాలో టి.ఒ.ఆర్. పెంచినట్లు చెప్పినారు. టి ఒ.ఆర్. అంటే ట్రీ ఓనర్సు రెంట్. తెలంగాణాలో హక్కు మాలికా అంటారు. అంటే ప్రయివేటు ఓనర్సు భూమిలో చెట్లు ఉంటే దానికి డబ్బు చెల్లించాలి. లేపోతే ఆ చెట్టు దీసుకునే అవకాశంలేదు. నేను అన్నదాంట్లో ఏమి సందేహంలేదు. ఏమి పంబిగ్యుటీలేదు. ట్రీ టేక్సు, టి.ఒ.ఆర్., రెంటల్సు ఈ మూడూ వేరేవేరే

విషయాలు, ట్రీ టేక్సు, రెంటల్సు ప్రభుత్వానికి వస్తుంది. టి.ఒ.ఆర్. చెట్ల యజమానులకు పోతుంది. కాబట్టి ప్రతి సంవత్సరం..

Sri Gouthu Latchanna :—The Government is also a owner of trees....

శ్రీ పి. గంగారెడ్డి:—పాత పద్ధతి ఏమంటే టి.ఒ.ఆర్. గానీ, రెంటల్సుగానీ ప్రతి సంవత్సరం 5 పర్సెంటు ఎన్‌హేన్సు చేసి రిలీజ్ చేసేది. ఈ సారి మేము ఆలోచించాము. టి.ఒ.ఆర్. పెంచకుండా గత్యంతరం లేదు. చెట్లు ఉండవు. చెట్లు లేకుండా ఇందులో ప్రొపోజనే ఉండదు. ఎందుకంటే నాకు అనుభవం ఉంది. వారు ఏకీభవిస్తారనుకుంటాను. కోట్ల చెట్లు ఈ ప్రాజక్టులలో మునిగిపోయాయి. ఇప్పుడు మనం ఏంబిషన్‌గా ప్రోగ్రాం పెట్టుకొని లాండు ఫర్ ల్యాండ్‌లెస్ అనుటలో, రెండు మూడు ఎకరాలు ఏదైతే ఇస్తున్నామో. అది కూడా సేద్యం చేసుకొని, వ్యవసాయం చేయాలన్న కుతూహలంతో, చెట్లు కొట్టి, ఆ భూమి కూడా సేద్యంలోకి తెచ్చేసుకోడంతో, ఇప్పుడు స్టేజి ఎలా వచ్చిందంటే ఇఫ్ దిస్ కంటిన్యూస్ కొన్ని సంవత్సరాలకు చెట్లు మందుకు కావాలంటే దొరకదు. అది దృష్టిలో పెట్టుకొని ఎప్పుడైతే చెట్టు దాదాపు 60 రోజులు కల్లు ఇస్తుందో దానికి 2 రోజులు, లేక 3 రోజులు పారిన కల్లు టపరుకు ఇవ్వాలని. ఆ ఉద్దేశ్యంతో, లాంగ్‌రన్‌లో టేపర్‌కే లాభం అవుతుందనే దృష్టి పెట్టుకొని చేశాము గానీ, ఎవడో పెద్ద భూస్వామికి లాభం అవుతుందని కాదు. వారి ఇన్‌ఫర్‌మేషన్ ఏమంటే అన్ని చోట్ల ప్రభుత్వ భూములలో ఉన్నాయి కాబట్టి ప్రభుత్వమే ఎక్కువ లాభపడేట్లు చర్య తీసుకున్నామని చెబుతున్నాను. ఆంధ్ర ఏరియాలో 90 శాతానికి ఎక్కువ చోట్ల ప్రయివేటు ల్యాండ్సులో ఉన్నాయి. ప్రభుత్వం లాండ్సులో లేవు. అందుకే అక్కడ తక్త ఆఖరా జాతు కూడా చేయరు. చెట్లు ఎక్కడ కావాలన్నా తెచ్చుకునే అవకాశం ఉంది. తెలంగాణాలో కూడా ప్రభుత్వ భూములు ఎక్కడ మిగిలి ఉన్నాయి ఎక్కడన్నా తప్పుదారి చెరువు గట్లకో, రోడ్డు సైడ్లలోనో ఉన్నాయి. ప్రభుత్వ భూములలో లేవు. చాలావరకు ప్రయివేటు ల్యాండ్సులో ఉన్నాయి. ముందట చెట్లు ఉండాల, చెట్లు కొట్టెయ్యవద్దు అనినేను తమ దృష్టికి తెచ్చింది ఏమంటేనాకు ఒకఘాటోతో ఒక రిప్రజంటేషన్ పంపారు. దామరగిద్ద అనే గ్రామం హైదరాబాదు జిల్లాలో ఉంది. దానిని చూస్తే ఫారెస్టు ల్యాండు కంటే ఎక్కువగా తిక్ గ్రోత్ ఉంటే, అది పట్టా మీద ఎసైన్‌మెంట్ చేస్తే చెట్లు కొట్టేసిన తరువాత రెండో ఫోటో చూస్తే ఆశ్చర్యంగా ఉంది. పరిస్థితి చాలా ఆలారమింగ్‌గా ఉన్నది అది నేను మంచి ఉద్దేశ్యంతో, లాభపడాల, మీరు ఉంటేనే మా డిపార్టుమెంట్ ఉంటుంది, అనే భావంతో కూడా పెట్టుకొని, చేశాము కానీ దారిట్లో చెడ్డ ఉద్దేశ్యం లేదు దీనితో పేదవాళ్ళమీద ఫైనాన్షియల్ బర్డెన్ కూడా పడదని చెప్పుకుంటూ, ఆ బర్డెన్ పడుతుందిఅనుకునే కేబినెట్‌లో ప్రపోజలు ఉన్న తరువాత కూడా, ఫైనాన్సు మినిస్టర్‌గారు చెప్పినారు, మీరు పెట్టారంటే మళ్ళీ ఎవరో వస్తారు, వత్తిడి తెస్తారు, దానికన్నా ముందే మనమే వప్పుకుందామని ఆ 5 పేర్సంటు ఎన్‌హేన్సుమెంట్ కూడా తీసేసాము. మా ఉద్దేశ్యాన్ని మీరు

అనుమానించే పనిలేదు. ఎందుకంటే ఇప్పటికి ఉన్న సొసైటీస్‌ను మార్కెటు వేల్యూతో చూసి వేరే ఆక్షన్ చేస్తే డబుల్ ది ఎమౌంటు కన్నా మాకు ఎక్కువ వస్తుంది. కానీ మా ఉద్దేశం అది కాదు. వారు మంచిగా బ్రతుకుతున్నారు. బ్రతకనియ్యండి అని ఆ సొసైటీస్‌కు ఇస్తున్నాము గానీ ఏదో మేము సంపాదించుకొని అందరి నెత్తికొట్టాలన్న ఉద్దేశం కాదు. టి.ఒ.ఆర్. ప్రభుత్వం భరిస్తే బాగుంటుందని లచ్చన్నగారు ఒక ప్రయివేటు మీటింగులో అన్నారు. తమకు నా ధన్యవాదాలు తెలుపుతానని చెప్పుకుంటున్నాను. రెండున్నర ఎకరాలు మాగాణి, 5 ఎకరాలు మెట్ట భూమికి ప్రభుత్వం ఎలాగైతే శిస్తు మాఫీ చేసిందో వాళ్ళకు కూడా చెట్లు ఇవ్వరాదని సుందరయ్యగారు చెప్పారు. వాడు 15 రూ.లు. 20 రూ లు. ఇవ్వగలడా, ఒక రేటు పెట్టాలి అన్నారు. ఒక చోట 80 రూ.లు. ఇస్తాడు, ఒక చోట 90 రూ. లు. ఇస్తాడు బాగాలేదు అంటే, ఈ సంవత్సరం అవకాశంలేదు ముందుకు ఆలోచిద్దాము అని చెప్పాను. ఎందుకంటే ఈ ఆబ్కారీ సంవత్సరం అక్టోబరు నుంచి ప్రారంభం అవుతుంది. సమయం లేదు. ఈ ప్రొసీజర్లు ఉంటాయి కాబట్టి చేయలేక పోయాము. ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని, ముందు ఏమి చేయబోతున్నా ఇవన్నీ తప్పక దృష్టిలో ఉంచుకుంటాం. వారు ఇంకొకటి ఏమన్నారంటే అరక్ కంట్రాక్టరు, టాడీ కంట్రాక్టరు ఇద్దరూ ఒకడే తీసుకొని అరక్‌లో కష్టం లేకుండా సౌకర్యంతో అమ్ముకొని లాభం పొందుతున్నాడు, టాడీవాళ్ళు చెట్లు గీత లేకుండా కల్లు అమ్ముకుంటూ నష్టపడుతున్నారు అన్నారు. నేను దానితో ఏకీభవిస్తున్నాను. నా వ్యూస్ కూడా తెలిపాను. దాంట్లో ఒక లీగల్ బాధ ఏమి ఉందంటే మేము చట్టపూర్వకంగా ఎవరైనా కంట్రాక్టరు అరక్ తీసుకున్నవాడు టాడీ తీసుకోవద్దు అని చెప్పే అవకాశం లేదు. కానీ ఎవరైనా షాపు తీసుకొని నడిపించక బందు పెడితే చర్య తీసుకునే అధికారాలు మాకు ఉన్నాయి. ఆ అధికారాలు ఉపయోగిస్తాము. తప్పక దాంట్లో అమలు పెట్టి చేస్తాము. దాంట్లో ఎవరితో ములాయిజా, మురవదు చేయమని మనవి చేస్తున్నాను. తరువాత 10-30 a.m.
వెల్‌ఫేర్ ఫండు విషయము వారు చెప్పారు. ఆ విషయం గురించి నేను రికార్డ్సు వెరిఫై చేశాను. 1976–77లో రెండు లక్షల రూపాయలతో 'టు స్టార్ట్ విత్' వెల్‌ఫేర్ ఫండు పెట్టాలని ఒక ప్రపోజలు ఉంటే అప్పటి ప్రభుత్వం ఏ కారణం వల్లనో, అది నాకు తెలియదు కాని, డ్రాప్ చేసినారు. మా ప్రభుత్వం నూతనంగా ఏర్పడిన తరువాత, ఎవరి రిప్రజెంటేషను లేకుండానే, ఇది అవసరం, అత్యవసరం, లేబర్స్‌కి, అరాక్‌లో ఇన్‌వాల్వు అయి ఉన్న పేదలకు ఈ పని చేసే వారికి కూడా ఇది అవసరం అని చెప్పి 22–7–1978 కేబినెట్ మీటింగులో ప్రభుత్వమే నిర్ణయము తీసుకున్నది. తీసుకున్నాక దీనికి సెస్ ఇంపోజు చేసి, ఇది ఏ మాదిరిగా పని చేయాలి అని వేస్ అండ్ మీన్సు, ప్రొసీజరు డిపార్టుమెంటును వర్కవుట్ చేయమని చెప్పాము. మేము దీనిలో చాలా శ్రద్ధ వహించి చేయాలని అనుకుంటున్నాము. మీరు సందేహపడవలసిన అవసరము లేదు.

ఇన్ జనరల్‌గా తమకు చెప్పేది ఏమంటే ఇదిదూరదృష్టి పెట్టుకొని వారినే కాగు చేయాలని చేసినదే. దీనిలో నాకు వేరే అభిప్రాయము లేదు. తమరు హౌవుసు బయట ఎన్నోసార్లు నాకు ధన్యవాదాలు తెలిపారు. చాలా సెభాష్ అన్నారు. దీనిలో ఏమయినా లోపాలు ఉంటే చెప్పండి. ఎందుకంటే వయస్సులో నేను మీ కంటె చిన్నవాడిని మీకు ఉన్న అనుభవముతో నేర్చుకోవాలని, లాభ పడాలని ఉంది. అంతేకాని ఒక్కసారి గవర్నమెంటు అంత డబ్బు విడచిపెట్టి వారికి ఇవ్వమంటే నేను సాయము చేయలేక పోతానేమో. దానికి మటుకు నన్ను క్షమించమని, ఇవి అన్నీ చెప్పిన తరువాత మీకు సందేహము ఉండదని అనుకుంటూ. మీరు నేను పెట్టిన చర్యలకు సెభాష్ ఇస్తారని ఆశిస్తూ సెలవు తీసు కుంటున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న:— ఇప్పుడు మంత్రిగారు నేను రెయిజ్ చేసిన సందే హాలకు నేటికి కూడా క్లారిఫై చేయలేదు. వారి దగ్గర ఏదయినా ఒక సమ్మరు స్కూలులో నేను ఒక వారం, 10 రోజులు ట్రెయినింగు పొందాలని ఉంది. నేను సెభాష్ అన్నానని అన్నారు. నేను ఒకవేళ ఆ మాట వారి దగ్గర అని ఉంటే నేను అంతటి హీన స్థితికి దిగజారిపోయి ఇది అంత తప్పు అని వ్రాత పూర్వకంగా సభలో ప్రశ్నించే దానికి వీలు ఏర్పడుతు దని వారు అనుకుంటే వారు పొరపాటు పడుతున్నారని అనుకుంటున్నాను. నేను మొట్టమొదటి నుంచి ట్రీ ఫర్ టేపర్; తప్పనిసరిగా మీరు వాడికి కంప్లీట్ ఎగ్జెంప్షన్ ఇవ్వాలని, ఒకవేళ ట్రీ ప్రయి వేటు ఆసామిదయితే అది ప్రభుత్వమే ఇవ్వాలని చెప్పాను. ఇప్పుడు వారు చెప్పేది ఏమిటంటే ఉన్న రెండు కండిషన్లు స్పష్టము చేశారు. అందుకు సంతో షము. లోకల్‌గా ట్రీస్ ఉండాలి. అప్లయి చేసిన టేపర్ ఆ ట్రీస్ దగ్గర ఉండేవాడు అయిఉంటే మేము సొసైటీ ఇస్తాము అనే కండిషను అన్నారు. ఆ కండిషను ప్రకారంగా ఇస్తాము అన్నారు. వారు దానికి మరొక రీతిలో సమా ధానం చెపుతూ దూరంగా చెట్లు ఉంటాయి. దూరంగా వెళ్ళి ఈ టేపర్ తీసు కోలేడు కాబట్టి శ్రేయము కంట్రాక్టర్లకు ఇస్తున్నాము అన్నారు. కంట్రాక్టర్లు ఏమి చేస్తున్నారు? వారు టేపర్స్ చేత టేప్ చేయిస్తున్నారా లేక వారే చేస్తున్నారా? అక్కడ టేపర్లు ఉంటున్నారా లేదా? దూరంగా ఉన్న చోటికి టేపింగ్ కాల ములో కంట్రాక్టర్లు టేపర్స్ చేత కాపురం పెట్టిస్తున్నారు. టేపర్స్ కూడా కాపురము ఉంటున్నారు. టేపర్ చెట్ల దగ్గర కాపురం ఉండకుండా, రాత్రింబవళ్లు అక్కడ పడి ఉండకుండా, టేప్ చేస్తున్నాడు అనే భావమును వారు కల్పించడానికి ప్రయత్నించడం చాలా పొరపాటు. నేను అందుకే ఇప్పుడు ఉన్న రూల్సులోనే మోసము ఉన్నదన్నాను. కలెక్టు చేయడానికి లోకల్ అధికారులకు అధికారం ట్రాన్స్‌ఫరు చేయడం వల్ల ఇప్పటివరకు మా చేత లేదనిపించుకున్నారు, ఇంక ధిక్కరించే మా వారిచేత లేదనిపించుకోడానికి అవకాశం ఇచ్చారని చెప్పారు అందు వల్ల ఈ ఉత్తర్వుల్లోనే కండిషన్లు పెట్టి తప్పు టేపర్సుకి న్యాయము జరుగదని ప్రాతినిధ్యము చేస్తున్నాను. ముఖ్యముగా 25 వేల జనాభా అన్న దానికి సమాధానము స్టేటుమెంటులోది చెప్పారు. నేను అడిగినది 25 వేల జనాభా

కలిగిన చోట్ల షేవర్‌కి పు ఇవ్వండి, వారికి బ్యాంకుల నుంచి అప్పులు ఎందుకు ఇప్పించకూడదు. వాడికి పెట్టుబడి లేదన్న మాట నిజమే. మిగతా వారికి మీరు క్రెడిట్ కల్పించేదానికి బదులు వీడికే ఆ బెనిఫిట్ వచ్చేలా ఎందుకు చేయకూడదు? కేవలం లాభము రాగలిగే ప్రాంతాలలో ఆబ్కారీ వ్యాపారం కంట్రాక్టర్లు చేయాలా ? వీరికి మాత్రం చేతకాదని మీరు చెపుతున్నారు. ఇప్పటికి స్పష్టపరిచారు. ఇదేనా మీ అభిప్రాయం అన్న దానికి మీరు ఏమీ చెప్పలేదు. లోకల్ వారికి అధికారము ఇచ్చామన్నారు. వారు హైదరాబాదు వరకు వచ్చి లేదనిపించుకోకుండా జిల్లాలోనే లేదనిపించుకొనే వీలు కల్పించారు. దానిలో ఉన్న ప్రోగ్రెస్ అదే తప్ప పెద్ద ప్రోగ్రెసు ఏమీ లేదు.

ఇకపోతే గొడవలు అంటున్నారు. ఈ గొడవలు ఏమిటో మనవి చేస్తాను. వారు స్టేటుమెంటు చదివారు. దయచేసి టేప్ తీసి రెండూ చూడాలి మేము, ఏ పరిస్థితులలోనూ ఈ తగాదాలు వచ్చాయని 8 కిలోమీటర్లలోపల ఉన్న షాపులు షుడ్ నాట్ బి క్లబ్‌డు అని కేబినెట్‌లో చెప్పామని ఇప్పుడు చదివి చెప్పారు. స్టేటుమెంటులో ఏమి ఉన్నదీ కూడా చదివి వినిపించారు. ఏదయినా లా అండ్ ఆర్డరు పరిస్థితి వచ్చినప్పుడు ఆ షాపు మేము ఆ గ్రూపులో కల్పేస్తాము అన్నారు. ఇది పరస్పర విరుద్దము కాదా ? తమరు విన్నారు. నేను చెప్పిన దానిలో తప్పుంటే వారిని దిద్దనీయండి. నేను క్షమాపణ కోరుకుంటాను. నాకేమి అభ్యంతరము లేదు. మీరు కేబినెట్‌లో షుడ్ నాట్ బి క్లబ్‌డ్ అనే పదము పెట్టి, పోలసీ స్టేటుమెంటులోను. నోటిఫికేషన్ లోను షుడ్ బి క్లబ్‌డ్ అనే మాట ఉంచితే అది పరస్పరవిరుద్ధము కాదా? గట్టిగా నేను చెప్పవలసి వస్తే ద్రోహము కాదా ? కాబినెట్ నిర్ణయానికి, మీరు ఆచరణలో పెట్టిన దానికి అంతకన్నా విరుద్ధమైన మాట మరొకటి ఉంటుందా! అందువల్ల ఇది పరస్పర విరుద్ధము వారేఇప్పుడు పబ్లిక్‌గా ఈ శాసనసభలో చెప్పారు. షుడ్ నాట్ బి క్లబ్‌డ్ అని చెప్పారు. అందుకే నేను సరిగా వినలేదని దయచేసి రెండవసారి చదవమంటే వారు చదివినారు. షుడ్ బి క్లబ్‌డ్ను నోటిఫికేషన్‌లో పెట్టారు. స్టేటుమెంటులో (షుడ్ బి) క్లియరుగా ఉంది. కేబినెట్ మీటింగులో షుడ్ నాట్ బి క్లబ్‌డు' అనుకున్నాము కాబట్టి మీరు భయపడకండి అంటున్నారు. అంటే ఇది ప్రజలను ఒక విధంగా వంచన చేయడం కాదా! దయచేసి ఆ విషయాన్ని చూడాలి. ఎన్ని మార్లు చెప్పినా మేము శేషర్స్‌కి అది చేస్తున్నాము, ఇది చేస్తున్నామని, వారిని బాధ పెట్టడం లేదనిచెపుతూ ఇదివరకు ఉన్న ట్రీ టనర్ రెంటు రెండితలు చేశారు. ఇది వారు కడతారా ? గవర్నమెంటు పెంచడం వారికి కట్టాలంటే అదనపు భారము కాదా ? అధ్యక్షా, తమరు పరిశీలించండి. సంవత్సరానికి గీత వాడు 60చెట్లు గీస్తాడు. 60 చెట్లకు ఒక్కొక్కదానికి 50 రూపాయలు వాడు కడతాడా, కట్టగలడా. ఈ సొసైటీలో ఏ వ్యక్తి అయినా, కనీసం ఆస్తిపాస్తులు లేకుండా తాను బ్రతుకుతూ సంవత్సరానికి 60 చెట్లకు 3 వేల రూపాయలుకిస్తుల ద్వారా, మామూళ్ళ ద్వారా చెల్లించగలిగే దౌర్భాగ్యుడు ఈ సమాజములో ఎవరైనా ఉంటారా? ఉంటాడని మంత్రిగారు చెప్పగలరా!

రెండున్నర ఎకరాలు ఉన్నవాడికి పన్ను తీసేస్తోంటే ఏమీ ఆస్తి లేని వాడు ఎట్లా కడతాడు. చెట్టు బాధ్యత వాడిమీదే ఉందా? మీమీద లేదా? అందువల్ల వారు నా పాయింటు ఒక్కటి కూడా క్లారిఫై చేయలేదు. చేసిన ఒక్కటి అల్లా వెల్ ఫేర్ ఫండు గురించి కేబినెట్ లో తీర్మానము చేశామన్నారు. దాని పోలీసీ జరు గురించి ఆలోచిస్తున్నా మంటే రెండు పంచవర్ష ప్రణాళికల కాలమయినా దానికి పట్టవచ్చు దానికి కూడా ఇంకా గైడులైన్సు,ఫారమ్యులేషను నడుస్తున్నది. అందువల్ల నేను మనవి చేసేది ఏమంటే నా క్లారిఫికేషన్సుకి సంజాయిషీ రాలేదు. దయచేసి దీనిని తప్పకుండా మరల కాబినెట్ మీటింగులో పెట్టి పునరాలోచన చేసి పన్ను భారము గీత వారి మీద లేకుండా చేయాలని, అలా కాకపోతే వారు పన్ను బాధలకు పని చేసుకోలేకుండా తప్పనిసరిగా వేరొక పని చేపడతారని మనవి చేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

## ADJOURNMENT MOTION

re: Threat to Dowleshvawer anicut on account of heavy floods in Godavari (Consent not given)

శ్రీ యం. వి. యస్. సుబ్బరాజు (కొత్తపేట) :—అధ్యక్షా.........

మిస్టర్ స్పీకర్ :—ఇది మూడు గంటల డిస్కషన్ పెట్టడానికి సుందరయ్య గారు, లచ్చన్న గారు, ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు. అది బహుశా రేపే కావచ్చు. రేపు మధ్యాహ్నము డిస్కషన్ కాకపోతే రేపు ఉదయం 329 క్రింద ..

శ్రీ యం.వి.ఎస్. సుబ్బరాజు :—కావచ్చు. దీని సీరియస్ నెస్ కి ఫ్లడ్సుకి సంబంధము లేదు.

మిస్టర్ స్పీకర్ :—నాకు తెలుసు.

శ్రీ యం.వి.ఎస్. సుబ్బరాజు :— కొంచెము వినమని చెపుతున్నాను. రూలు 68 క్రింద అడ్ జరన్ మెంటు మోషను ఇచ్చాను.

మిస్టర్ స్పీకర్ :—నేను ఎలా చేయ్యలేదు. డిజలవ్ చేశాను.

శ్రీ గౌతు లచ్చన్న :—ఎలా చేయక పోయినందు వల్ల నే సభ్యుడు తన వేదన చెప్పుకుంటాను వినమంటున్నాడు. ఎలౌ చేస్తే ఆ బాధే లేదు.

మిస్టర్ స్పీకర్ :—నిన్న నే దీని మీద డిజకషను పెడదామని అనుకున్నారు.

శ్రీ యం.వి.ఎస్. సుబ్బరాజు :—ఇది చాలా ప్రమాదకరమైన విషయము 10 లక్షల ప్రజలకు ప్రాణాపాయము, 8 లక్షల ఎకరాలలో ఇరిగేషను దెబ్బ తినడానికి సంబంధించినది. రేప్రొద్దుటికే ప్రమాదము రావచ్చు. ఈ అడ్ జరన్ మెంటు మోషను విషయము దాని సీరియస్ నెస్ అర్థము చేసుకొని తమరు ఒక విషయము వినాలని కోరుతున్నాను. మీరు రూల్ 65 (8) క్రింద యిచ్చిన ఎడ్జర్న్ మెంట్ మోషన్ డిస్ ఎలౌ చేశారు. తమరు రూల్ 67 ఒకసారి చదవండి.

మిస్టర్ స్పీకర్ :—మీరు చెప్పినది నేను డిజెలా చేసిన తరువాత దానిని గురించి డిస్కషన్ లేదు. 10.40 a.m.

శ్రీ యం.వి.ఎస్. సుబ్బరాజు :—వినడానికి అవకాశం యివ్వండి. Provided that the Speaker, may if necessary, hear the member concerned....

మిస్టర్ స్పీకర్ :—నేను చెపుతాను వినండి.

శ్రీ యం.వి.ఎస్. సుబ్బరాజు :—ఫ్రెష్‌గా పోస్ట్ చేశారు. హెడ్ స్లూయిస్ పోయింది. కెనాల్ సిస్టమ్ అంతా దెబ్బతింటున్నది. మూడు లక్షల ఎకరాలు జలంలో కలిసిపోతున్నది. 10 లక్షల మంది ప్రజలకు ప్రాణాపాయం కలుగబోతున్నది. మీరు ఏదో ఫ్లడ్స్‌కు సంబంధించిన దానిలో కలుపుతాను అంటే ఎట్లా? తమరు ఒకసారి వినండి. రెండునిముషాలలో బ్రీఫ్ చేస్తాను. ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఉద్దేశ్యం చెపుతున్నాను. రెండు నిముషాల కాలం యివ్వండి. ఎబ్రిప్ట్‌గా రెఫ్యూజ్ చేస్తే దీనిలో న్యాయం లేదు.

మిస్టర్ స్పీకర్ :—ఎడ్జర్న్‌మెంట్ మోషన్ కాకుండా యింకోరకంగా రూల్ 329 క్రింద రేపు ప్రొద్దున యివ్వండి. We can have a talk.

శ్రీ గౌతు లచ్చన్న :—తమరు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ కాకుండా మరొక రూల్ క్రింద యిస్తే వెంటనే యిస్తాను అంటున్నారు. ఆ చెప్పిన పదాలలో ఈ సభలో ఎడ్జర్న్‌మెంట్ మోషన్ యిస్తే నేను ఎలా చేయను అనే భావం ఇమిడి వున్నది. మీరు చెప్పిన మాటలలో ఉన్న భావం.

మిస్టర్ స్పీకర్ :—నాకు ఆ భావం లేదు.

శ్రీ గౌతు లచ్చన్న :—ఆ భావం లేకపోతే నేను కృతజ్ఞుడినే.

మిస్టర్ స్పీకర్ :—లీడర్స్ అందరుకలిసి ఫ్లడ్ సిట్యుయేషన్ గురించి మూడు గంటల సేపు చర్చ పెట్టుకుంటాము అన్నారు. బడ్జెట్ మీద జనరల్ డిస్కషన్ జరుగుతున్నది ఈ బడ్జెట్ డిస్కషన్‌లో ఒకవేళ ప్రత్యేకంగా మాట్లాడాలంటే దానికి ఏమి అభ్యంతరం లేదు. జనరల్ డిస్కషన్‌లో పెట్టుకోవడంవల్ల డిబేట్ ఆలస్యం అవుతుంది అనుకుంటే రేపు మనం కన్సిడర్ చేద్దాము.

శ్రీ గౌతు లచ్చన్న :—ఇక్కడ బడ్జెట్ చర్చలు జరుగుతున్న సందర్భంలో సుబ్బరాజుగారు, ఒక నోటీసు యిచ్చారు. వారు బాధ్యత గలిగిన వ్యక్తి. మా పార్టీ పెద్ద ఆయన. మా రాష్ట్ర పార్టీ ప్రెసిడెంట్. శాసనసభ్యుడిగా అనుభవం ఉన్న ఆయన బడ్జెట్ చర్చలు జరుగుతున్నప్పుడు ఆయన యింటికి పోవడానికి ఆ ప్రమాదమే కారణం.

శ్రీ యమ్.వి.ఎస్. సుబ్బరాజు :—హెడ్ స్లూయిస్ పోయింది. రేపు ప్రొద్దున యింకో రూపంలో వినడానికి అవకాశం ఉన్నప్పుడు ఎలా చేయండి. ఇప్పుడు రూల్ 67 క్రింద వినడానికి అవకాశం వున్నది. గోదావరి సెంట్రల్ డెల్టాకు బొబ్బర్లంక ముఖద్వారం.

Mr. Speaker:—If the Speaker gives consent under Rule 63.... మీరు మాట్లాడాలి. నేను కన్‌సెంట్ యివ్వలేదు. మీ ఆవేదన కాదనడం లేదు.

శ్రీ ఎమ్.వి.ఎస్. సుబ్బరాజు :—రూల్ 67 క్రింద వినడానికి అవకాశం వున్నది. విన్న తరువాత డిస్‌ఎలా చేయండి.

మిస్టర్ స్పీకర్ :—రూల్స్ చెప్పవద్దు ఆవేదన అయినా ఉంటే చెప్పండి.

శ్రీ యమ్.వి.ఎస్. సుబ్బరాజు :—చాల కృతజ్ఞుడిని. సెంట్రల్ డెల్టా ప్రాంతం. ఆ ప్రాంతంలో ఒక మిలియన్ ప్రజలు వున్నారు. ఈ నాడు ఫ్లడ్స్ వచ్చినాయి. సెంట్రల్ డెల్టాకు ముఖద్వారం బొబ్బర్లంక లాకు. ఫ్లడ్స్ కాలంలో 25 లక్షల వెలాసిటితో గోదావరి ప్రవాహం వస్తున్నది అటువంటి ప్రవాహం నుంచి తట్టుకునే శక్తి లాకు సాధ్యం అయ్యే పనికాదు. లాకుపైన అరు ఫర్లాంగుల దూరంనుంచి గోదావరి నదీ గర్భంలోకి, అఖండ గోదావరిలోకి రివర్ మౌత్ ఛానెల్ త్రవ్వి అరు ఫర్లాంగుల ప్రవాహం 10 వేల క్యూసెక్స్ మాత్రమే. ఆ శక్తితో ప్రయాణం చేయడానికి అవకాశం యిచ్చి ఈ లాకులో నుంచి మూడు నాలుగు వేల క్యూసెక్కు వాటర్ యితర కెనాల్స్‌కు వదులుతారు. ఈ మధ్య గోదావరి బారేజ్ కన్‌స్ట్రక్షన్ చేసిన సందర్భంలో హెడ్ స్లూయిస్ తిరిగి కట్టాలనే ఉద్దేశంతో రివర్ మౌత్ ఛానెల్‌కు సంబంధం లేకుండా లాకు దగ్గర నుంచి వసిష్ట రివర్ నుంచి షుమారు 100, 150 గజాల కాలవ మాత్రం త్రవ్వి దానిలో నుంచి నీరు యిచ్చారు. ఆ కాలవ త్రవ్వారు తప్ప ఆ కాలువకు యిరు వైపులా బండ్ కట్టడంగాని, స్ట్రెన్తు చేయడంగాని దృష్టిలో పెట్టుకోవాలి. ఏ మాత్రం కామన్ సెన్స్, యిరిగేషన్ అనుభవం ఉన్న ఏ యింజనీర్ అయినా, నాబోటి సామాన్య రైతు అయినా ఆ రివర్ వెలాసిటి దృష్టిలో పెట్టుకుంటే ఆ కాలవ త్రవ్విన విషయం చూస్తే తెలుస్తుంది. సాధారణంగా ఆగస్టు, సెప్టెంబరు నెలలో గోదావరి విపరీతమైన వరదకు లోను అవుతుంది. 25 లక్షల క్యూసెక్స్ ప్రవాహ వేగంతో గోదావరీ నది ప్రయాణం చేస్తున్నదనే సంగతి మన అందరికీ తెలిసినదే. ఆ వేగం యొక్క ఫలితాన్ని దృష్టిలో పెట్టుకుంటే ఆ కెనాల్‌కు బందోబస్తు లేకుండా ఊరికే కాలవ త్రవ్వి వదలి వేయడం వల్ల ఆ కాలువ ఎరోడ్ అయిపోయింది. దాని యొక్క ప్రభావం ఈ లాకు మీద పడింది. 25 వేల క్యూసెక్కు ఒత్తిడి తీసుకొనే శక్తి లాకుకు ఉండదు. అటువంటి ప్రమాదం ఏర్పడిన తర్వాత అక్కడ ఉండే రైతాంగం, ప్రజలు అలో రామచంద్రా అని గట్లమీదకు చేరిపోయారు. నాకు టెలిఫోన్ వచ్చిన తరువాత ఆ రాత్రి జిల్లా కలెక్టరు దగ్గరకు వెళ్లి సూపరింటెండింగు యింజనీరుకు మిగతా యింజనీర్స్‌కు లైటింగు

కాల్ బుక్ చేసి నేను కూడ ఆ ప్రాంతానికి వెళ్ళడం తటస్థించింది. ఇంజనీర్స్ వచ్చారు. రెవిన్యూ అధికారులు వచ్చారు. ఇతర అధికారులు వచ్చారు. అందరికంటె ముఖ్యంగా ఆ ప్రాంతంలో ఉండే రైతాంగం, వ్యవసాయ కూలీలు అక్కడికి రావడం, రైతాంగానికి ఉండే ట్రాక్టర్స్, లారీలు అన్ని జమచేసి ఎక్కడ రాళ్ళు దొరికితే అక్కడ వార్ ఫుటింగ్ క్రింద తమంతటతామే ఆ గండి నుంచి ఆ డెల్టాను సంరక్షించుకోవడం కోసం ఎనలేని కృషి చేశారు. వారిని ఈ సందర్భంలో అభినందించవలసి ఉంటుంది. దీని నుంచి యిప్పటికి కూడ ఈ ప్రమాదం లేకపోలేదు. దీనితో ప్రమాదం ఎవర్తి అయిపోయిందని చెప్పుకోడానికి వీలులేదు. ఆరు అడుగులు. ఏడు అడుగులు మాత్రమే బండ్ మిగిలి ఉన్న తరుణంలో ప్రజలు చూపిన కార్యదీక్ష వల్ల వారు చూపిన పట్టుదల వల్ల యిటువంటి ప్రవాహవేగం నుంచి డెల్టాను సంరక్షించగలిగారని మనవి చేస్తున్నాను. దీనితో ప్రజలంతా తల్లడిల్లిపోయారు. షుమారు మూడు లక్షల ఎకరాలు వున్నది. గండి పడితే, కెనాల్ సిస్టమ్ దెబ్బతింటే సంపూర్ణంగా రూయిన్ అయిపోతుంది. దానితో పల్లెటూళ్ళలో ఉండే ప్రజలు, స్లమ్స్‌లో ఉండే ప్రజలు నిలువ నీడ లేకుండా అల్లాడవలసిన పరిస్థితులు ఏర్పడతాయి. రెండు సంవత్సరాల క్రితం గోదావరి అనకట్టకు గండిపడి ప్రమాదం ఏర్పడింది. అక్కడ ఉండే చీఫ్ యింజనీర్సుగాని ఉన్నతాధికారులుగాని ఇంజనీర్సుగాని ముందు దృష్టి లేకుండా ప్రవర్తించిన ఫలితంగానే గోదావరి గండి పడిందనే విషయం మనకు తెలుసు. దానిని ఆ నాటి ప్రభుత్వం అధికారుల మీద ఏమైనా ప్రమాదం వస్తుందేమోనని కప్పిపుచ్చి ఏదో కారణం వల్ల వీక్ అయిపోయి పడిపోయిందనీ అన్నారు. ఆ రోజున అనాలోచితంగా తీసుకొన్న నిర్ణయం ఫలితంగా గోదావరి ఆనకట్టకు గండిపడిపోతే ఎన్ని కోట్ల రూపాయలు మన రాష్ట్ర ప్రభుత్వం యొక్క డబ్బు వృధా అయిపోయిందో తెలుసు. ఆ నాడు వారు చేసిన అనాలోచిత చర్య ఫలితంగా ఈ నాడు హెడ్ స్లూయిస్ పడిపోయే పరిస్థితి ఏర్పడింది. ఎన్ని కోట్ల రూపాయలు నష్టం వస్తుందో, ఎంతమంది ప్రాణానికి ప్రమాదం ఏర్పడుతుందనే విషయాన్ని దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం వున్నది. ఈ నాడు గోదావరికి గండి పడే ముందే ప్రభుత్వానికి చెప్పారు. ఆ నాటి ముఖ్యమంత్రిగారు, చీఫ్ యింజనీరు జనరల్‌తో, యింకా మిగతా వారితో చెప్పాము. ఇది చాల ప్రమాదకరమైన విషయం. బారేజ్ కన్‌స్ట్రక్షన్ కోసం బారేజ్ డిపార్టుమెంటు ఏర్పాటు చేస్తున్నారు. కన్‌స్ట్రక్షన్‌ను దృష్టిలో పెట్టుకని ఆ దృష్టితోనే పోతున్నారు. రెగ్యులర్ సరుకి - ప్రజలకు నీటి సదుపాయం కల్పించవలసిన గోదావరి సర్కిల్ ఏదైతే వున్నదో ఆ గోదావరి సర్కిల్ ఒక చీఫ్ యింజనీర్ జనరల్ క్రింద వున్నది. కన్‌స్ట్రక్షన్‌లో ఉండే సి.ఇ.కి దీనికి కో-ఆర్డినేషన్ రావడంలేదు. గోదావరి బారేజ్ చీఫ్ యింజనీర్‌కే ఈ సర్కిల్ అప్పగిస్తే డిస్ట్రిబ్యూషన్ అవకాశం, కన్‌స్ట్రక్షన్ చేసే అవకాశం రెండూ ఒకే చీఫ్ యింజనీర్ చేతిలో పెడితే కోఆర్డినేషను వస్తుంది. అని మేము పలు సార్లు విన్నవించుకోవడం జరిగింది. ఆ మాట ఎందుకు అర్థం చేసుకో లేదో మాకు అర్థంకాని పరిస్థితులు ఏర్పడినాయి. ఇప్పటికైనా ఈ సర్కిలును చీఫ్ యింజనీర్ క్రింద పెట్టాలి. అటువంటి ప్రమాదానికి బాధ్యులైన చీఫ్ యింజనీర్, బ్యారేజి ఎవరైతే ఉన్నారో వారు ఎక్స్‌ప్లనేషన్ చెప్పుకోవలసిన

అవసరం ఉన్నదని ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను. ఈ సందర్భంలో రెవిన్యూ అధికారులు, స్థానికంగా ఉండే పి.డబ్ల్యు.డి అధికారులు రెగ్యులర్ సర్కిల్‌లో ఉండే అధికారులు ఎనలేని కృషి చేశారు. వారి యొక్క కృషి ఫలితంగా ఈ ప్రమాదం తప్పింది. కాని ప్రమాదం నుంచి అప్పుడే తప్పుకొన్నాము అనుకోడానికి వీలులేదు. ఆగస్టు, సెప్టెంబరు నెలలలో గోదావరి నది ప్రవాహం యింకా విపరీతంగా హెచ్చు స్థాయిలో వచ్చే ప్రమాదం వున్నదనే విషయాన్ని గ్రహించవలసి వున్నది. కాబట్టి, యిప్పుడయినా ప్రభుత్వం దీనికి సంబంధించి తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకుని, దీనిని ఎవర్ట్ చేయవలసి వుంది. ఇవాళ రాళ్లు వేసి ప్రవాహ వేగాన్ని
10-50 a.m. ఆపగలిగామే గాని, రాళ్ళ క్రింద నుండి వూట వచ్చి ప్రమాదం సంభవించదని చెప్పలేము. ఇటువంటి భీతావహమైన పరిస్థితులు డెల్టా ప్రాంతంలో వున్నాయి. పది లక్షల ప్రజానీకానికి సంబంధించిన సమస్య యిది. మూడు నాలుగు లక్షల ఎకరాల భూమికి సంబంధించిన సమస్య. ఇంత ప్రధానమైన సమస్య గురించి, అక్కడ వున్న ఆవేదనను అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను. మంత్రిగారు ఇన్నాళ్లు యిక్కడ కూర్చోవడం కాకుండా, ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు అక్కడకు వెళ్ళి పరిస్థితిని అర్థం చేసుకోవడానికి, వారి ఆవేదనను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించి వుంటే మమ్మల్ని రక్షించడానికి ప్రభుత్వం వచ్చిందని రైతాంగం ఎంతో ధైర్యం చెంది వుండేవారు. ఆ వుదాసీన వైఖరిని నేను మీ ముందు ఖండిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. హెచ్. విఠల్ రెడ్డి :— అధ్యక్షా, నేను రూలు 329 క్రింద మెదక్ జిల్లాలో భారీ వర్షాల వలన సంభవించిన నష్టం గురించి నోటీసు యిచ్చాను.

మిస్టర్ స్పీకర్ :— అది రేపు వస్తుంది.

## Annual Financial Statement (Budget) For 1978-79
## General Discussion (Contd.)

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్లా):—అధ్యక్షా, గౌ. ఆర్థిక శాఖా మాత్యులు మన రాష్ట్ర ప్రజలముందు చాలా పెద్ద పెద్ద అంకెలతో కూడిన బడ్జెట్ ప్రవేశపెట్టారు. 75 కోట్ల లాంఛనప్రాయమైన, లేక సర్వసామాన్యమైన లోటు బడ్జెట్ ప్రవేశపెడుతూ, యీ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ప్రజా సమస్యలను పరిష్కరించడానికి యీ బడ్జెట్ ద్వారా చాలా పెద్దయెత్తున కృషి చేస్తామని, ముఖ్యంగా దళిత వర్గాల, బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వము ఎంతో ఉత్సాహంతో కార్యరంగంలోకి దూకుతుందనే విశ్వాసాన్ని కల్పిస్తూ కూడా వారు మాట్లాడారు. సహజమే. ఇంత పెద్ద రాష్ట్రంలో, యింతమంది ప్రజల యొక్క అభిమానంతో అధికారాన్ని సంపాదించుకున్న ప్రభుత్వం యీ పద్ధతిలో మాట్లాడినప్పుడు ఎవరయినాసరే సంతోషిస్తారు, అయితే ప్రభుత్వం యీ బాధ్యతను నెరవేర్చేడప్పుడు, యీ సమస్యలను పరిష్కరించేటప్పుడు వారి ముందు వుత్పన్న మయ్యే సమస్యలగురించి బాధ్యతగా పరిశీలించి, వాటిని పరిష్కరించడానికి, అధిగమించడానికి ఎటువంటి ఆటంకాలు వస్తాయి? ఎటువంటి యిబ్బందులు వస్తాయి?

ఎందుకని యిన్నాళ్ళుగా యీ సమస్యలను పరిష్కరించలేకపోవడం జరిగింది, అని కారణాలను ఐడింటిఫై చేసి, యీ ఆటంకాలను, యీ సమస్యలను యీ చర్యల ద్వారా మేము పరిష్కరించదలచుకున్నాము. యీ ఆటంకాలను యీ కార్యక్రమాలను చేపట్టడం ద్వారా అధిగమించదలచుకున్నాము అని వారు గనుక చెప్పి వుంటే తప్పకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన యీ బడ్జెట్ ను మేము ఆమోదించి వుండేవారము. వారి ప్రయత్నాన్ని హర్షించి వుండేవారము. కాని, వారు ప్రవేశపెట్టిన యీ బడ్జెట్ లో, వారు చేసిన ప్రసంగంలో కీలకమైన సమస్యల గురించి దాటవేయడం జరిగింది. వారు తమ ఎన్నికల మానిఫెస్టోలోను, ఇంకా అనేక సందర్భాలలోను, యీ ఆరు మాసాల పరిపాలనా కాలములోను రాష్ట్ర ప్రజలకు అనేక వాగ్దానాలు చేయడం జరిగింది. వాటిని శాసనసభ ముందు పునశ్చరణ చేసి, యిదిగో యీ వాగ్దానాలను మేము ప్రజలకు చేశాము. యిందులో వీటిని నెరవేర్చాము. యింక మిగిలిన వాటిని నెరవేర్చడానికి యిదిగో యీ చర్యలు తీసుకోబోతున్నాము అని వారు నిర్దుష్టంగా తెలిపివుంటే బాగుండేది. వారి బాధ్యతను వారు గుర్తించిన వారుగా వుండేది. కాని, తమ బాధ్యతను విస్మరించి, మౌలికమైన, కీలకమైన సమస్యల పరిష్కారం విషయములో వారు దాటవేస్తూ పోతున్నారని ప్రథమంగా నేను మనవిచేస్తున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

30 సంవత్సరాలుగా ప్రతిసారీ బీద ప్రజల పేరుచెప్పుకునే రావడము జరుగుతున్నది. దేశ ఆర్థిక వ్యవస్థ ఇప్పటికి గ్రామీణ, వ్యవసాయిక వ్యవస్థతో, భూస్వామ్య వ్యవస్థతో ముడిపడి వున్నది. నూటికి 80 మందిగా వున్న పేద రైతాంగం, వ్యవసాయ కార్మికులు యీ అర్థ ఫ్యూడల్ వ్యవస్థ క్రింద పడి నలిగి పోతున్నాడు. ఈనాడు నామ మాత్రమైన భూసంస్కరణలు వచ్చినప్పటికి, అవి కూడా అమలు జరగకపోవడంవలన, వాటి ద్వారా సాధించవలసిన ఫలితాలు సాధించకపోవడంవలన, వాటిని కేవలం ప్రచారానికే వుపయోగించుకోవడంవలన, భూస్వాములదే పైచెయ్యిగా వుండేట్లుగా చేయడంవలన, యీ నాడు రాష్ట్రములో మౌలికమైన సమస్యలను పరిష్కరించలేని పరిస్థితి ఏర్పడింది. మంత్రిగారు, ముఖ్య మంత్రిగారు వెనక అనేకసార్లు శాసనసభలో చెప్పడం జరిగింది—మేము 15 లక్షల ఎకరాల భూమి పంచడానికి సిద్ధంగా వున్నామని. చట్టాల వలన తేలినది 15 లక్షల ఎకరాలు అని. 20—30 లక్షల ఎకరాల మధ్య వున్నదనుకున్నా, కనీసము చట్టాలవలన 15 లక్షల ఎకరాలు వస్తుందని దానిని పంపకం చేసి, గ్రామాలలో భూములపై నున్న కేంద్రీకరణను తగ్గించి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థపైనున్న భూస్వాముల పెత్తనాన్ని తొలగించి ప్రజలకు తద్వారా స్వేచ్ఛ కలిగజేస్తారని ఆశించడం జరిగింది. కాని, ప్రభుత్వం యీ నాడు తన చేతగానితనాన్ని, బలహీనతను—బహీన వర్గాలకు చేయవలసిన దానిలో, తాను చేయలేని బలహీనతను చాటిచెబు తున్నది. 8 లక్షల ఎకరాలు మాత్రం వచ్చిందట. ఈ వస్తుందనుకున్న 15 లక్షల ఎకరాలు ఏమైంది? కోర్టులలో, ట్రిబ్యునల్సుముందు, కలెక్టర్సుముందు యీ విధంగా అనవసరమైన విధంగా వున్నాయి. భూములు అక్రమంగా అమ్మకం, కొనుగోలు చేసుకున్నట్లు కాగితాలపైన రాసుకోవడం వల్ల వీటిలో యివి మునిగి

వున్నాయి. వీటిని బయటకు తీసుకొచ్చే చర్యలు మీరు తీసుకోలేరా? అందుకు అవసరమైన సవరణలు చట్టంలో తీసుకువచ్చి అమలుజరపలేరా? ఈ 15 లక్షల ఎకరాలు స్వాధీనం చేసుకుని పేద ప్రజలకు పంచడానికి ప్రభుత్వం ఎందుకు పూనుకోవడం లేదు? ప్రభుత్వ వుద్దేశం నష్టపరిహారంగా జాగా యిస్తే భూస్వాములు వారంతట వారే వదులుకుంటారని, ప్రభుత్వం చట్టాన్ని అమలుజరపాలంటే కోర్టు నిర్ణయాలను అమలుజరపాలి. అందుకని యీ విధంగా చేద్దామని, కాని భూస్వాముల దుష్టప్రయత్నాలు వీరికి తెలియనివా? చట్టం ప్రకారం రావలసిన 15 లక్షల ఎకరాలూ నీళ్ళు కారిపోయే విదంగా చేస్తూ వుంటే ప్రభుత్వం తన చాతగానితనాన్ని, అసమర్థతని బయటపెడుతూ, భూస్వామ్యవర్గాన్ని కాపాడడానికే, సమర్థించడానికే పదిలంగా వుంచడానికే యీ ప్రభుత్వం. యీ నాయకత్వము వున్నదనేది తెలియజేస్తున్నారు తప్ప మరొకటి కాదు.

11-00 a.m. ఐదు సంవత్సరాలు ఇంకా ఉన్నప్పటికి ఈ సమస్య పరిష్కారం కాదు కనుక ఎంత తొందరగా వీలుంటే అంత తొందరలో ప్రయత్నం చేయండి. లేకపోతే స్పష్టంగా ప్రజలు అర్థం చేసుకుంటారు. మరొక మార్గాన్ని నిర్ణయం చేసుకుంటారని స్పష్టం చేయక తప్పదు. భూసంస్కరణల చట్టం విషయమై మాత్రమే కాదు. బలహీన వర్గాలు గురించి మనం చూస్తున్నాం. మేము గ్రామాలలో తిరిగినప్పుడు బలహీన వర్గాలలో వచ్చిన ఉత్సాహం, వారిలో వచ్చిన తొందరతనం, ఎంత తొందరగా తమ సమస్యలను పరిష్కారం చేసుకుంటామా అనే ఆశ, ఉద్దుర్దా ఎంతో పెద్ద ఎత్తున వచ్చాయి. అనేకమైన సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిణామాల వల్ల ఇందిరా గాంధి గారిపైన వారి పార్టీ పైన అంతులేని విశ్వాసంతో అపరిమితమైన విశ్వాసంతో అనేక కోరికలతో ప్రజలు వోటు వేసారు, గెలిపించారు అందులో అభిప్రాయ భేదం లేదు, స్పష్టమైన విషయం. అందుకు నేను అభినందించినాను. పేద ప్రజల విశ్వాసంతో గెలిచినందుకు లంచగొండితనం, దుర్మార్గమైన వైఖరిపై కాకుండా పేద ప్రజల విశ్వాసాన్ని పణంగా పెట్టుకుని అదే ప్రధానంగా పెట్టుకుని గెలిచిన అదృష్టం మీకు దక్కినందుకు నేను అభినందించినాను. ఐతే మీ దృష్టికి మరొకటి కూడా తీసుకురాక తప్పదు. చరిత్రలో ప్రత్యేకమైన పరిణామం జరిగింది. ఈ క్రొత్తగా వచ్చిన మలుపులో ఇంత ప్రధానమైన గౌరవాన్ని పొంది కోట్లాది ప్రజల ఆశలను అర్థం చేసుకుని గౌరవించి అములు చేయడానికి త్యాగ బుద్ధితో, ధైర్యంతో సాహసంతో కఠినమైన మౌలికమైన చర్యలు తీసుకోడానికి ముందుకు రావడానికి బదులుగా ఆరు మాసాల తరువాత నూటికి 75 పాళ్లు ప్రజలకు అర్థమైనది-ఈ ప్రభుత్వం చెప్పేది ఒకటి, చేసేది మరొకటి అనేది. తమ కోరికలు అమలులోనికి రావడం లేదని గ్రహించారు. ఇండ్ల స్థలాలు కావాలని ఎన్ని లక్షల మంది అడిగారు? ప్రతి తాలూకాలోను 50 పాళ్లు పంపకం కాలేదు, కొన్ని సందర్భాలలో 70 శాతం ఐనది. అందులో 50 శాతం భూములు చేతికి రాలేదు. మీరు ప్రయత్నం చేసి ఇండ్ల స్థలాలు సంపాదించవచ్చును. అందులో కూడా భూస్వాములంటే పక్షపాతం ధనవంతులంటే పక్షపాతం వహించిన సందర్భాలున్నాయని సాంఘిక సంక్షేమ మంత్రిగారి దృష్టికి వస్తున్నాయి. అక్కడ కూడా పేద ప్రజల భూములు తీసుకుని ఇవ్వడమే కాని సీలింగ్ పైన ఉండే భూస్వాముల భూములను ఖచ్చితంగా తీసుకొని పేద ప్రజలకు పంచే కార్యక్రమం చేయడం లేదు. భూములు

ఇచ్చారనుకున్నప్పటికి ఇండ్ల సమస్య అట్లాగే ఉంటుంది. ఎన్నికలైన తరువాత జరిగిన సమావేశంలో మంత్రిగారు వాగ్దానంచేసారు. కొద్ది రోజులలో నిర్ణయం చేయబోతున్నట్లు చెప్పారు. ఏమి నిర్ణయం చేసారు? ఇండ్ల సమస్య పరిష్కారం చేయాలంటే అషామాషీ వ్యవహారం కాదు. కనీసం 29 లక్షల ఇండ్లు మనకు అవసరం. వెనుకబడిన వర్గాలకు హరిజనులకు గిరిజనులకు కనీసం గ్రామానికి 100 ఇండ్లు వేసుకున్నప్పటికి మొత్తం 20 లక్షల ఇండ్లు మనకు అవసరం. ఒకటి రెండు సంవత్సరాలలో కట్టాలని నా ఉద్దేశం కాదు. 20 లక్షల ఇండ్లు కావాలనే బృహత్తర ప్రణాళికను దృష్టిలో పెట్టుకొని ప్రతి సంవత్సరం ఒకటి రెండు లక్షల ఇండ్లు కట్టే కార్యక్రమం చేపట్టాలి. ఇప్పటికి ప్రణాళికే లేదు. ఇంటికి ఎన్ని రూపాయలివ్వాలి? కార్పరేషను పెట్టి రు. 1800 ల ఖర్చుతో కట్టిన ఇండ్లు ఉండడానికి పనికిరాకుండా పోయాయన్న సంగతి తెలిసినదే. హరిజనులు అక్కడ ఉండలేక వదిలివేసారు. ఇల్లు కట్టాలంటే ఈ రోజులలో కనీసం ఐదు వేల రూపాయిలైనా కావలసి ఉంటుంది. దానిని రెండు మూడు అంచెలలో బునియాద్, పునాదులు వేసుకున్న తరువాత కొంత, గోడలు కట్టిన తరువాత కొంత, మిగిలింది కప్పు వేసేటప్పుడు ఇస్తే వారే స్వయంగా కట్టుకుంటారు. అవసరమైతే ఒకటి రెండు వేలు కలుపుకుంటారు. వారు అడుగుతున్నారు. ప్రభుత్వం ఇంకా ఆలోచించలేదు. ఈ బృహత్తర ప్రణాళికకు 20 లక్షల ఇండ్లకు 1000 కోట్లు రూపాయలు కావాలి. కనీసం 200 కోట్లు మీరు ఖర్చు చేయండి, 150 కోట్లు మీరు ఖర్చు చేయండి. సహకార సంఘాలను ఏర్పాటుచేసి హరిజనులను పేద వర్గాలను అందులో చేర్చి దానిని మల్టిప్లయి చేసి సీడ్ మనీగా ఉపయోగించి జాతీయం చేయబడిన బాంకుల ద్వారా 1000 కోట్లు సంపాదించవచ్చును. ఈ విధంగా నాలుగైదు సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు కట్టించడానికి అవకాశం ఉంది. ఈ సమస్యకు ఇవ్వవలసిన ప్రాధాన్యత ఇస్తున్నారా? కేబినెటు మీటింగులో కూర్చుని ఆఫీసు టైం గురించి ఆలోచించే సమయమైనా దీనిపై వెచ్చించి ఖచ్చితమైన నిర్ణయం చేసారా అంటే లేదు. ప్రభుత్వం ఆటువంటి నిర్ణయం చేయకపోవడం ఈ సమస్య పట్ల ఉదాసీన వైఖరి, నిర్లక్ష్యమైన వైఖరి చూపడం తప్ప మరేమీ కాదు; వారెట్లాగో బ్రతుకుతున్నారు, ఇన్నాళ్లు ఇకముందు బ్రతుకుతారు. ఎన్నికల సమయానికి ఏవో కోరికలు కలిపిస్తే మరల ఐదు సంవత్సరాలు పాటు ఆధారంగా ఉంటారు అనే ధోరణి తప్ప మరేమీ కాదు. వారిలో ఉండే అవకాశ ధోరణిని అజ్ఞానాన్ని ఆధారంగా చేసుకుని రాజకీయ కుయుక్తుల ద్వారా ప్రభుత్వం, పార్టీ నడుస్తున్నది తప్ప చిత్తశుద్ధితో ధైర్యంతో ఈ కార్యక్రమం చేపట్టకపోవడం స్పష్టంగా కనిపిస్తున్నది. ప్రభుత్వం చేయబోయేది నిర్దుష్టంగా నిర్ద్వంద్వంగా ప్రకటిస్తే తప్ప ఈ ప్రభుత్వం భూస్వాముల ప్రభుత్వం ధనవంతుల ప్రభుత్వంతప్ప పేద ప్రజల పట్ల స్నేహ పూర్వకంగా ఉందని అనుకోడానికి లేదని మనవిచేస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలలోఎన్ని లక్షల మంది వ్యవసాయకూలీలున్నారో తెలిసిందే. దినకూలిపై ఆధారపడి జీవించే వారి పరిస్థితి ఏమిటి? ఇదివరకే కనీస వేతనాల చట్టం ప్రకటించారు అందులో 700-800, 1000, 1200 అని రెండు-మూడు అంతస్తులు పెట్టి నిర్ణయం చేసారు. నెలకు రు. 100 ల జీతంతో వ్యవసాయ కార్మికుడు జీవించ గలుగు

లాడని ఆర్థిక మంత్రి కాని ముఖ్యమంత్రి కాని చెప్పగలుగుతారా? ఎప్పుడైనా కనీస వేతనాల చట్టాన్ని మార్చి వేతనాన్ని పెంచడానికి బాధ్యతగా ఆలోచించారా? కనీసం రు. 400 లైనా కనీస వేతనం లేకపోతే కుటుంబం బ్రతుకజాలని పరిస్థితులు ఉన్నాయి కదా. ఎన్నడో నిర్ణయం చేసిన కనీస వేతన చట్టాన్ని అదే పనిగా కొనసాగిస్తూ పునరాలోచన చేయకుండా ఉంటే అది ఏ విధంగా ఉపయోగపడుతుంది? ఏ మాత్రం ఉపయోగపడదు. వ్యవసాయ కూలీలకు సంబంధించి కనీస వేతన చట్టాన్ని సవరించి కనీసం రు. 300 లు గిట్టుబాటు అయ్యేట్లు ఆఖరుకు రు. 200 లైనా గిట్టుబాటు అయ్యేటు అనతి కాలంలో సవరిస్తామని వాగ్దానం చేయాలని కోరుతున్నాను వ్యవసాయం చేసే చిన్న రైతాంగం, మధ్య తరగతి రైతాంగం, భూస్వాములు ఇంత డబ్బు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారా, వారికి శక్తి ఉందా అని మీరు అడుగవచ్చు నేను కూడా అంగీకరిస్తున్నాను. నేటి వ్యవసాయ పరిస్థితులు ఎల్లా ఉన్నాయంటే ఒకరిద్దరు వ్యవసాయ కూలీలను పెట్టుకున్న మధ్య తరగతి రైతు ఐనా పాలేరుకు రెండు మూడు వందలు ఇచ్చే స్థితి ఉందా అంటే లేదు, అది అసంభవం. పండించే పంటకు గిట్టుబాటు ధరలు లేవు. వ్యవసాయం చేయడమే అనవసరమనే అభిప్రాయం కలుగుతోంది. వ్యాపార పంటలు పండించడం పూర్తిగా అనవసరమని కేంద్రంలో వ్యవసాయ మంత్రి అంటున్నారు. ప్రత్తి పండించకండి, చెరుకు పండించకండి, ధరలు పడిపోతే ప్రభుత్వం కొనే స్థితిలో లేదు. ఏమైనా అవసరమైతే విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటామని చెబుతున్నారు తప్ప ఇక్కడ రైతులకు గిట్టుబాటు ధర వచ్చే పరిస్థితి లేదు. దీనికి కారణం బట్టల పరిశ్రమ, చక్కెర పరిశ్రమ, జనుము పరిశ్రమ, నూనె ధాన్యాలు వ్యాపారం చేసే వారు వీరందరి చేతులలో కేంద్ర ప్రభుత్వ విధానాలు సాగుతున్నాయని మీ దృష్టికి తీసుకు రాదలచినాను,

11-10 a.m. వారి లాభాలు తగ్గించుకొనడానికి వారు తయారుగా లేరు. వారి లాభాలు పెరుగుతూ, వారి ప్రయోజనాలు పెరుగుతూ వున్నాయి. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లేకుండా ధరలు పడగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం చూస్తున్నాము. ఈ సంవత్సరం చూడబోతాము. మార్కెటులోకి పంట రాగానే ధరలు పడిపోతాయి. క్వింటాలు ధాన్యము రు. 75 లకు కూడ కొనేవారు లేరు. 5 ఎకరాల మాగాణి, 10 ఎకరాల మెట్ట వున్న రైతు శిస్తు కూడ చెల్లించలేని స్థితిలో వున్నాడు. రైతుల సమస్యలు, వ్యవసాయ కూలీల సమస్యలు వచ్చినపుడు మాట్లాడి మేము చెప్పిన వాటిని వ్యతిరేకిస్తారు. రైతుల సమస్యలను పరిష్కరించడానికి, గిట్టుబాటు ధరలను యిప్పించడానికి కేంద్రముతో దెబ్బలాడాలి. రాష్ట్రప్రభుత్వము అవసరమైన కార్పొరేషన్స్‌ని పెట్టాలి. రైతులకు గిట్టుబాటు ధరలు నిర్ణయించేటట్లు చేసి వారి ఆర్థిక విధానాన్ని అభివృద్ధి చేయడానికి యథోచితమైన చర్యలు తీసుకోవాలి. ఇది మా చేతులలో లేదు. ఇది కేంద్ర ప్రభుత్వ సమస్య అని చెప్పి దీని లోటుపాటులను పరిశీలించడానికి నిరాకరించే ప్రభుత్వాన్ని బాధ్యతాయుత మైన ప్రభుత్వమని చెప్పడానికి వీలులేదు. అనేక కార్యక్రమాలను చేయవచ్చు.

కాని మౌలిక మైనసమస్యలు పరిష్కరించడానికి ధైర్యముతో పనిచేయని ప్రభుత్వము ఎంతకాలము ప్రజలను ఆశలపైన బ్రతికిస్తారు? రైతుల సమస్యలు, వ్యవసాయ కూలీల సమస్యలు, కార్మికుల సమస్యలు, ఇళ్ళ స్థలాల సమస్య కాని, చేనేత కార్మికుల సమస్య కాని, గీత కార్మికుల సమస్య కాని ప్రత్యక్షముగానో పరోక్షముగానో రైతుల మీద ఆధారపడి వున్నారు. మార్కెట్ సౌకర్యాలు కావాలి. చేనేత కార్మికులకు సంబంధించి ఆ పరిశ్రమ స్థంభించిపోయింది. ఏ విధంగా పునర్నిర్మాణము చేయాలి ఏ విధంగా వారికి ఉద్యోగవసతి కల్పించాలి అనేది ఆలోచన చేస్తున్నారా అంటే చేనేత పరిశ్రమకు సంబంధించిన నాయకులు చెప్పిన దాన్ని బట్టి చూస్తే ఏమీ మార్పులేదని తెలుస్తున్నది. అంతకుముందు మంత్రిగారు వాగ్దానము చేసేవారు. పత్రికలలో వార్తలు వచ్చేవి. ఇప్పుడు ఆ వాగ్దానాలు లేవు. పత్రికలలో రావడము లేదు. ఇది ఎవరి ప్రభుత్వము, చేనేత కార్మికుల ప్రభుత్వమా అంటే కాదని వారు అంటున్నారు. సాక్షాత్తు ఇందిరాగాంధి వచ్చి సంపద తీసుకువచ్చి కనక వర్షము కురిపించి వారి యిళ్లు బంగారముతో నింపుతుందని అనుకున్నారో ఆ పత్రికలే వారికి, మాకు నాయకులు. ప్రజల అమాయకత్వాన్ని ఉపయోగించుకున్నారు కాని వారి కోర్కెలను విశ్వాసముతో పరిశీలించకపోవడము వల్ల ఎంతో బాధ పడుతున్నారు. ఆ ఇందిరాగాంధి ఎక్కడకు పోయింది. ఈ మెంబరుకు మేము ఓటు వేయలేదు. వీరు మా యింటికి రాలేదు. గెలిచి మాకు ఏదో చేస్తారనే నమ్మకము లేదు అని ప్రజలు అంటున్నారు. నేను ఏదో యిట్లా చెప్పి మన గౌరవ సభ్యులను అగౌరవ పరచాలనే ఉద్దేశ్యము లేదు. ప్రజాస్వామ్య మనస్తత్వాన్ని గూర్చి మనవిచేస్తున్నాను. ఆశలు రేకెత్తించి అయోమయం భూలోకానికి పడిపోయే పరిస్థితి తీసుకువస్తున్నారు. ఎందుకు ఈ మార్పు వచ్చింది? రాజకీయ సంరంభంలో సురక్షితముగా బయట పడ్డారు. పరిపాలనలో వున్నవారు బాధ్యతగా ఆలోచించకుండా అనవసరముగా ప్రజలను భ్రమలో పెట్టారు. వారి భ్రమలను తొలగించాలి. ఆ బాధ్యతను నిర్వర్తించే శక్తి ప్రభుత్వానికి లేదని స్పష్టముగా చెప్పకుండా ఆచరణలో అమలు చేస్తున్నారు. ఈ విషయము శాసనసభా మూలకముగా మరొకసారి రాష్ట్ర ప్రజల దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నము చేస్తున్నాను. ఈ ప్రభుత్వం వారి కోరికలను, వారి విశ్వాసాలను గౌరవించాలనే ధోరణిలో వుందా? అమలు చేసే శక్తి దీనికి లేదు. ప్రభుత్వానికి శక్తి వున్నదా అని చెప్పడానికి గత 6 మాసాల అనుభవము, 6 మాసాల కార్యక్రమము ఏమీ సాక్ష్యం యివ్వడం లేదు. నిర్దిష్టముగా లేదు. ఈ ప్రభుత్వం తిరోగమనములో నడుస్తున్నది. ప్రజాస్వామ్యాన్ని అమలు చేసే విధంగా కాకుండా లాంఛనప్రాయంగా నడిపిస్తూ మౌలిక సమస్యలను దాటవేస్తూ నడిపిస్తున్నారు. మౌలిక సమస్య ఒకటి వుంది. ఎంతవరకయితే ఈ రాష్ట్రానికి డబ్బులేదని అంటారో, వనరులు సంపాదించుకొనలేమో అంతవరకు ఏ సమస్యను పరిష్కారం చేసుకొనలేము. బలహీనవర్గాలకు ఇళ్లు కట్టాలన్నా, చేనేత పారిశ్రామికుల సమస్య పరిష్కారం కావాలన్నా, నిరుద్యోగ సమస్య పరిష్కరించడానికి పరిశ్రమలను అభివృద్ధి కావాలన్నా ఆర్థిక మంత్రిగారు ప్రతి సంవత్సరం ప్రవేశపెడుతున్నట్లు ఈ సంవత్సరం కూడ ప్రవేశ

పెట్టిన ట్రెడిషనల్ బడ్జెటు కాదు. లాంఛనప్రాయమైన ఈ బడ్జెటు ఏమీ సహాకరించదు. ఇంకొక 50 కోట్లు లోటు చూపించినా లోటే తప్ప సమస్యలకి పరిష్కారమార్గము చేయదు. ఇది మాంధాతల కాలమునాటి పద్ధతి యిది అని మంత్రిగారికి తెలుసు. బ్రిటిష్ పార్లమెంటులో చేస్తున్నట్లు యాన్యువల్ బడ్జెటు ప్రవేశపెట్టి పన్నులు వేసి ప్రజలకు భయము కల్పిస్తూ సంవత్సరానికి లెక్కలు చూసుకునే పద్ధతినే యిప్పటికి అనుసరిస్తున్నారు. స్వాతంత్ర్యము వచ్చిన 30 సంవత్సరాల తరువాత కూడ బూజుపట్టిన పాతకాలపు బడ్జెటు విధానాన్ని అనుసరించడం అనవసరము. పంచవర్ష ప్రణాళికలు వచ్చినపుడు దాని ప్రాధాన్యాన్ని గుర్తించినపుడు 5 సంవత్సరాలకొకసారి కేపిటల్ ఔట్‌లే, రెవెన్యూ ఔట్‌లే వేసుకుని ఏ విధంగా ఖర్చుపెట్టుకోవాలి అనేది ఒక చిన్న కాగితము మీద యివ్వవచ్చును. స్టాండింగ్ కమిటీలు పరిశీలన చేసుకోనవచ్చు. బడ్జెటు అంటూ పెద్ద తతంగము, 40 రోజులు చర్చలు చేసి, మా ఆందోళన చెప్పడము, ప్రభుత్వాన్ని విమర్శ చేయడానికి తప్ప ప్రజలకు న్యాయము చేయలేరు. ఈ పద్ధతికి స్వస్తి చెప్పాలి. ఈ పాత పద్ధతికి కాలదోషము పట్టింది. అందువల్ల దీనికి ప్రత్యేకమైన ఆలోచన చేయాలి. అది కేంద్ర రాష్ట్ర సంబంధాల విషయము. మనము ఫెడరల్ సిస్టమ్‌లో వున్నామనుకుంటున్నాము. ఈ సిస్టమ్ క్రింద కేంద్రము రాష్ట్రాల మధ్య అధికారాలను పంపకం చేశారు. రాజ్యాంగం 7 వ షెడ్యూలులో కేంద్రము అధికారాలు, రాష్ట్రాల అధికారాలు, కంకరెంట్ లిస్టు అని ఏర్పాటు చేసుకున్నాము 30 సంవత్సరాల పరిపాలన చూస్తే ఫెడరల్ సిస్టమ్‌ని ప్రక్కకు పెట్టి యూనిటరీ సిస్టమ్ పైకి వచ్చి కేంద్రము రాష్ట్రాలు ఒకే ముడిలోకి వచ్చినదని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. 60 కోట్లు జనాభా కల్గిన ఈ భారత దేశములో యూనిటరీ పద్ధతి ఉపయోగపడదు నిజమైన ఫెడరల్ సిస్టమ్ కావాలి. కొన్ని అధికారాలు కేంద్రమునకు, కొన్ని రాష్ట్రాలకు. కొన్ని కంకరెంట్ లిస్ట్‌లోను పెట్టుకొనడమే కాకుండా కొన్ని రెసిడ్యూయరీ పవర్స్ అని వదిలిపెట్టాము. మనకు పన్నులు వేసే అధికారమైనా ఉంటే దాన్ని ఉపయోగించుకుని కొంత ఆదాయం సంపాదించుకోడానికి వీలుండేది. రెసిడ్యుయరీ పవర్స్ కేంద్రానికి యిచ్చాము. కేంద్రము బలముగా వుంది. రక్షణ, అంతర్జాతీయ విధానం, దేశసమైక్యతను కాపాడేదానికి అధికారాలు కేంద్రానికి వుండవచ్చు దేశములో వున్న భిన్న జాతులను సమీకృతము చేసి భిన్నత్వములో ఏకత్వము సంపాదించి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడడానికి కేంద్రము బలముగా వుండాలి. దేశ విభజన ధోరణితో దేశము చెక్కముక్కలు చేయాలనే సిద్ధాంతాన్ని నేను వ్యతిరేకిస్తున్నాను. మా పార్టీ వ్యతిరేకిస్తున్నది. ఇప్పుడు సమస్య అది కాదు: కేంద్రము బలముగా వుంది అంటే రాష్ట్రాలు ఆర్థిక స్తోమత బలముగా వుండాలి. రాష్ట్రాలు బలముగా వుండడము అంటే అయా రాష్ట్రాలలో వున్న వనరులనుంచి ఆదాయాన్ని తీసుకునే శక్తి రావాలి. పెద్ద మునిసిపాలిటీకి చైర్మన్‌గా వున్నట్లు చెన్నారెడ్డిగారు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వున్నారు. స్వతంత్రమైన ఆర్థిక వనరులు కల్గి స్వనిర్ణయాధికారము చేసుకొనగల్గిన ప్రభుత్వముతో వున్న రాష్ట్రము అని చెప్పుకొన

డానికి వీలులేదు. అన్ని అధికారాలు కేంద్రములో వున్నాయి. గ్రాంట్లు కేంద్రము యిస్తుంది. డిస్‌క్రిషనరీ గ్రాంట్స్. 33,366 కోట్లు కేంద్రము యొక్క ఆదాయము అయితే 6 వ ఫైనాన్స్ కమీషన్ యిచ్చిన లెక్కల ప్రకారం చూసుకొంటే రాష్ట్రాలకు వచ్చినది. రు. 3,233 కోట్లు మాత్రమే. ఆంధ్ర రాష్ట్రం సంగతి చెప్పనక్కరలేదు. 800, 900 వుండవచ్చు. 1952 లో 11-20 a.m. కేంద్రం యొక్క మొత్తం వనరులలో 13 శాతం మాత్రమే రాష్ట్రాలకు వచ్చేది. ఈనాడు కేంద్రం యొక్క ఆదాయం నాలుగైదు రెట్లు పెరిగితే అందులో రాష్ట్రాలకు వచ్చేది మాత్రం 13 నుండి 20 పర్సెంటుకు మాత్రమే పెరిగింది. ఆదాయాలన్నీ మొత్తం కేంద్రానికి పూల్ అవుతున్నాయి. ఒక్క ఇన్‌కమ్‌టాక్స్‌లో మాత్రం మనకు వాటా వస్తున్నది. కాని సర్‌చార్జిలో ఒక్క నయాపైసా రావడం లేదు. ఈ సర్చార్జి హనమంతుని తోక మాదిరి పెరుగుతున్నది. ఒక్క ఇన్‌కమ్ టాక్స్‌కు సంబంధించి కాదు. అనేక టాక్సులు సంబంధించి కూడా రాష్ట్రాలకు తగిన వనరులు దొరకడం లేదు. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంతో సంప్రదించి కేంద్ర రాష్ట్రాల సంబంధాలను పునర్నివచనం చేసుకుని. తిరిగి నిర్మాణం చేసుకొని కేంద్రానికి వచ్చే వనరులలో రాష్ట్రాల వాటా 20 పర్సెంటు కాకుండా 70, 80 పర్సెంటు వరకూ వుండేట్లు చూడాలి. దానిలో 90 పర్సెంటు జనాభా ప్రకారం, పది పర్సెంటు వారు వేసిన ప్రకారం అయితే అభ్యంతరం లేదు. ఈ పద్ధతిలో డబ్బు మన రాష్ట్రానికి వస్తే అప్పుడే రాష్ట్రం ఆర్థికంగా స్వయం సంపూర్ణమైన స్వావలంబన పద్ధతిలో ముందుకు వెళ్లడానికి వీలవుతుంది. ప్రణాళిక అంటే కేవలం డబ్బు ఇవ్వడం. కాని ఇవేళ కేంద్రం యొక్క ఆర్థిక పట్టు ఎంతగా వుందంటే డబ్బు కేటాయించే కాదు, రాజ్యాంగంలో వున్న అధికారాల ద్వారానే కాదు, ప్రణాళికా పద్ధతి వచ్చిన తరువాత ఎవరికి ప్రాజెక్టు ఇవ్వాలి, ఎవరికి ఏ పరిశ్రమ ఇవ్వాలి అనేది కేంద్రమే నిర్ణయిస్తున్నది. మన రాష్ట్రాలలో వున్న సబ్జెక్టును లెక్కలోకి తీసుకోకుండా ఈ పని చేస్తే మీకు ఇస్తామని రాజకీయ వత్తిడి తెచ్చే పద్ధతిలో కేంద్రం డిస్‌క్రిషను గ్రాంటు ద్వారా రాష్ట్రాలను తమ చేతుల్లో పెట్టుకోవడం జరుగుతున్నది. ఈ పద్ధతి ఈ యుగానికి, ఈ అవసరాలకి, ఈ కాలానికి సరిపోదు. కనుక వెంటనే కేంద్ర రాష్ట్రాల సంబంధాలలో మౌలిక మార్పులు తీసుకువచ్చి రాష్ట్రాలకు అత్యధికమైన ఆర్థిక, ఎడ్మినిస్ట్రేటివ్ అధికారులను హస్తగతం చేస్తే తప్ప రాష్ట్రాలు అభివృద్ధి కావు. ఈ విషయాన్ని మనమందరం ఐక్యంగా కేంద్రానికి చెప్పాలి. ఇది వ్యక్తిగత అభిప్రాయంగా చెప్పడం కాదు. ఈ రాష్ట్రంలో అన్ని రాజకీయ పక్షాలు కూర్చుని, నిర్దిష్టమైన నినాదం తీసుకొని ఒక తీర్మానం పాస్ చేసి కేంద్రానికి పంపాలి. ఈ అఖిల భారతంలో మన అభిప్రాయాలతో ఏకీభవించే రాష్ట్రాలతో సమైక్యమై కేంద్ర రాష్ట్ర సంబంధాలను పునర్నిర్మించటానికి రాష్ట్ర ప్రజల సర్వతోముఖాభివృద్ధికి ఇది ప్రధానాంశమని గుర్తించి ఆ ప్రకారం ముందుకు పోవలసిన అవసరం వుందని నేను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, ఆఖరుకు ఒక విషయం మనవి చేసి సెలవు తీసుకుంటాను. ప్రభుత్వం గురించి ప్రభుత్వ విధానాల గురించి స్పష్టంగా మనవి చేశాను. ఏ చరిత్ర చూసినా, ఏ దేశంలో చూసినా ఏ ప్రభుత్వం అయినా నాలుగు కాలాల పాటు నడవటానికి కారణం ప్రజల మనస్సులో స్థావరాన్ని సంపాదించుకోనడమే. ప్రజల హృదయాలలో తమకు అనుకూలమైన విశ్వాసాన్ని పొందటం వల్లనే నాలుగు కాలాల పాటు నడిచాయి. ఈ ప్రభుత్వం కూడా ప్రజాస్వామ్యాన్ని అధారం చేసుకొని, ప్రజల మనస్సులలో అపారమైన అపరితమైన కోర్కెలను అర్థం చేసుకొని, గౌరవించి అధికారంలోకివచ్చింది కనుక ఈసందర్భంలో వారిపై వున్నగురు ఈ బాధ్యతను గుర్తించి ఆచరణలో సాహసోపేతమైన మౌలిక మార్పులు తీసుకురావలసివుందని మనవి చేస్తున్నాను. అది అసంభవమో, సంభవమో చెన్నారెడ్డిగార్కి తెలుసు, రాజారాం గార్కి తెలుసు, మనకు, తెలుసు. భూసంస్కరణలను అమలు జరిపే విధానంలో, దళిత వర్గాలకు, బలహీన వర్గాలకు ఇండ్లు నిర్మించే కార్యక్రమంలో. రైతులకు పన్నుల భారం తగించే విధానంలో, అయిదు ఎకరాల మాగాణి, పది ఎకరాల మెట్టగల వారిపై పన్నుల భారం లేకుండా చేసే విధానం పైన, రైతు పండించిన పంటకు గిట్టుబాటు అయిన ధర లభించేటట్లు చూడడంలో ప్రభుత్వం, రాష్ట్రంలో వున్న కార్పొరేషన్స్ పెట్టుబడులు పెట్టి, కేంద్రంలో పోరాడి వనరులు సాధించడంలో, ప్రపంచవ్యాప్తంగా ధనవంతులు, బలవంతుల దేశాల నుండి డబ్బు ఋణంగా అయినా సంపాదించి రాష్ట్రాభివృద్ధిని సాధించాలి. విద్యుచ్ఛక్తి నిర్మాణం చూసాము. ఇంత కాస్టు ఆఫ్ ప్రొడక్షన్, ఇంత కాస్ట్ ఆఫ్ జనరేషన్, మీ ఇంటికి వేవటానికి ఇంత ఖర్చు అయింది కాబట్టి నువ్వు ఇంత డబ్బు చెల్లించాలి అని రాజారాంగారు చెబితే ఆ లెక్కలు బాగానే వుంటాయి. కాని అది సాంఘిక న్యాయంకాదు. ఈ రాష్ట్రంలో వున్న బడుగుతనాన్ని దృష్టిలో పెట్టుకుంటే కాస్ట్ ఆఫ్ జనరేషన్, కాస్ట్ కన్‌స్ట్రక్షన్, కాస్టు ఆఫ్ ట్రాన్‌మిషన్ అని మొత్తం నెత్తిమీద రుద్దటం సరైనది కాదు. ఇది సోషలిజం కాదు. అందుకు ఆర్థిక వ్యవస్థను పునర్నిమించటానికి మౌలికమైన చర్యలు తీసుకోవాలి. అటువంటి కార్యక్రమాలకు నేను, నా పార్టీ కాదు. ప్రజాస్వామ్య వాదులంతా బలపరుస్తారు మనమందరం కలసి సమస్యలను పరిష్కరిద్దాము. మా సంఖ్యాబలం తక్కువ వున్నప్పటికీ రాజకీయ సిద్ధాంత బలంలో మాకున్న స్థానం అద్వితీయమైనది. పెట్టుబడిదారులకు అనుకూలంగా నడిచే పాలక వర్గాన్ని తొలగించి, కాని స్థానంలో కార్మికుల, కర్షకుల ఐక్యతతో కూడిన, పేద ప్రజల అవసరాలు తీర్చగల్గిన ప్రజాస్వామ్యపు ప్రభుత్వం నెలకొల్పేదాకా మరొకసారి మరొకసారి ఈ సంక్షోభాలు వస్తూనే వుంటాయి. పాలకవర్గాలు మరొకసారి మరొకసారి గాలు చేస్తే, ప్రజలను ప్రక్కదారి పట్టిస్తే అధికారాన్ని హస్తగతం చేసుకొనే మార్గాలు అనుసరిస్తుందని చెప్పకతప్పదని మనవి చేస్తూ ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను.

شری سلطان صلاح الدین اویسی :- جناب ڈپٹی اسپیکر صاحب ، جو بجٹ پیش کیا گیا ہے میں اس کے تعلق سے کچھ باتیں بیان کرنا چاہتا ہوں لیکن افسوس ہے کہ متعلقہ منسٹر ہی ہاوز میں موجود نہیں ہیں۔ بعض ایسے مسائل ہیں جنکو میں ان کے سامنے رکھنا چاہتا ہوں۔ غالباً ایسا معلوم ہوتا ہے کہ کونسل چونکہ ایرکنڈیشنڈ ہے اس لئے اکثر منسٹر وہیں چلے جاتے ہیں۔ اس لئے یا تو آپ اس ہاوز کو بھی ایرکنڈیشنڈ بنائے یا پھر کونسل سے ایرکنڈیشننگ پلانٹ نکال دیجئے تاکہ منسٹرس یہاں بیٹھ سکیں۔ فینانس منسٹر صاحب بجٹ تو پیش کردیئے مگر وہ اب یہاں پریشان حال بیٹھے ہوئے ہیں اورکوئی انکی مدد کرنیوالا نہیں۔ اگر دوسرے منسٹرس یہاں رہتے تو انکی ذمہ داری تقسیم ہوجاتی۔

میں اس بجٹ کے تعلق سے دو تین چیزیں کہنا چاہتا ہوں۔ بجٹ کے دیکھنے سے معلوم ہوتا ہیکہ آپ نے مختلف مدات کے تحت کافی رقومات رکھی ہیں۔ اگر اس سلسلہ میں تھوڑی وسیع النظری سے کام لیتے تو شہر حیدرآباد جو اب ایک اجڑتا ہوا شہر بنتا جارہا ہے اسکی بھی ترقی ہوتی۔ آپ اس بات سے واقف ہیں شہر حیدر آباد کی ترقی کیلئے ۱۰ کروڑ روپیہ کی رقم مختص کی گئی تھی لیکن اس کے منجملہ دو کروڑ روپیہ تو صرف لائٹ پر خرچ کردیئے گئے۔

جناب ڈپٹی اسپیکر صاحب بھی اس بات سے واقف ہیں۔ کارپوریشن میں اس تعلق سے ایک کمیٹی بھی بنی تھی اور اس پر بحث بھی ہوئی تھی کہ صرف لائٹ پر دو کروڑ روپیہ کا صرفہ کیوں کیا گیا۔ ایک عجیب و غریب قسم کی ذہنی عیاشی معلوم ہوتی ہے۔ ایک طرف تو سوشلزم کی باتیں کہی جاتی ہیں کمزور طبقات کے سدھار کی باتیں کیجاتی ہیں اور دوسری طرف راج بھون کے سامنے شاندار لائٹ لگانے پر لاکھوں روپیہ خرچ کئے جاتے ہیں۔ ایر پورٹ سے لیکر چار مینار تک لائٹ لگادی گئیں ہیں۔ ایک طرف تو اس طرح کی باتیں کہی جاتی ہیں لیکن دوسری طرف ہم بجٹ کے اعداد و شمار پر نظر ڈالتے ہیں تو معلوم ہوتا ہے کہ شہر حیدر آباد کی ترقی کے لئے کچھ بھی نہیں کیا گیا۔ ایک عجیب بات صحیح ہو یا غلط اخبارات میں پڑھنے میں آئی ہے کہ حکومت نظامس چیرٹیبل ٹرسٹ سے ۴ کروڑ روپیہ لے کر ہریجنوں کے لئے ایک ہاوزنگ کالونی تیار کریگی۔ میں پوچھنا چاہتا ہوں کہ کیا نظام نے چیارٹ ایبل ٹرسٹ ایسے ہی کاموں کے لئے قائم کیا تھا۔ یہ ٹرسٹ ایک مسلم حکمران نے مسلمانوں کی فلاح و بہبود کے لئے قائم کیا تھا نہ کہ ایسے کالونیز بنانے کے لئے۔ مسلمان تو ہوا کھاتے رہ گئے اور دوسرے اس سے فائدہ اٹھارہے ہیں۔ میں یہ پوچھنا چاہتا ہوں کہ کیا تروپتی کے ٹرسٹ سے بھی ۱۰ کروڑ روپیہ مسلمانوں کی فلاح و بہبود کے لئے دیئے جائینگے۔ کیا یہی آپ کا سیکولرازم ہے۔؟ غریب ہر مذہب میں ہوسکتے ہیں۔ میں ہری جنوں کی فلاح و بہبود کا ہر گز مخالف نہیں ہوں۔ لیکن اون

لوگوں کو بھی برابر فائدہ نہیں پہنچ رہا ہے۔ ایسا معلوم ہوتا ہے کہ مسز اندرا گاندھی کی پالیسی یہ ہے کہ ہریجنوں کو مراعات کا اعلان تو کیا جائے تاکہ وہ کانگریس آئی کی طرف آسکیں۔ لیکن عملاً کچھ نہ کیا جائے۔ اس طرح ہریجنوں کو اپنے ہی طرف مائل رکھا جائے۔ پہلے زمانے میں نوابوں کے پاس جو نوکر رہتے تھے وہ کسی صورت بھی نوکری چھوڑ کر دوسری جگہ نہیں جاتے تھے اوسکی وجہ یہ تھی کہ ان نوکروں کو کھانے کے ساتھ افیون بھی کھلائی جاتی تھی اس افیون کی وجہ سے وہ دوسری جگہ نہیں جانا چاہتے تھے۔ اوسی طرح کانگریس آئی کی حکومت بھی ہریجنوں کو اونکی فلاح و بہبود کی افیون کھلا کر اپنے ساتھ رکھنا چاہتی ہے۔ چناچہ مہاراشٹرا میں کیا ہوا سب جانتے ہیں۔ میں ایک چیز ایوان پر واضح کردینا چاہتا ہوں کہ غربت کا مذہب سے کوئی تعلق نہیں ہوتا۔ غربت ایک انفرادی معاملہ ہے۔ غریب ایک برہمن بھی ہو سکتا ہے ایک رکشہ‌راں بھی غریب ہو سکتا ہے۔ یہ ایک عجیب بات ہے لاکھوں آدمیوں کو روزگار نہیں ملتا جگجیون رام صاحب کے بیٹے کو نوکری مل سکتی ہے۔ آپ مذہب کے نام پر دوسرے غریبوں کو نظر انداز نہیں کر سکتے۔ یہ بھی کہنا غلط ہے جو انکم ٹیکس نہیں لیتا اوس کو مراعات دیجائیں یا ۱۶ سو روپیہ سے سے کم آمدنی جنکی ہے اون ہی کو مراعات دی جائیں۔ آپ جس راستہ پر چل رہے ہیں اوس سے کسی کو فائدہ نہیں ہو رہا ہے۔ آپ جانتے ہیں کہ پرسوں اسمبلی میں میں نے منسٹر صاحب سے کہا تھا جسطرح کرناٹک میں وہاں کے چیف منسٹر ارس صاحب نے مسلمانوں کو ملازمتوں میں (۱۰) فیصد کوٹا مقرر کیا ہے۔ اوسی طرح یہاں آندھرا پردیش میں بھی کوٹا کیوں مقرر نہیں کیا جاتا۔ آخر آپکی پارٹی کرناٹک میں الگ پالیسی اختیار کرتی ہے اور آندھرا پردیش میں الگ پالیسی اختیار کرتی ہے۔ یہاں تو ایسا معلوم ہوتا ہے کہ ہر قسم کا کوٹا ختم ہو گیا۔ یہاں ملازمتوں میں (۳) فیصد بھی مسلمان نظر نہیں آتے۔ اس کا نتیجہ یہ ہو رہا ہے کہ یہاں ایک قسم کا اضطراب اور ایک قسم کی بےچینی پیدا ہو رہی ہے۔ اس لئے میں یہ کہوں گا کہ ہر بھی مسلمانوں کو مراعات دیئے جائیں اور مسلمانوں کے ساتھ انصاف کیا جائے تو میں سمجھتا ہوں کہ یہ جو بےچینی پھیلی ہوئی ہے وہ خود بخود دور ہو جائیگی۔

دوسری عجیب و غریب چیز لا اینڈ آرڈر کا مسلہ ہے۔ ہم نے بچپن میں ایک کہانی سنی تھی کہ کوئی وزیر کسی جنگل کو گیا وہاں اس نے ایک باغ سے انار توڑ کر کھایا اوس میں کافی رس تھا وزیر نے مالک باغ سے کہا تمھارے اناروں میں بہت رس ہے اس لئے اس پر ٹیکس لگانا چاہئے۔ یہ کہکر اوس نے دوسرا انار کھایا لیکن اب کی بار اوس انار میں تھوڑا سا رس نکلا وزیر نے وجہ پوچھی تو مالک باغ نے کہا کہ یہ آپ کی نیت کی خرابی کی وجہ ہے

هم روزآنہ اخبارات میں پڑھتے ہیں کہ فلاں مقام پر زنا بالجبر ہوا - فلاں مقام پر لڑائی ہوئی - یہ روزآنہ ہمارے مشاہدہ میں آ رہا ہے یہ غالباً منسٹروں کی جیسی نیت اوس کا اثر عوام پر بھی پڑرہا ہے۔ برسوں کا واقعہ ہے بودھن میں بھی اُمہ ایسا ہی ہوا۔ جہاں بھی اس قسم کے واقعات ہوں ہمیں بلا لحاظ مذہب و ملت اس کی مذمت کرنی چاہئیے - لیکن مذہب کی بنیاد پر کسی واقعہ کو دیکھ کر جھگڑے کرنا مناسب نہیں - کچھ دن پہلے شہر حیدرآباد میں بھی ایک افسوسناک واقعہ پیش آیا تمام پارٹیوں نے اس کی مذمت کی - بودھن میں کیا ہوا نہیں ہوا میں اس وقت ان تفصیلات میں جانا نہیں چاہتا۔ سنا گیا کہ ایک ۱۳ سالہ لڑکے نے یہ حرکت کی ہے۔ معلوم ہوتا ہے اس ایٹمک دور میں اوس نے ایٹمک کشتہ کھا لیا ہو۔ اس واقعہ کے بعد اوس کو فرقہ وارانہ رنگ دے دیا گیا اور خود کانگریس آئی کے ایک ممبر مسٹر غلام صمدانی کے مکان پر بھی حملہ کیا گیا اور مکان کو لوٹ لیا گیا اس کے علاوہ دوسرے مسلمانوں کے مکانات کو بھی لوٹ لیا گیا - میں سمجھتا ہوں کہ ہوم منسٹر صاحب تو وہاں نہیں گئے البتہ راجہ رام صاحب گئے تھے - جہاں بھی ایسے واقعات ہوں ہم سب کو اوس کی مذمت کرنی چاہئیے لیکن اس کو مذہبی بنیاد بنانا غلط ہے -

مسلم وقف بورڈ کے تعلق سے میں یہ کہونگا کہ ( افسوس ہے کہ متعلقہ منسٹر صاحب موجود نہیں ہیں وہ چلے گئے ہیں ) خود چیف منسٹر صاحب نے مسلم وقف بورڈ کے ارکان کی میٹنگ بلائی وہاں پر جو فیصلے کئے گئے اس کی روئداد کا رجسٹر ہی مسلم وقف بورڈ کے دفتر میں نہیں رکھا جاتا - اخراجات کا بھی کسی رجسٹر میں اندراج نہیں کیا جاتا - وہاں ہر ایک قسم کی دھاندلی چل رہی ہے۔ میں سمجھتا ہوں کہ ہمارے منسٹروں کے تعلق سے ایک ضابطہ اخلاق مرتب کرنا چاہئیے۔ ہائی کورٹ میں ایک مقدمہ چل رہا تھا اوسکا ایک اسٹے برخواست کروادیا گیا - پھر دو مہینے کے بعد اوس کے مخالف کے حق میں فیصلہ ہو جاتا ہے۔ یہ کس قسم کے کاروبار چل رہے ہیں میری سمجھ میں نہیں آرہا ہے اس لئے میں چاہتا ہوں کہ منسٹروں کے لئے ایک ضابطہ اخلاق بنانا چاہئیے۔ میری سمجھ میں نہیں آتا کہ ان لوگوں کا معیار اتنا کیوں گر گیا ہے۔ جیسا کہ ایک صاحب نے کہا کہ بعض منسٹرس پارکس میں رہتے ہیں۔ آپ زو میں جائیے ایک روپیہ کا ٹکٹ لے کر دیکھئیے وہاں آپ کو کوئی جانور بھی دیکھنے کو ملینگے اور منسٹرس بھی دیکھنے کو ملینگے - ان باتوں کی اصلاح ہونا ضروری ہے۔ میں چاہوں گا کہ ان امور پر غور کیا جائے اور حیدرآباد میں جو خراب ماحول پیدا ہو رہا ہے اس کو روکا جائے۔

శ్రీ ఎమ్. నారాయణరావు (పర్చూర్) :— అధ్యక్షా, గౌరవనీయులైన ఆర్థికశాఖా మాత్యులు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటును బలపరుస్తూ కొన్ని విషయాలు మీ ద్వారా సభ దృష్టికి తీసుకొని రాదలచుకున్నాను. ముఖ్యంగా ఈ బడ్జెటులో వెనుకబడిన కులాల వారికి మనకున్నటువంటి ఆర్థిక వనరులనుబట్టి ఎక్కువ భాగం కేటాయించినందుకు వారికి అభివందనములు తెలియజేస్తున్నాను. ఎప్పటినుంచో చెబుతున్న వృద్ధులకు, అవిటివారికి. పనులు చేయలేని వారికి కూడా బడ్జెటులో కొంత అవకాశం కలుగజేసినందుకు ప్రత్యేకంగా వారికి అభినందనలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, నేను మొట్ట మొదటగా మురుగు నీటి సమస్య గురించి తెలియజేస్తాను. 600 కోట్ల రూపాయల ఖర్చు పెట్టి నాగార్జునసాగర్ ప్రాజక్టు నిర్మించినప్పటికీ మురుగు పోవడానికి వీలులేని పరిస్థితులు తయారైనాయి.
11-40 a.m. నాగార్జునసాగర్ ప్రాజక్టు నిర్మాణం ఎప్పుడైతే మొదలు పెట్టారో అప్పుడే మురుగు పోవడానికి కూడా అవకాశం కలుగజేయవలసి ఉంది. అట్లాగ చేయనందువల్ల రైతులు పంటలు ఎట్లాగ పండిస్తున్నారో ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తాను. ప్రకాశం జిల్లాలో చీరాల తాలూకా, గుంటూరు జిల్లాలో బాపట్ల తాలూకా ఉన్నాయి. అవి సముద్రానికి దగ్గరలో ఉన్నాయి. నాగార్జునసాగర్ మురుగునీరు అంతా అక్కడికి వస్తుంది. మాకు నల్లమడ అనే ఒక వాగు ఉంది. ఫక్తూరు, ఆలేరు, అత్తేరు, నల్లమడ అనే 4 వాగులు ఉన్నాయి. ఆ రెండు తాలూకాలలో ఆ నాలుగు వాగులు వాణిజ్యపంటలు కాని ఆహార పంటలు కాని పండడానికి వీలులేకుండా చేస్తున్నాయి. అ పరిస్థితులను గురించి మేము అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చాము. ఈ వాగులు బాగుచేసి కృష్ణ కాలువ మీద అండర్ టన్నెల్సు కట్టించి సౌకర్యాలు కలుగజేయాలని ప్రభుత్వం దృష్టికి అనేకసార్లు తీసుకొని రావడం జరిగింది.. ఆ సందర్భంలో శ్రీ ఎడ్లపాటి వెంకటరావుగారు, ఓబులరెడ్డిగారు ఇనస్పెక్షనుకు వచ్చి చూసి వెళ్లారు. అన్ని వాగులు బాగుచేయడానికి, అండర్ టెన్నెల్స్ కట్టడానికి, నల్లమడ డ్రెయినేజికి —అన్నింటికి 5 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అన్నారు. ఆ 5 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టానికి వెనుకాడితే ఆ రెండు తాలూకాలలో ఉన్న రెండు లక్షల ఎకరాల మాగాణీ ఒక లక్ష ఎకరాల కమర్షియల్ పంటలు పోతున్నాయి. వీటివల్ల రైతుల పూరిపాకలు ప్రమాదానికి గురి అవుతున్నాయి. చీరాల నుంచి చిలకలూరిపేట, సాగర్, గుంటూరు, ఇంకొల్లు ప్రయాణం చేసే రూటులో కారంచేడు అనే గ్రామం ఉంది. అ గ్రామం దగ్గర ఉన్న బ్రిడ్జి మొన్నటి వరదలకు పోయింది. దానిని వెంటనే పూర్తి చేయించాలని మనవి చేస్తున్నాను. గ్రామాలలోని రైతులు బాగుపడాలంటే రోడ్లు అవసరం. రోడ్లు లేకపోతే రైతులకు ఇబ్బంది కలిగేదీ మనవిచేస్తాను. గుంటూరుకు ఫక్తూరుకు ఉన్న మధ్య దూరం 26 మైళ్లు. అక్కడినుంచి ఒక యూరియా బస్తా కాని అమోనియా బస్తా కాని తెస్తే దానికి ఛార్జి ఒక రూపాయి అవుతుంది. అది అక్కడికి మూడు మైళ్ల దూరంలో ఉన్నటువంటి గ్రామానికి తీసుకొని వెళ్లాలంటే 10రూపాయలు అవుతుంది. తను పండించిన వస్తువు మార్కెటుకు తీసుకొని వెళ్ళాలన్నా అంతే రేటు చెల్లించవలసి వస్తున్నది. ఒక ప్రక్క గ్రామాలు ఆర్థింగా బాగుపడాలని

మనం చెబుతున్నాము. కాని ఇంతవరకు సౌకర్యాలు కలుగజేయలేదు. ఈ బడ్జెటులో బోర్డుకు చాలా తక్కువ డబ్బు కేటాయించారు. కాబట్టి ఈ కేటాయింపును ఎక్కువ చేసి తద్వారా రైతుల ఆర్థికవనరులు పెంచేదానికి ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను.

చీరాల తాలూకాను ఫార్వార్డు తాలూకాయని ప్రభుత్వంవారు చెప్పారు. అది చాలా అన్యాయం. చీరాల తాలూకా ఎటు చూసినా వెనుకబడిన ప్రాంతమే. నాగార్జునసాగర్ కు టెయిలెండులో ఉంది. కృష్ణా కెనాలుకు లో లెవెల్‌లో ఉంది. మురుగుతో అన్ని పంటలు పోతున్నాయి. ఈ తాలూకాలో సాలీలు. చేపలు పట్టేవారు ఎక్కువమంది ఉన్నారు. ఇటువంటి తాలూకాను ఫార్వార్డు తాలూకా అని అంటే 6 సూత్రాల పథకంవల్ల వచ్చే లాభం లేకుండా పోయింది. కాబట్టి మా తాలూకాను వెనుకబడిన తాలూకాగా డిక్లేర్ చేయాలని ప్రభుత్వాని కోరుతున్నాను.

చీరాల, అద్దంకి తాలూకాలలో నాగార్జునసాగరు 10, 11 బ్లాకులు ఉన్నాయి. మనకు స్వాతంత్ర్యం వచ్చి 30 సంవత్సరాలు అయింది. ఈనాటికీ అక్కడ 100 గ్రామాలలో మంచినీళ్లు ఇవ్వలేని పరిస్థితులున్నాయి. నాగార్జున సాగరు ద్వారా ఆ గ్రామాలకు మంచినీరు ఇవ్వవచ్చు. మంత్రులు ఇమ్మని చెబుతున్నప్పటికీ అక్కడి ఆఫీసర్సు దానిని అమలు చేయడానికి వ్యతిరేకిస్తున్నారు. ఇంతవరకు అమలు జరుగలేదు. 100 గ్రామాలకు మంచినీరు లేదు. నేను పర్చూరు సమితి ప్రెసిడెంటుగా, బాపట్ల సమితి ప్రెసిడెంటుగా ఉండి 1965-69 లో రిగ్గులుతీసుకొనివెళ్ళి 400అడుగులలోతువరకు వెళ్ళితేమంచినీరురాలేదు. కనీసం ఉప్పు నీరు అయినా రాలేదు. అటువంటి గ్రామాలకున్నమంచినీరు ఇవ్వలేకపోవడమనేది చాలా విచారకరమైన విషయం. ప్రతి సంవత్సరం మే నెల నుంచి ఆగస్టు వరకు రైతులు, కూలీలు 10 మైళ్ళ దూరం వెళ్ళి మంచినీరు తెచ్చుకోవలసిన అవసరం ఏర్పడుతున్నది. కనుక ప్రభుత్వం వెంటనే ఆ 100 గ్రామాలకు మంచినీటి సౌకర్యం కలుగజేయాలని కోరుతున్నాను.

సోషల్ వెల్ఫేరు స్కీమ్సు అని, ఉమెన్ వెల్ఫేరు స్కీమ్సు అని ప్రతి సమితిలో రెండు నుంచి నాలుగు స్కూళ్ళు వరకు ఉన్నాయి. అందులో ఆయాలు ఉన్నారు. వారికి 25 రూపాయల జీతం ఇస్తున్నారు. ఏ కూలీకి అయినా రోజుకు 5 రూపాయల నుంచి 7 రూపాయల వరకు కూలి ఇవ్వాలని మన ప్రభుత్వం వారే రూల్సు పాస్ చేసారు. వారు ఫుల్ టైం వర్కర్సు. ఇనస్పెక్టర్లు, హెడ్ మాష్టరుగార్లు కూడా వారిని తీసుకొని వెళ్ళి రాత్రిపూట పని చేయించుకుంటారు. వారికి 25 రూపాయలు జీతం ఇస్తున్నారు. అది 1965 నాటి జి. ఓ. ఆ జి.ఓ.ను రద్దుచేయాలి. ఉమెన్ వెల్ఫేరు మినిష్టరుగారికి నేను వ్రాయడం జరిగింది. వారికి 25 రూపాయలు కాకుండా 107 రూపాయలు బి.డి.ఓ. లు ఇచ్చి ఉన్నారు. ఆ 107 రూపాయలు ఇప్పించాలని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, చీరాల తాలూకాలో ఎలక్ట్రిసిటీ ఎక్కువ గ్రామాలకు ఇచ్చారు. మొదట్లో ఎంతమంది సిబ్బంది ఉన్నారో ఇప్పుడూ అంతేమంది ఉన్నారు. అప్పుడు లైన్‌మెన్, బిల్లు కలెక్టర్సు ఎంతమంది ఉండేవారో ఇప్పుడూ అంతేమంది ఉన్నారు. ఈవేళ 40 గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఉంది. ఒక్కొక్క గ్రామం నుంచి ఇంకొక గ్రామానికి 10 మైళ్ళు 15 మైళ్ళు వరకు దూరం ఉంది. ఎక్కడైనా ఒక గ్రామంలో విద్యుచ్ఛక్తి పోతే 10, 15 మైళ్ళ వరకు లైన్‌మాన్ పోవలసి వస్తున్నది. ఇతను పోయే వరకు అక్కడ విద్యుచ్ఛక్తి ఉండడం లేదు. సిబ్బంది లేకపోవడంవల్ల విద్యుచ్ఛక్తి ఉండి కూడా నిరుపయోగంగా ఉంది. వారు మినిమం ఛార్జి చెల్లించక తప్పడం లేదు. ఇది ప్రభుత్వానికి అప్రతిష్టాకరమైన విషయం కనుక వెంటనే తగు సిబ్బందిని వేసి గ్రామాలకు సక్రమంగా విద్యుచ్ఛక్తి సరఫరా అయ్యేట్లు చూడాలని మనవి చేస్తున్నాను.

మన ప్రభుత్వం ఇండస్ట్రీస్‌ను డెవలప్ చేయడానికి ముందుకు వస్తున్నదని చెబుతున్నారు. మన ఆఫీసర్సు ఇండస్ట్రియలిస్టులను ఎంతో అన్యాయం చేస్తున్నటు వంటి ఘటనలు ఉన్నాయి. షక్తూరులో 12 మంది అనెంప్లాయిడు గ్రాడ్యుయేట్సు ఒక ఇండస్ట్రీ పెట్టారు. ఫైనాన్సు కార్పొరేషన 6 లక్షల రూపాయలు ఇచ్చింది. 12 లక్షల రూపాయలు వారు పెట్టుబడి పెట్టుకొని దాదాపు 20 లక్షల రూపాయలతో ఒక ఇండస్ట్రీ పెట్టారు. ఒక స్కీము పెట్టారు నాగులపాలెంలో. దీనిలో ఆయిల్ మిల్లుకి మినిమమ్ చార్జెస్ క్రింద నెలకు 10 వేలు వసూలు చేస్తున్నారు. మొన్న నవంబరులో కూడాను గాలి వానకు కంప్లీటుగా పోతే వారు గవర్నమెంటువారికి రెక్వెస్టు చేస్తే అయ్యా మాకు ఇట్లు గాలి వానకు పోయింది. గవర్నమెంటువారు మా బిల్డింగ్సు కట్టుకోడానికి డబ్బు కూడా ఇచ్చారు. మీరు మినిమమ్ చార్జెస్ తీసివేయండి అని అడిగితే తీసివేయడం లేదు. అటువంటి పరిస్థితిలో అన్-ఎంప్లాయిడ్ గ్రాడ్యుయేట్సు ఐనివ్వండి లేకపోతే మరి ఏదైనా వ్యాపారం చేద్దామని అభిప్రాయం కలవాడు ముందుకి ఎట్లా వస్తాడు అని అడుగుతున్నాను. ఈ ఇండస్ట్రీలోనే మనం ఈ చిన్న వారు. ఉద్యోగాలు లేకుండా వ్యాపారం చేసే అభివృద్ధి పొందుతాము అనే కాంక్షతో వారు వస్తే ఆఫీసర్లు కనీసం అయ్యా మీరు సంవత్సరమల్లా కట్టవలసిన అవసరం లేదు మీరు నాలుగు నెలలో మూడు నెలలో మీ వ్యాపారం ఉన్నంత కాలం కట్టుకోమని చెప్పవలసిన అవసరం వారికి ఉంది. మద్రాసు అనుభవముతో చూస్తే ఇక్కడ చాలా అన్యాయముగా ఆఫీసర్లు వ్యవహరిస్తునారు. అటువంటి వారు ఎవరైనా ఇండస్ట్రీలు పెట్టుకొని చేసుకునే వారికి కరెంటుగాని మరి ఏదైనా, తప్పకుండా తగ్గించి వారికి న్యాయం కలుగజేయాలి. లేకపోతే ప్రభుత్వం ఇచ్చిన ఆరు లక్షలుగాని వారు పెట్టిన 20 లక్షలుగాని 20 సంవత్సరాలలోపున కరెంటు బిల్లుకే సరిపోతుంది. వారు ఆస్తులు కూడా మిగలవు. వారు ఆత్మహత్య చేసుకోవలసిందే గాని బ్రతకడానికి వీలు లేదు. అందువల్ల నేను కరెంటు మినిష్టరు గారికి మనవి చేసేది ఏమిటంటే మినిమమ్ చార్జెస్ కట్టనక్కరలేదని తెలియకుండా ఉన్న అటువంటి పేద విద్యార్థులకు వారు పనిచేస్తున్నంత కాలమే మినిమమ్ చార్జెస్ వసూలు చేసి మిగతా సమయంలో వారికి ఎగ్జమ్షన్ కల్పించాలని మనవి

చేస్తున్నాను. అట్లాగే రైతులకు పాస్ పుస్తకాలు ఇప్పిస్తామని దాదాపు అనేక సంవత్సరాల నుంచి ప్రభుత్వం చెబుతూ ఉంది. ఇంత వరకు రైతుకి పాస్ పుస్తకాలు ఇవ్వడం లేదు. అవి ఇవ్వకపోయినందువల్ల జరుగుతున్న అన్యాయాలు మీ దృష్టికి తీసుకు వస్తాను. రైతుకి పాస్ పుస్తకాలు ఇవ్వనందువల్ల ప్రతి రోజు కరణంగారితో తగవు అటు రెవెన్యూ ఆఫీసర్లతో తగవు. ఇట్లాంటి పరిస్థితిలో రైతు బాగుపడాలి అంటే చిన్న రైతుగాని పెద్ద రైతుగాని, పాస్ పుస్తకాలు ఇచ్చినట్లయితే ఏ బ్యాంకు అయినా కమర్షియల్ బ్యాంకుగాని కోపరేటివ్ బ్యాంకు గాని ఎక్కడికైనా వెళ్ళి తెచ్చుకోడానికి అవకాశం ఉంటుంది. అందుచేత వెంటనే పాస్ పుస్తకాలు ఇప్పించాలని మనవి చేస్తున్నాను. మన ప్రభుత్వము వారు పోయిన సారి గాలి వానకు దెబ్బ తిన్న అన్ని తాలూకాలకు కమర్షియల్ బ్యాంకునుంచి అప్పులు ఇప్పించి సంవత్సరంలో కట్టవలసిన బాకీకి మూడు సంవత్సరాలు వాయిదా వేయించారు. చాల సంతోషము. అయితే అక్కడ బ్యాంకు వారు ఏమి చెబుతున్నారు అంటే ఎరువే ఇస్తాము డబ్బు ఇవ్వము అంటున్నారు. ఇది చాలా అన్యాయం. నేను లోగడ కూడా మనవి చేశాను. దయ ఉంచి ఫైనాన్సు మినిష్టరుగారు కూడా జోక్యము చేసుకోవాలని కోరుతున్నాను. లేకపోతే ఇక రాబోయే రోజులలో అసలు పండించడానికి అవకాశం లేదని మనవి చేస్తున్నాను. ఎందుకంటే మంచి విత్తనాలు కొనుక్కోవాలి. 200 రూపాయలు ఖరీదు. మరి పెస్టిసైడ్స్ కొనుక్కోవాలి అంటే 500 రూపాయలు ఖరీదు, మరి మెన్ వర్కు, మనిషి పని చేయాలి అంటే ఇంకొక 500 రూపాయలు ఖరీదు అవుద్ది. 800 రూపాయలు ఖర్చు ఇక్కడ ఉంది. వారు ఇచ్చేవి వెయ్యి 11-50 a.m.
రూపాయలు. వెయ్యి రూపాయలకు ఎరువే ఇస్తే, ఎరువు వేస్తేనే పంట పండుతుందా? కాబట్టి ఇవి అన్నీ చేయడానికి డబ్బు బ్యాంకుల ద్వారా ఇప్పించాలని మనవి చేస్తున్నాను. ఇప్పుడు మనం రిజిస్ట్రేషన్ ఫీజు తీసివేశాము. చాల సంతోషం. తీసివేసినందుకు గవర్నమెంటువారిని రైతులతరపున అభినందిస్తున్నాను. అయితే ఈ వేళ ఇంకో ప్రమాదం వచ్చింది. డబ్బు ఎక్కువ ప్రభుత్వానికి రావడానికి గాను రిజిస్ట్రేషను చేసినప్పుడు మార్కెట్ రేటు 10 వేల నుంచి 20 వేల దాకా నిర్ణయించారు. భూమి మార్కెట్ విలువ. ఈ వేళ మీరు రిజిస్ట్రేషను ఫీజు ఎప్పుడైతే తీసివేశారో ఇప్పుడు మన రైతు కమర్షియల్ బ్యాంకు దగ్గరికి వెడితే నీకు మూడు ఎకరాలు ఆస్తి ఉంటే 30 వేలు ఆస్తి ఉంది క్లియరెన్సు సర్టిఫికెట్టు తీసుకురమ్మని అంటున్నారు. గ్రామాలలో ఉండే వారు జిల్లా హెడ్ క్వార్టర్స్‌కి పోయి క్లియరెన్సు సర్టిఫికేటు తీసుకురావాలి అంటే ఒక్కొక్క సర్టిఫికేటుకి 500 రూపాయలు అడుగుతున్నారు. మీరు స్టాంపు డ్యూటీ రద్దు చేస్తే, అసలు దానికి అయ్యే ఖర్చు 400 రూపాయలే. ఇప్పుడు దీని ఖర్చు 500 రూపాయలు పెట్టవలసి వస్తోంది రైతుకి. రాష్ట్ర గవర్నమెంటు వారిని అడిగితే మాకు ఏమీ అధికారం లేదు. రిజిస్ట్రేషన్ ఫీజు తగ్గించాలి అంటే అది సెంట్రల్ గవర్నమెంటు అని చెబుతున్నారు. మన మిత్రులు, పెద్దలు అందరూ కూడా ఉన్నారు. వెంకయ్యనాయుడుగారు వారు ఉన్నారు. అవసరమైతే సెంట్రల్ గవర్నమెంటు దృష్టికి అయినా రాష్ట్ర గవర్నమెంటువారు రికమెండు చేసి మూడు ఎకరాలకు

అధ్యక్షా, చీరాల తాలూకాలో ఎలక్ట్రిసిటీ ఎక్కువ గ్రామాలకు ఇచ్చారు. మొదట్లో ఎంతమంది సిబ్బంది ఉన్నారో ఇప్పుడూ అంతేమంది ఉన్నారు. అప్పుడు లైన్‌మెన్, బిల్లు కలెక్టర్సు ఎంతమంది ఉండేవారో ఇప్పుడూ అంతేమంది ఉన్నారు. ఈవేళ 40 గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఉంది. ఒక్కొక్క గ్రామం నుంచి ఇంకొక గ్రామానికి 10 మైళ్ళు 15 మైళ్ళు వరకు దూరం ఉంది. ఎక్కడైనా ఒక గ్రామంలో విద్యుచ్ఛక్తి పోతే 10, 15 మైళ్ళ వరకు లైన్‌మాన్ పోవలసి వస్తున్నది. ఇతను పోయే వరకు అక్కడ విద్యుచ్ఛక్తి ఉండడం లేదు. సిబ్బంది లేకపోవడంవల్ల విద్యుచ్ఛక్తి ఉండి కూడా నిరుపయోగంగా ఉంది. వారు మినిమం ఛార్జి చెల్లించక తప్పడం లేదు. ఇది ప్రభుత్వానికి అప్రతిష్టాకరమైన విషయం కనుక వెంటనే తగు సిబ్బందిని వేసి గ్రామాలకు సక్రమంగా విద్యుచ్ఛక్తి సరఫరా అయ్యేట్లు చూడాలని మనవి చేస్తున్నాను.

మన ప్రభుత్వం ఇండస్ట్రీస్‌ను డెవలప్ చేయడానికి ముందుకు వస్తున్నదని చెబుతున్నారు. మన ఆఫీసర్సు ఇండస్ట్రియలిస్టును ఎంతో అన్యాయం చేస్తున్నటు వంటి ఘటనలు ఉన్నాయి. ఫర్తూరులో 12 మంది అనెంప్లాయిడు గ్రాడ్యుయేట్సు ఒక ఇండస్ట్రి పెట్టారు. ఫైనాన్సు కార్పొరేషను 6 లక్షల రూపాయలు ఇచ్చింది. 12 లక్షల రూపాయలు వారు పెట్టుబడి పెట్టుకొని దాదాపు 20 లక్షల రూపాయలతో ఒక ఇండస్ట్రి పెట్టారు. ఒక స్కీము పెట్టారు నాగులపాలెంలో. దీనిలో ఆయిల్‌మిల్లుకి మినిమమ్ చార్జస్ క్రింద నెలకు 10 వేలు వసూలు చేస్తున్నారు. మొన్న నవంబరులో కూడాను గాలి వానకు కంప్లీటుగా పోతే వారు గవర్నమెంటువారికి రిక్వెస్టు చేస్తే అయ్యా మాకు ఇట్లు గాలి వానకు పోయింది. గవర్నమెంటువారు మా బిల్డింగ్సు కట్టుకోడానికి డబ్బు కూడా ఇచ్చారు. మీరు మినిమమ్ చార్జెస్ తీసివేయండి అని అడిగితే తీసివేయడం లేదు. అటువంటి పరిస్థితిలో అన్-ఎంప్లాయిడ్ గ్రాడ్యుయేట్స్ కానివ్వండి లేకపోతే మరి ఏదైనా వ్యాపారం చేద్దామని అభిప్రాయం కలవాడు ముందుకి ఎట్లా వస్తాడు అని అడుగుతున్నాను. ఈ ఇండస్ట్రిలోనే మనం ఈ చిన్న వారు. ఉద్యోగాలు లేకుండా వ్యాపారం చేసే అభివృద్ధి పొందుతాము అనే కాంక్షతో వారు వస్తే ఆఫీసర్లు కనీసం అయ్యా మీరు సంవత్సరమల్లా కట్టవలసిన అవసరం లేదు మీరు నాలుగు నెలలో మూడు నెలలో మీ వ్యాపారం ఉన్నంత కాలం కట్టుకోమని చెప్పవలసిన అవసరం వారికి ఉంది. మద్రాసు అనుభవముతో చూస్తే ఇక్కడ చాలా అన్యాయముగా ఆఫీసర్లు వ్యవహరిస్తునారు. అటువంటి వారు ఎవరైనా ఇండస్ట్రీలు పెట్టుకొని చేసుకునే వారికి కరెంటుగాని మరి ఏదైనా, తప్పకుండా తగ్గించి వారికి న్యాయం కలుగ జేయాలి. లేకపోతే ప్రభుత్వం ఇచ్చిన ఆరు లక్షలుగాని వారు పెట్టిన 20 లక్షలుగాని 20 సంవత్సరాలలోపున కరెంటు బిల్లుకే సరిపోతుంది. వారు అస్తులు కూడా మిగలవు. వారు ఆత్మహత్య చేసుకోవలసిందే గాని బ్రతకడానికి వీలు లేదు. అందువల్ల నేను కరెంటు మినిష్టరు గారికి మనవి చేసేది ఏమిటంటే మినిమమ్ చార్జెస్ కట్టనక్కరలేదని తెలియకుండా ఉన్న అటువంటి పేద విద్యార్థులకు వారు పనిచేస్తున్నంత కాలమే మినిమమ్ చార్జెస్ వసూలు చేసి మిగతా టైములో వారికి పర్మిషన్ కల్పించాలని మనవి

చేస్తున్నాను. అట్లాగే రైతులకు పాస్ పుస్తకాలు ఇప్పిస్తామని దాదాపు అనేక సంవత్సరాల నుంచి ప్రభుత్వం చెబుతూ ఉంది. ఇంత వరకు రైతుకి పాస్ పుస్తకాలు ఇవ్వడం లేదు. అవి ఇవ్వకపోయినందువల్ల జరుగుతున్న అన్యాయాలు మీ దృష్టికి తీసుకు వస్తాను. రైతుకి పాస్ పుస్తకాలు ఇవ్వనందువల్ల ప్రతి రోజు కరణంగారితో తగవు అటు రెవెన్యూ ఆఫీసర్లతో తగవు. ఇట్లాంటి పరిస్థితిలో రైతు బాగుపడాలి అంటే చిన్న రైతుగాని పెద్ద రైతుగాని, పాస్ పుస్తకాలు ఇచ్చినట్లయితే ఏ బ్యాంకు అయినా కమర్షియల్ బ్యాంకుగాని కోపరేటివ్ బ్యాంకు గాని ఎక్కడికైనా వెళ్ళి తెచ్చుకోడానికి అవకాశం ఉంటుంది. అందుచేత వెంటనే పాస్ పుస్తకాలు ఇప్పించాలని మనవి చేస్తున్నాను. మన ప్రభుత్వము వారు పోయిన సారే గాలి వానకు దెబ్బ తిన్న అన్ని తాలూకాలకు కమర్షియల్ బ్యాంకునుంచి అప్పులు ఇప్పించి సంవత్సరంలో కట్టవలసిన బాకీకి మూడు సంవత్సరాలు వాయిదా వేయించారు. చాల సంతోషము. అయితే అక్కడ బ్యాంకు వారు ఏమి చెబుతున్నారు అంటే ఎరువే ఇస్తాము డబ్బు ఇవ్వము అంటున్నారు. ఇది చాలా అన్యాయం. నేను లోగడ కూడా మనవి చేశాను. దయ ఉంచి ఫైనాన్సు మినిష్టరుగారు కూడా జోక్యము చేసుకోవాలని కోరుతున్నాను. లేకపోతే ఇక రాబోయే రోజులలో అసలు పండించడానికి అవకాశం లేదని మనవి చేస్తున్నాను. ఎందుకంటే మంచి విత్తనాలు కొనుక్కోవాలి. 200 రూపాయలు ఖరీదు. మరి పెస్టిసైడ్స్ కొనుక్కోవాలి అంటే 500 రూపాయలు ఖరీదు, మరి మెన్ వర్కు, మనిషి పని చేయాలి అంటే ఇంకొక 500 రూపాయలు ఖరీదు అవుద్ది. 800 రూపాయలు ఖర్చు ఇక్కడ ఉంది. వారు ఇచ్చేవి వెయ్యి 11-50 a.m.
రూపాయలు. వెయ్యి రూపాయలకు ఎరువే ఇస్తే, ఎరువు వేస్తేనే పంట పండుతుందా? కాబట్టి ఇవి అన్నీ చేయడానికి డబ్బు బ్యాంకుల ద్వారా ఇప్పించాలని మనవి చేస్తున్నాను. ఇప్పుడు మనం రిజిస్ట్రేషన్ ఫీజు తీసివేశాము. చాల సంతోషం. తీసివేసినందుకు గవర్నమెంటువారిని రైతులతరపున అభినందిస్తున్నాను.

అయితే ఈ వేళ ఇంకో ప్రమాదం వచ్చింది. డబ్బు ఎక్కువ ప్రభుత్వానికి రావడానికి గాను రిజిస్ట్రేషను చేసినప్పుడు మార్కెట్ రేటు 10 వేల నుంచి 20 వేల దాకా నిర్ణయించారు. భూమి మార్కెట్ విలువ. ఈ వేళ మీరు రిజిస్ట్రేషను ఫీజు ఎప్పుడైతే తీసివేశారో ఇప్పుడు మన రైతు కమర్షియల్ బ్యాంకు దగ్గరికి వెడితే నీకు మూడు ఎకరాలు ఆస్తి ఉంటే 30 వేలు ఆస్తి ఉంది క్లియరెన్సు సర్టిఫికెట్టు తీసుకురమ్మని అంటున్నారు. గ్రామాలలో ఉండే వారు జిల్లా హెడ్ క్వార్టర్సుకి పోయి క్లియరెన్సు సర్టిఫికేటు తీసుకురావాలి అంటే ఒక్కొక్క సర్టిఫికేటుకి 500 రూపాయలు అడుగుతున్నారు. మీరు స్టాంపు డ్యూటీ రద్దు చేస్తే, అసలు దానికి అయ్యే ఖర్చు 400 రూపాయలే ఇప్పుడు దీని ఖర్చు 500 రూపాయలు పెట్టవలసి వస్తోంది రైతుకి. రాష్ట్ర గవర్నమెంటు వారిని అడిగితే మాకు ఏమీ అధికారం లేదు. రిజిస్ట్రేషన్ ఫీజు తగ్గించాలి అంటే అది సెంట్రల్ గవర్నమెంటు అని చెబుతున్నారు. మన మిత్రులు, పెద్దలు అందరూ కూడా ఉన్నారు. వెంకయ్యనాయుడుగారు వారు ఉన్నారు. అవసరమైతే సెంట్రల్ గవర్నమెంటు దృష్టికి అయినా రాష్ట్ర గవర్నమెంటువారు రికమెండు చేసి మూడు ఎకరాలకు

కూడా ఈ సర్టిఫికేట్టు అవసరం లేదని చేసి బ్యాంకులలో వెంటనే లోను ఇప్పించే దానికి ప్రయత్నం చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ నాకు ఈ అవకాశాము ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :—అధ్యక్షా, ఈ బడ్జటు, ఈ అధికార పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు ఎన్నికల సమయంలో వారు మభ్య పెట్టి చెప్పిన మాటలు,—వాటికి ఏ మాత్రం అనుగుణంగా లేదని చెబుతున్నాను. పేద ప్రజల పేరుతో, సామాన్య జనుల పేరుతో ఇందిరా గాంధీ పేరు చెప్పి మోసము చేసి దగా చేసి టక్కు చేసి టమారం చేసి గజకర్ణ గోకర్ణ అన్ని విద్యలను ఉపయోగించి అనేక రకాలుగా పేద ప్రజల ఓటు సంపాదించి పైకి వచ్చిన ఈ ప్రభుత్వము మరి ఈ నాడు ప్రవేశపెట్టిన బడ్జటు సామాన్య ప్రజల ఆశయాలకు ఏ మాత్రం ప్రతిబింబం కాలేదు. మా ప్రతి పక్ష నాయకులు సర్దార్ గౌతు లచ్చన్న దీంట్లో ఉన్న వివరాలు అన్నీ కూడా చెప్పారు. అందువల్ల నేను ఎక్కువగా వివరాల జోలికి పోవడం లేదు. ఈ బడ్జటు పేద ప్రజలకు గాని, ఈ బడ్జటు మధ్య తరగతి జనానికి గాని. ఈ బడ్జటు గ్రామాలలో ఉండే సామాన్య రైతాంగానికి గాని లేకపోతే అణగద్రొక్కబడిన కులాలకు గాని ఏ మాత్రం సహాయకారిగా లేదని మాత్రం నేను మనవి చేస్తున్నాను ఎన్నికల్లో ప్రకటనలు చేశారు పత్రికలలో అనేక ప్రకటనలు చేశారు. అది కేటాయిస్తున్నాము, ఇది కేటాయిస్తున్నాము అన్నారు. సాంఘిక సంక్షేమ శాఖకి చాలా ఎక్కువ కేటాయించామని, మేము బలహీన వర్గాలకు కేటాయించామని అంటున్నారు. ఒక్క విషయం పరిశీలిస్తే ప్రవేశ పెట్టిన ఈ బడ్జటు పేద ప్రజల యొక్క ఆశయాలకు ఏమాత్రం కూడా అనుకూలంగా లేదు అనేది స్పష్టం అవుతుంది. ఈ నాడు ఆంధ్ర రాష్ట్రంలో 33 వేల మంది పేద విద్యార్థులు హరిజన కులానికి చెందిన వారు బలహీన వర్గాలకు చెందిన వారు లేకపోతే పొరబాటున పెద్ద కులంలో పుట్టి తినడానికి తిండి లేకుండా బాధ పడుతున్న వ్యక్తులు 33 వేల మంది ఈ నాడు కనీసం 1 వ తరగతి చదువుకోడానికి కూడా అవకాశం లేకుండా హాస్టల్ లో చేరతాము అంటే ఈ ప్రభుత్వం వారందరు అర్హత కలిగి ఉన్నా కూడా ఎడ్మిషన్ నిరాకరించింది. అలాంటి వ్యక్తులకు, కావలసిన డబ్బును ప్రభుత్వం కేటాయించకపోతే మేముఏదో పేద ప్రజలకు ఉద్ధరణ చేస్తున్నాము అని చెబుతూ ఉంటే మిమ్ములను నమ్మమంటారా? మీరు చెబుతూ ఉన్న దానిని చూస్తూ ఊరుకోమంటారా? మిగతా ప్రజానీకం కూడా మీరు చేస్తూ ఉన్నటువంటి మోసము ఎల్లకాలం చేస్తే సహిస్తుందా? అని ఆలోచించవలసింగా నేను అధికార పక్షాన్ని కోరుతున్నాను. సామాన్య జనానికి. గ్రామాలలో రైతాంగానికి సన్నకారు రైతులకు 25 లక్షల రూపాయలు కేటాయించామని బడ్జటులో చెప్పారు. 25 లక్షల రూపాయలు ఎక్కడా, ఈ రాష్ట్రంలో ఉండే రైతాంగం సంఖ్య ఎంత దీంట్లో 5 ఎకరాల లోపు ఉండే రైతులయొక్క సంఖ్య ఎంత? ఇంతమంది రైతులు, లక్షలాది మంది రైతులు ఆంధ్ర రాష్ట్రంలో ఉంటే వాళ్లలో అందరూ కూడా స్మాల్ ఫార్మర్స్ అయితే వారికి 24 లక్షలు ఇచ్చారు. మా దగ్గర ఉన్న పరిమితినిబట్టి వారికి ఇచ్చా

మని చెప్పవచ్చు, కాని, అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి ప్రియారిటీస్ లేవా? ఈ ప్రభుత్వ యంత్రాంగంలో ఎవరైతే వ్యక్తులు ఉన్నారో వారియొక్క అవసరాల కోసం ఎక్కువ కేటాయించుకుంటారు తప్పితే నిజంగా వారు ఎవరి ఓటు మీద పైకి వచ్చారో వాళ యొక్క విషయంలో పూర్తిగా విస్మరిస్తుంది స్మాల్ ఫార్మర్స్ డెవలప్ మెంటు ఏజెన్సీకి 25 లక్షలు, మినిష్టర్స్ క్వార్టర్స్ ఇంప్రూవ్ మెంటుకి 30 లక్షలు. ఇది ఏమిటి? ఇది సామాన్య జనానికి అర్థం కావడం లేదు. వారు కనుక ఇది అర్థము చేసుకుంటే ఈ ప్రభుత్వం మీద తప్పనిసరిగా ఆందోళన చేస్తారు. త్వరలోనే దానికి వ్యతిరేకంగా ఆందోళన జరుగుతుంది కూడా. చేనేత పరిశ్రమ మీద ఉన్న అనేకమంది తుఫాను కారణం చేత గాని అనేక కారణాల చేత ఈ రాష్ట్రంలో ఉండే చేనేత కార్మిక ప్రజానీకం చాల రకాలుగా నష్టపోయి ఉన్నారు. ఆ చేనేత రంగానికి ఈ బడ్జెటులో 150 లక్షలు కేటాయించారు. సినిమా రంగానికి 90 లక్షలు కేటాయించారు, చూడండి, పాపము జనం సినిమా లేక చచ్చిపోతారట. అందుకనే 90 లక్షలు కేటాయించారు. చేనేత కార్మికులు లక్షలాది మంది ఉంటే వారికేమో 150 లక్షలు. ఇది ప్రియారిటీ. ఒక్క ముఖ్యమంత్రిగారి ఇల్లు రిపేరు చేయడం కోసమే, మన ముఖ్యమంత్రిగారి ఇల్లు రిపేరు చేయడం కోసమే 4 లక్షల రూపాయలు ఖర్చు పెటింది ఈ ప్రభుత్వం అని ప్రజలు అనుకుంటున్నారు. మరి మంత్రిగారి ఈ బడ్జెటులో సామాన్య ప్రజలకు. గ్రామీణ ప్రాంతాలలో గృహనిర్మాణం కోసం చిన్న మొత్తం డబ్బు కూడా కేటాయించలేదు. ముఖ్యమంత్రులకు మంత్రులకు ఇల్లు రిపేరు చేయడం కోసం 30 లక్షలు, రూపాయలు కేటాయించారు. ఇది ప్రజల బడ్జెట్టా ఇది సామాన్య ప్రజల ఆశయాలను ప్రతిబింబించేటటువంటి బడ్జెట్టా ఆలోచించవలసిందిగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు తాను చెప్పిన మాటలు అవి మాటలు తప్ప అవి మాటలను ఆచరిస్తుందా? మొట్టమొదట చెప్పారు. మేము రాగానే అన్ని గ్రామాలకు బస్సు వేస్తాము అన్నారు. 32 వేల గ్రామాలు ఉంటే, స్వతంత్రం వచ్చి 30 సంవత్సరాలు దాటిపోనే ఈ నాడు 16 వేల గ్రామాలకు మాత్రం 5 మైళ్లు నడిస్తే బస్సు అవకాశం ఉంది. మిగతావి 16,032 గ్రామాలు ఉంటే వాటి సంగతి ఎట్లా చేస్తారు అంటే అక్టోబరు 2 వ తేదీనుంచి బస్సులు నడిపిస్తామని అంటున్నారు. ఎక్కడనుంచి వస్తుంది డబ్బు? డబ్బులు ఎంత ఎలాట్ మెంటు చేశారు ఇక్కడ ఉన్న ఆర్.టి.సి. బస్సుల స్థానంలో చెడిపోయిన వాటిని తీసి కొత్త వాటిని వేయడం కోసమే కనీసం కోటి రూపాయలు ఖర్చు అవుతుంది.బడ్జెట్టులో ప్రొవిషన్ ఎంత పెట్టారుబస్సుల కోసం.మరి ఈరూట్స్ రోడ్సురిపేరుచేయడం కోసం 8 వేల గ్రామాలలో మరి పనికిరాకుండా పడి ఉండే రోడ్డులు, అసలు రోడ్డులు లేని గ్రామాలకు కనీసం లింకు రోడ్డులు వేయడం కోసం ఎంత కేటాయించారు? కోటి, 20 లక్షల రూపాయలు కేటాయించారు. ఎక్కడ సరిపోతుంది? రిపేర్సు కోసము మెంటెనెన్సు కొసము ఎవరైతే ఇది చేస్తున్నారో వారికి అధికారులకు కూడా సరిపోదు అని మాత్రం తమ అందరికీ మనవి చేస్తున్నాను. ఆ విధంగా గ్రామస్తులను దగా

12.00 noon చేశారు. 25 లక్షలు కేటాయించి స్మాల్ ఫార్మర్స్‌ని దగా చేశారు. హాస్టల్సులో చేరడానికి అర్హతగల హరిజన బిడ్డలకు, తరతరాలుగా దారిద్ర్యంతో మునిగిపోతూ వారి బిడ్డను కూడా చదివించుకొని ఏ కలెక్టరుగానో, ఏ గుమాస్తాగానో చేయాలనుకునే హరిజన తల్లితండ్రులు, మేము గెలిపించిన ప్రభుత్వం, మేము ఓటు చేసిన ప్రభుత్వం, మా అమ్మ అనుకుంటున్న ప్రభుత్వ హాస్టల్సుకు వెళితే సీట్లు లేవు అని చెబుతున్నారు. 6 శాతం పెంచాము అంటున్నారు. ఎవరిదండి 6 శాతం పెంచడానికి ? మంత్రుల క్వార్టర్సుకు పై తరగతి అధికారుల ఇళ్లు పెంచడానికి డబ్బు వస్తుందా ? సామాన్య ప్రజానీకానికి హరిజనులకు, గిరిజనులకు, పేదవర్గాలకు చెందిన పిల్లలు కనీసం చదువుకుంటాము, తద్వారా మా దారిద్ర్యాన్ని పోగొట్టుకుంటాము అంటే వాళ్ళకు హాస్టల్సులో సీట్లు ఇవ్వరా? ఇదేనా ఈ ప్రభుత్వ లక్ష్యం? ఇదేనా ఈ ప్రభుత్వం చెప్పే మాట ? ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఇక ఆసుపత్రులు ఉన్నాయి. నిజాం ఆర్థోపెడిక్ ఆస్పత్రికి 90 లక్షలు కేటాయించారు. విజయవాడలో ఆస్పత్రి కడుతున్నాము 3 కోట్లు పెట్టి అని మొన్న ఒక మంత్రిగారు చెప్పారు. విజయవాడలో, హైదరాబాదులో ఉన్న ఆసుపత్రులు ఏ పరిస్థితులలో ఉన్నాయో మీకు తెలుసు. ఎన్ని ఆసుపత్రులు ఉన్నాయో మీకు తెలుసు. సామాన్య ప్రజానీకం, కుగ్రామాలలో నివసించే ప్రజానీకం 5,6 మైళ్ళు బస్సు చార్జీలు పెట్టుకొని ప్రయాణం చేసి వెళ్ళేందుకు వారికి డబ్బులు లేవు. ఈ ప్రజానీకానికి జబ్బు వస్తే ఆస్పత్రులు లేవు వెళ్ళడానికి. జనం చస్తున్నారు. వాళ్ళకేమో ఆస్పత్రులు లేవు, నగరాలలో వున్న ఆస్పత్రులకు కోట్లాది రూపాయలు కేటాయించడం కోసం ప్రయారిటీస్ తెలియకుండా ఏది అవసరమో, ఏది ముఖ్యమో తెలియకుండా ఈ బడ్జెటు కేటాయింపులు జరిగాయి. డాక్టరులు లేరనేది కొత్తది కాదు. But there are Doctors. అనేకమంది డాక్టర్సును సర్వీసు కమిషన్ సెలక్టు చేసింది. ఇంకా ఇన్ సర్వీసు డాక్టర్సు ఉన్నారు. వాళ్ళకు ఇంకా పూర్తిగా ఉద్యోగాలు ఇవ్వలేదు. Dectors are dying without jobs : patients are dying without doctors : both are dying without hospitals. గ్రామాలలో ఉండే సామాన్య ప్రజానీకం పేద ప్రజలు మందులు లేకుండా చస్తున్నారు. చదువుకొని పాస్ అయిన డాక్టర్సు ఉద్యోగాలు లేకుండా చస్తున్నారు. ఈ ఇద్దరూ కూడా ఆస్పత్రులు లేక చస్తున్నారు. డబ్బు అంతా 3 కోట్లు విజయవాడకు, 90 లక్షలు నిజాం ఆర్థోపెడిక్ ఆస్పత్రికి, ఇంకేదో ఆస్పత్రి పెట్టడానికి ప్రపోజు చేస్తున్నారు. ఈ బడ్జెటులో కేటాయింపులు అలాగే జరిగాయి. ఈ రాంగ్ ప్రయారిటీస్ వలన సామాన్య జనం ఎవరైతే దారిద్ర్యంతో ఉన్నారో వారిని పైకి తీసుకురావడానికి కాకుండా, కేవలం కొన్ని సెక్షన్సుకు, వెస్టెడు ఇంట్రెస్ట్సుకు, ఆర్గనైజుడ్ కెపాసిటీ కలిగి ప్రభుత్వం ద్వారా ఎక్కువగా ఎక్స్‌ట్రాక్టు చేయించగల వర్గాలకు ఈ బడ్జెటులో కేటాయింపులు జరిగాయి తప్పితే, తమ మాట పట్టించుకోకుండా, తమను గురించి అనుకోనటువంటి వర్గాలు ఏవైతే ఉన్నాయో, ఓట్ల సందర్భంలో గుర్తువచ్చే వర్గాలు ఏవైతే ఉన్నాయో; ఆ వర్గాలకు మాత్రం ఈ బడ్జెటులో కేటాయింపులు సరిగా జరగలేదని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం చెప్పింది 3నెలలో

లక్షల ఇళ్ళ స్థలాలు సేకరించాము, మా దగ్గర డబ్బు ఉంది కేటాయించామని. ఈ డబ్బును కనక భాగిస్తే 12 రూ.లు ఒక్కొక్కరికి వచ్చేది. ఈ ఇళ్ళ స్థలాలు బాగుచేసుకునేది ఎప్పుడు? వాళ్ళకు అవకాశం దొరికేది ఎప్పుడు? వాళ్ళ ఇంటికి 12 రూ. లు, మంత్రుల ఇళ్ళకు, నాయకుల ఇళ్ళకు 3 లక్షలూ, 4లక్షలూ. ఇది పేదల బడ్జెటు అని చెబితే మేము చూస్తూ ఊరుకుండాలా? రూరల్ వాటర్ సప్లయి ఉంది. గ్రామీణ ప్రాంతాలలో నీటి సరఫరాకు డబ్బు ఎంత కేటాయించారు? సెంట్రల్ గవర్నమెంటు ఎంత కేటాయించింది? ఒక్క నెల్లూరు జిల్లాలోనే కేంద్ర ప్రభుత్వం మంచినీటి పథకం కోసం 30 లక్షల రూ. లు కే యించింది. దీని ప్రకారం లెక్కలు వేయండి. కేంద్రప్రభుత్వం ఎంత డబ్బు కేటాయించిందో. కేంద్ర ప్రభుత్వం గ్రామాలలో ఉన్న సామాన్య ప్రజల నీటి అవసరాల గురించి ఎంత ఆలోచించిందో అంత మాత్రం ఈ ప్రభుత్వం ఆలోచించలేదా? రోడ్స్ గురించి కేంద్రప్రభుత్వం ఇచ్చిన డబ్బుతో ఈ ప్రభుత్వం ఇచ్చింది ఏ మాత్రం ఉంది? చేనేత రంగానికి కేంద్ర ప్రభుత్వం ఖర్చుపెడు తున్న దానిలో ఈ ప్రభుత్వం కనీసం మినిమమ్ పర్సంటేజి అన్నా ఖర్చుపెడు తోందా? ఆ విధంగా అసలు ఆలోచన సాగిస్తున్నదా? That is why this is the anti-people budget; this is the anti-weaker sections budget: it is a budget only meant for certain vested interests who have organised this in the name of Indira Gandhi in the State. ఈ బడ్జెటు కేవలం వారికోసం మాత్రమే, ఆ సెక్షనుకు సహాయం చేయడంకోసం మాత్రమే ఉపయోగపడింది తప్పితే సామాన్య ప్రజలకు ఉపయోగ పడే విధంగా ఈ బడ్జెటు లేదు. కేంద్ర ప్రభుత్వం కోటి రూపాయలు ఆంధ్ర రాష్ట్రంలో గ్రామాలలో ఎలిమెంటరీ స్కూలు భవనాలు నిర్మించడానికి కేటా యించింది. అనేక గ్రామాలలో చెట్లక్రింద వర్షం వస్తే తలదాచుకునేందుకు స్థలం లేక టీచర్సు, విద్యార్థులు నానా రకాలుగా కష్టపడుతున్నారు. ఏ మంత్రి గ్రామాలకు వెళితే, బస్సులేని గ్రామాలకు వెళితే అక్కడ ఉండేటువంటి దారుణమైన పరిస్థితి చూస్తే ఈ నాడు ఇంకా చిన్న పిల్లలు చదువుకునేందుకు బిల్డింగ్సు ప్రొవైడ్ చేయకుండా ఉన్న సంగతి తెలుస్తుంది. ఎడ్యుకేషన్ డిపార్టు మెంటుకు ఎంత గ్రాంటు ఇచ్చారో చూడండి. ప్రయిమరీ ఎడ్యుకేషన్‌కు కనీసం ఎంత గ్రాంటు ఉంది? ఇది సరిపోతుందా దాని అవసరాలకు? నా నియోజక వర్గంలో ఉదయగిరి తాలూకాలో రెండు సమితులలో దాదాపు 92 గ్రామాలలో There is not even temporary construction of a building. టెంపరరీ బిల్డింగు కాదుకదా కనీసం గుడిసె కూడా లేదు స్కూళ్ళకు. They are running in the streets, they are running under the trees. అటువంటప్పుడు ఈ ప్రభుత్వం ప్రయారిటీస్ మరచిపోయి, నేను ఇందాక చెప్పిన వాటికి ఖర్చుపెడుతున్నదంటే, వీటిని నిర్లక్ష్యం చేస్తున్నదంటే దీనిని ప్రజా ప్రభుత్వం అనాలా? దీనిని సామాన్య ప్రజలదరిద్రం పోగొట్టే బడ్జట్టు అనుకోవాలా? అనేక స్కూల్సులో టీచర్సు లేరు టీచర్సు ఉద్యోగాలు లేకుండా చచ్చిపోతున్నారు. పిల్లలు టీచర్సు లేకుండా చచ్చిపోతున్నారు. ఇద్దరూ కూడా స్కూల్లు లేక వర్షం వస్తే చచ్చిపోతున్నారు. ఎవరు దీనికి కారణం? ఈ 30 ఏళ్ళ పరిపాలనా

చేసిన నాయకులు కాదా ? ఈ రాజారాంగారు, చెన్నారెడ్డిగారు మేము అధికారంలోకి వచ్చాము. పేదప్రజల దరిద్రం పోగొట్టుతామని చెబుతున్నారు మమ్మల్ని 60 మందిని గెలిపించిరి. మిమ్మల్ని ఎక్కువ మందిని గెలిపించిరి మీ మాటలు ప్రజలు నమ్మారు. నమ్మిన తరువాత ఏమి చేశారు ఈ రోజు. ప్రజానీకానికి ఏమి ఇచ్చారు? ప్రజానీకానికి ఏమి చెప్పారు ? చెప్పినదానికి కనీసం మీరు బడ్జెటులో చూపించారా ? ఈ మంత్రి వర్గంలో ఉన్న సామాన్యప్రజల ప్రతినిధులమని చెప్పుకుంటున్న వారి మాటలన్నా చెల్లాయా ? ఈ బడ్జెటులో ? లేదు. ఆ పెద్దవర్గాలే, వెస్టెడ్ ఇంట్రస్ట్సు ఉన్నవారే ఎక్కువ కేటాయింపులు పొందగలిగారు. సామాన్య ప్రజానీకానికి మాత్రం బడ్జెటుతో కేటాయింపు రాలేదు. ఈనాడు ఈ ప్రభుత్వం జనానికి ఏమీ చేయకపోయినా, బడ్జెటుతో సామాన్య ప్రజల పరిస్థితి మెరుగుపరచకపోయినా, రాష్ట్రంలో ఉన్న పరిస్థితిని ప్రజల యొక్క మాన ప్రాణ ధనాలను రక్షిస్తుందా అంటే అదీలేదు. There is a total failure of law and order situation in the State Sir. I want to bring to the notice of all the other Members of the House that, after this Government has taken the reins of the state, every day there is a rape, every day there is a murder, every day there is arson and every day there is a dacoity. ఒక్క ఉదాహరణ. చీరాల దగ్గర వేటపాలెం నుంచి సంతరావూరు వెళ్ళేదారిలో పట్టపగలు ఒక్కరోజు 6 బస్సులను రైడ్ చేస్తుంటే ఆ 6 బస్సులలో ప్రయాణం చేస్తున్న ప్రయాణీకులను దోపిడీ చేస్తుంటే, వారి దగ్గిర ఉన్నవి తీసుకు వెళ్ళిపోతుంటే, 6 గంటల సేపు మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు దోపిడి జరుగుతుంటే, ఒక్క పోలీసు గాని ఒక్క ప్రభుత్వ అధికారిగాని కనీసం దీని గురించి పట్టించుకోలేదు. ఈ రోజు కూడా ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే The culprits are not booked. There was a rape case. Rameeza Bee was raped within the Police Station. Mukhtadar Commission has upheld the contention. ఆరోజు మంత్రిగారు చెప్పారు. ఆమె అశ్లీలంగా ప్రవర్తించిందని. మీరు నడిపే ఎమ్యూజ్‌మెంట్ పార్కులలో, మీరు నడిపే క్లబ్‌లలో, మీరు నడిపే బార్‌లలో డబ్బుగల మదాంధులు వెళ్ళే ప్రాంతాలలో బట్టలు ఊడదీసుకొని డ్యాన్సు చేస్తే తప్పులేదుగాని, రిక్షాలో కూర్చుని, ఒక వేళ ఆ స్త్రీ అసభ్యంగా కనిపించిందేనని అనుకున్నా ఆమెను పోలీసు స్టేషనుకు తీసుకు వెళ్లి రేప్ చేస్తారా ? మీరేమో ఎమ్యూజ్‌మెంట్ పార్కులలో పెట్టి మంత్రుల బంధువులకు లైసెన్సులు ఇప్పించి, దాంట్లో ఈ నాటకాలు జరగనిస్తారా ? శాంతిభద్రతలు కాపాడడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మనవి చేస్తున్నాను. పంజగుట్ట పోలీసు స్టేషనులో ఇద్దరు రిజర్వు పోలీసులు ఒక బాలికను రేప్ చేయబోతే, అక్కడికి ప్రజానీకం అంతా వెళితే ప్రక్కకుపోయారు. ఆదిలాబాద్ నగరంలో జూన్ 1వ తేదీన ముగ్గురు, లారీలో పనిచేసే ఒక సామాన్య స్త్రీని రేప్ చేసి ఆ బాడీని పోలీసు స్టేషన్ ముందు పడేశారు. ఇప్పటివరకు అతీగతీ లేదు. నెల్లూరు జిల్లా, గూడూరులో నేలటూరులో ప్రభుత్వం నడుపుతున్న బోర్డింగు హోమ్‌లో 6గురు బాలికలను ఈ ప్రభుత్వం వచ్చినప్పటినుంచి అంటే మార్చి నుంచి ఇప్పటివరకు 6 టైమ్స్ రేప్ చేస్తే దానిమీద మొన్నటివరకూ

చర్చలేదు. ఎసంబ్లిలో వచ్చేవరకు; దానిని పెద్ద సమస్య చేసేవరకు, అక్కడ ఉన్న అధికారులపై చర్య లేదు. కనీసం ఆబాలికను పరీక్షించడానికి కూడా ఈ ప్రభుత్వం పూనుకోలేదు. ధూల్‌పేటలో మొన్న ఒక మామూలు స్త్రీని రణధీర్ సింగ్ అనే యువకుడు 9 సంవత్సరాల బాలికను రేప్ చేశాడు. ఒక్కదగ్గర అని ఏమిటి. ఈ రేప్‌లు ఏ రోజు ఎక్కడెక్కడ జరిగాయో చెప్పుకుంటూపోతే పెద్దలిస్టు అవుతుంది. ఆగస్టు 12 వ తేదీన బోదన్‌లో రేప్ జరిగింది. ఆగష్టు 4 వ తేదీన నేలటూరులో రేప్, ధూళిపేట ఏరియాలో మైనర్ గరల్ రేప్. ఈ విధంగా రోజురోజుకు రేప్ కేసులు, మర్డర్ కేసులు సంఖ్య ఎక్కువగా పెరిగిపోతున్నది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏలూరులో ఒక సామాన్య హరిజన యువకుడు నరసింహారావు అనే అతను దారిన వెళ్లుతుంటే సైకిలు పొరబాటున పోలీసువానికి తగిలిందంటే, ఆ వ్యక్తిని పోలీసుస్టేషనుకి తీసుకువెళ్ళి ఎట్టవగలే పోలీసు స్టేషనులో వాతలు పెట్టడం జరిగింది. అవ్యక్తి మంత్రికి, ముఖ్యమంత్రికి ఎన్నో విన్నపాలు చేసుకున్నా ఈ రోజువరకు ఆ విన్నపాలు చూసేవాళ్లులేరు. రమేజాబీ బంహీనవర్గానికిచెందింది బోధన్‌లో రేప్ చేయబడిన బాలిక పశువులు మేపుకునే సామాన్యవర్గానికి చెందిన వ్యక్తి. అదిలాబాద్‌లో రేప్ జరిగిన స్త్రీ పేదకార్మికవర్గానికి చెందింది. హైదరాబాదు నగరంలో పేకాట ఆడుతున్నాడనే నేరంతో-ఈ సభలో ఆ విషయం తీసుకు రావడానికి ప్రయత్నం చేశాము-దాసు అనే హరిజన వ్యక్తిని తీసుకువెళ్లి పోలీసు స్టేషనులో కొడితే చచ్చిపోయాడు. రామానుజం అనే మరో వ్యక్తిని 12వ తేదిన పోలీసు స్టేషన్ లాకప్పులో కొట్టి చంపేశారు అనే ఆరోపణ వస్తే దానిమీద ఈ రోజువరకువిచారణ లేదు. ఆ రామానుజం చనిపోయాడు. లా అండ్ ఆర్డరు ఫెయిల్ అయిపోయింది. బడ్జెటులో పేద వర్గాలకు ఎలాట్‌మెంటు లేదు ప్రభుత్వ యంత్రాంగం కదులుతోందా అంటే మన రాష్ట్రంలో ఏమి దురదృష్టమో గాని This is a single man managed Government. కేవలం ఒక వక్తి ఇష్టా యిష్టాల మీద ఈ ప్రభుత్వం జరుగుతున్నది తప్పితే Even the Ministers have no freedom, I can say. ఇంతమంది మంత్రులు ఉన్నారు. ఒక చిన్న నిర్ణయం తీసుకోవాలంటే Every file has go to the Chief Minister. I can accept it decause there is the collective responsibility. ఎంత టైము ఫ్యాక్టరండి ? నిన్న ఎవరో నా దగ్గరకు వచ్చి క్వార్టరు కావాలని ఆ కేసు ముఖ్యమంత్రిగారి దగ్గర ఉందని అన్నాడు. చిన్న క్వార్టరు ఎలాట్‌మెంట్‌కు ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్ళాలి.

Sri P. Ganga Reddy:—That is not correct. There is a Committee for it. The Hon'ble Member is a member of that Committee.

Sri M. Venkaiah Naidu;—I am not talking about Legislators Amenities Commitsee. I want to bring to your notice. 12-10 p.m.

Sri P. Ganga Reddy;— G.A.D. is under Chief Minister.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:— మరి ప్రతి ఒక్క విషయంలోనూ, ఇంజనీరును ట్రాన్స్‌ఫర్ చేయాలంటే ముఖ్యమంత్రిగారికి ఫైలు వెళ్ళాలి. ఇంక

మంత్రిలు, డిపార్టుమెంటలు ఎందుకు ? ఒక స్కూలు పెట్టాలన్నా, కాలేజీ పెట్టాలన్నా, ఒక జూనియర్ కాలేజీకి పర్మిషను ఇవ్వాలన్నా ముఖ్యమంత్రిగారి దగ్గరికి ఫైలు వెళ్ళాలి. ముఖ్యమంత్రిగారి దగ్గరకు ఫైలు వెళ్ళి సంతకము అయి వచ్చేవరకు జూనియర్ కాలేజీ ఆగాలా, సెప్టెంబరు వరకు ఆగాలా, అక్టోబరు వరకు ఆగాలా, వారు చదువుకోవలసిన అవసరం లేదా ? ముఖ్యమంత్రిగారికి అసలు టైయిము ఉంటుందా! అందుచేత వేలకువేల ఫైళ్లు ప్రభుత్వంలో పేరుకు పోయాయని మనవి చేస్తున్నాను.

ఇకపోతే ఈ ప్రభుత్వము కనీసం మంచి పనులు చేయకపోయినా గమ్మున ఉండకుండా ఒక జీ వో. పాసుచేసింది. లోకల్ జీ.వో. అని పాసుచేశారు. అది విచిత్రమైనది, ప్రపంచములో కనివినీ ఎరుగనిది, ఏ దేశములోనూ రానిది మన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టారు. మరి మంత్రివర్గము అంతా కలసి ఆలోచించి పెట్టారో లేదో నాకు తెలియదు. ఇది ఏమిటంటే 10 కిలోమీటర్ల లోపల ఉండే వ్యక్తులకు 50 శాతము ఉద్యోగాలు ఇస్తారుట, 50 కిలోమీటర్ల లోపల వారికి, జిల్లాలో వారికి మిగతా 50 శాతము ఉద్యోగాలు ఇస్తారుట. అధ్యక్షా, నీవు ఉద్యోగము ఇవ్వకపోతే కనీసం ఉద్యోగం ఇచ్చే వారి దగ్గరకిపోయి అడుక్కునే దానికి కూడా అవకాశం లేకుండా దీని వల్ల రీజనల్ ఫీలింగ్సు వస్తున్నాయి. రాష్ట్రములో ఇదివరకే రెండు సార్లు ఆందోళనలు జరిగాయి. దీనివల్ల రాష్ట్రము 20, 40 భాగాలు అవడానికి ఈ జీ. వో. దోహదం చేస్తున్నది. ఈ ప్రభుత్వానికి నేను మనవి చేస్తున్నాను. Better the Government withdraw the G.O. With immediate effect. Otherwise there will be state-wide agitation against the G.O. ఈజీ.వో.కి మాపార్టీయేకాదు, మేమేకాదు, ఆంధ్ర రాష్ట్రములో విద్యార్థులు గాని, యువకులు గాని, నిరుద్యోగులు కాని ఈ ప్రభుత్వ ఉత్తర్వును ఏ మాత్రం సహించరు. ఇది దురుద్దేశముతో ప్రజానీకాన్ని మోసము చేయడానికి పెట్టిందే కాని దీని వల్ల ప్రజలకు ఏ మాత్రము ఉపయోగము లేదు. ఉపయోగపడదు. స్టీలు ప్లాంటు విశాఖపట్నంలో ఎందుకు పెట్టాలి, నెల్లూరులో ఎందుకు పెట్ట కూడదు. ఉదయగిరిలో తూర్పు సందులో ఎందుకు పెట్టాలి. పడమర సందులో ఎందుకు పెట్టకూడదు అనే వివాదములోకి ఈ జి. వో. దారి తీస్తుంది. కాబట్టి మరొకసారి ప్రభుత్వం ఈ జి. వో. గురించి ఆలోచించి రద్దు చేసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను, This G. O. is against the spirit of the Constitution, and even against the interest of the common man and the State also. This is against the letter of the Constitution. అందుకని మంచి పనులు చేయకపోగా ఇటువంటి చెడ్డ పనులు ఈ ప్రభుత్వం చేస్తోంది.

ఇకపోతే అధికార దుర్వినియోగం. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక వేల మందిని ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. మూడు సంవత్సరాలు వుండకముందే, వారి పీరియెడ్ కాకముందే రిక్వెస్టు చేసుకోకుండానే ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. జిల్లాపరిషత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుని, జిల్లాపంచాయతీ ఆఫీసరును,

అసిస్టెంటు ఇంజనీరును లేదా ఆర్. టి. వో. ను వరుసగా నలుగురు వ్యక్తులను ట్రాన్స్‌ఫరు చేశారు, విచారిస్తే ఎవరికి కూడా మూడు సంవత్సరాలు నిండలేదు, ఎవరూ రిక్వెస్టు చేసుకోలేదు. మరి ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేసినట్లు, ఒక మంత్రి గారు వస్తే వీరిని ట్రాన్స్‌ఫరు చేయడమా ? మూడు సంవత్సరాలు నిండకుండా చేయకూడదనే ఉదాహరణలు ఉన్నాయి. మా దగ్గర ఉత్తరాలు కూడ ఉన్నవి. ఒక మంత్రి వస్తే ఆ మంత్రి ఇష్టము వచ్చిన వారిని తీసుకుంటున్నారు. ఇందులో కులతత్వము కూడా పనిచేస్తోంది, నెల్లూరు జిల్లాలో నలుగురు అధికారులు దుర దృష్టవశాత్తు ఒకే కులానికి చెందిన వారు. Is it a crime to belong to a particular community. ఆ విధంగా చేస్తే దాని మూలంగా కులతత్వము ఎక్కువగా ప్రజ్వరిల్లితే ఈ రాష్ట్రములో శాంతిభద్రతలకే భంగము వచ్చే ప్రమాదము ఉంది. ఇది మంచిది కాదు కూడా They must check. You must see that they don't interfere in transfers also. వారు అక్కడనుంచి హైదరాబాదుకు పరిగెట్టుకు వచ్చి ఇక్కడ మరల ఒత్తిడి తీసుకు రావడం. ఆ తరువాత జరగవలసిన కార్యక్రమాలు జరిగిపోతున్నాయి.

ఇకపోతే ఇంకొక ముఖ్యమైన విషయం నేను మనవి చేస్తున్నాను ఇంతకు ముందు ఉన్న వెంగళరావుగారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాలు అయిన తరువాత అవినీతి, లంచగొండితనము గురించి వార్తలు బైటకు వచ్చాయి. ఈ ప్రభుత్వం అధికారములోకి వచ్చిన మూడు నెలలకే Corruption is the talk of the city, town and the talk of the State. Everywhere people are talking of corruption, saying this Minister has taken this much and that Minister has taken that much. It is better to check it. అలాకాకుండా ఈ వదంతులు అన్నీ నిజమయి, ఈ ఆరోపణలు ఇంకా ఇలాగే కొనసాగితే ఈ ప్రభుత్వం అధికారంలో ఎక్కువకాలం ఉండదని మనవి చేస్తున్నాను. ఆ ప్రభుత్వానికి మూడు సంవత్సరాలు పడితే, ఈ ప్రభుత్వానికి మూడు నెలలు పట్టిందే. ఇంక మంత్రులు, ముఖ్యమంత్రి, అధికారులు, శాసనసభ్యులే కాకుండా కొంతమంది బయట వ్యక్తులు కూడా ఈ ప్రభుత్వవ్యవహారాలలో జోక్యము చేసుకొంటున్నారని నేను మనవి చేస్తున్నాను. అలాంటి జోక్యము తగదు. అంతేకాదు, అలాంటి జోక్యము కలిగించుకోవడం వల్ల దేశములో ఎటువంటి రాజకీయ మార్పు వచ్చిందో మీకు తెలుసు. అలాంటి జోక్యము రాష్ట్రములో జరిగితే ఈ ప్రజానీకం మార్పు తీసుకువస్తారు. అందువల్ల అధికార పార్టీలో ఉన్న వారు ఈ భావాన్ని మార్చుకోవాలి.

నేను గౌరవనీయులైన ఆర్థిక శాఖా మంత్రిగారికి మనవిచేసేదేమంటే ఈ పరిపాలనలో లోపాలు సవరించుకోవాలి, ఈ స్థానికులకు ఉద్యోగాలు అనే జి.వో విత్‌డ్రా చేసుకోవాలి, బలహీన వర్గాల వారికి, ఎస్. సి లకు హాస్టలు సౌకర్యాల గురించి బడ్జెటులో ఎలాటుమెంటు పెంచాలని మనవి చేస్తున్నాను. దేశానికి రైతు వెన్నెముక, గ్రామాలు ఆయువుపట్టు అన్న విషయాన్ని విస్మరించరాదు. రాష్ట్రంలో ఎవరయితే ఓటు చేసి మిమ్ములను గెలిపించారో వారి అభివృద్ధి మీరు చూడకపోతే వారు మేల్కొంటారు. వారు

చైతన్యవంతులు అయ్యారు. అవసరం అయితే రైతులే రాష్ట్రంలో ప్రజా ఉద్యమాన్ని నడిపిస్తారు. ఆ ధోరణిలోనే రాష్ట్ర జనతా పార్టీ రైతాంగము యొక్క పోరాటాన్ని సమర్థిస్తుందని దీనిని గుర్తించమని కాంగ్రెసు పార్టీ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. ఈ నాడు వచ్చిన అవినీతి ఆరోపణల గురించి మీకు కొంత సమయం ఇస్తున్నాము. ఇకముందు ఎలాంటి ఆరోపణలు లేకుండా, ఆరోపణలు బైటకు రాకుండా సరిదిద్దుకోవాలి. లేకపోతే వచ్చే శాసనసభలో మేమీ వివరాలను పేరులతో సహా బైట పెట్టవలసిన అవసరం ఉంటుందని మనవిచేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. శ్యామలరావు (చీపురుపల్లి) :—అధ్యక్షా, ఆర్థిక శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. ఇంతవరకు మాట్లాడిన ప్రతిపక్ష సభ్యులు కానివ్వండి, లేక ప్రభుత్వపక్ష సభ్యులు కానివ్వండి చాలా విషయాలను కూలంకషంగా చర్చించారని చెప్పవచ్చు. మరి బడ్జెటులోని విషయాలే కాకుండా ఇతర విషయాలు, పార్టీలకు సంబంధించినటువంటి తదితరమైనవి చాలా మంది సభ్యులు తీసుకొచ్చారు. చాలా సంతోషం. అయితే బడ్జెటును గురించి చెప్పేముందు నాది ఒక మనవి. మేము ఇందిరాగాంధీ గారి పేరు చెప్పుకొని ప్రజలను మోసము చేసి, వంచించి ఓట్లు సంపాదించుకొని ఇక్కడికి వచ్చి అధికారము చెలాయిస్తున్నామని, మేము మోసగాళ్ళమని ప్రతిపక్ష సభ్యులు ఆరోపిస్తున్నారు. కాని అధ్యక్షా, మేము ప్రజలను మోసగించామో లేదో అన్నది రేపు మరల మేము ప్రజల ముందుకు వెడితే ప్రజలే తేలుస్తారు. కాని ప్రజలను మోసము చేసి ఎన్నికయి వచ్చిన జనతా పార్టీ సభ్యులు ఆ పార్టీనే మోసము చేసి పార్టీ నిలబెట్టిన అభ్యర్థిని మొన్న జరిగిన కౌన్సిలు ఎలక్షన్లలో ఓడించారు. 57 గురి బలమని చెప్పుకొన్న వారికి రెండో అభ్యర్థి ఓడిపోయిన పరిస్థితిలో పార్టీనే మోసము చేసేటువంటి దౌర్భాగ్య స్థితికి దిగజారిపోయి, నైతిక స్థితికి ఇంతగా దిగజారిపోయిన జనతా సభ్యులకు కాంగ్రెసు(ఐ) సభ్యులను విమర్శించే హక్కు లేదు.

(సభలో గందరగోళము)

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:— వారిని మాట్లాడనివ్వండి.

శ్రీ సి.హెచ్. ప్రతాపలింగం (చేవెళ్ళ) :— పాయింటు ఆఫ్ ఆర్డరు సార్. కాంగ్రెసు పార్టీ మంత్రివర్యునికి ఏమి గతి పట్టిందో చెప్పారు. అది వారు మరచిపోయారా.

శ్రీ సి.హెచ్. శ్యామలరావు :—అందుచేత ఈ రోజున ఎవరు ప్రజలను మోసగించారో, ఎవరు పార్టీని మోసగించారో స్పష్టముగానే తెలుస్తోంది. ఇకపోతే గౌరవ ప్రతిపక్ష సభ్యులు పేపరు చూస్తే భయము వేస్తోంది అంటున్నారు, దేశములో ఉన్న సంగతి చూస్తే ఏ రేపో, ఏ డెకాయిటీయో న్యూస్ అన్నారు, అందుకు సంతోషము, కనీసం ఆంధ్ర రాష్ట్రములో ఒక రేప్ సంఘటన జరుగుతున్నది. కాని పేపరు తిరగవేస్తే, అధ్యక్షా మహాశయా,

యుపిలో కొన్ని వందల మంది మీద కాల్పులు, బీహారులో కొన్ని వందల మంది దుర్మరణాలు, హరిజనుల సజీవ దహనాలు, బెల్చిలో జరిగినటువంటి సంఘటనలు జరుగుతూ ఉంటే పేపర్ తిరగవేస్తే ఈ రోజు జనతా వారికి ఎందుకు భయము వేయదు ? ఈ రాష్ట్రంలో కాదు. వారు పరిపాలిస్తున్నటువంటి కేంద్రములో, వారి అధికారములో ఉన్నటువంటి రాష్ట్రాలలో కానివ్వండి ప్రతి నిత్యము వందల, వేల సంఘటనలు జరుగుతూ ఉంటే, ఇక్కడ ఈ రాష్ట్రములో 1.2 జరుగుతున్నా యంటున్నారు. కాబట్టి ముందు దేశవ్యాప్తంగా జరుగుతున్నటు వంటి ఈ అరాచకాన్ని. ఈ అన్యాయాలను, ఈ దోపిడీలను. ఈ సజీవ దహనాలను అరికట్టలేని ప్రభుత్వాలు ఉంటే, ఈ రోజున మమ్ములను విమర్శించ డానికి వారికి నైతికంగా హక్కు ఉన్నదా అని నేను ప్రశ్నిస్తున్నాను కాబట్టి సమర్థించడంకాదు. నేను వాస్తవ విషయాలను చెపుతున్నాను. విమర్శ చేయవచ్చు. విమర్శచేసే హక్కు అందరికి ఉంది, కాని విమర్శించే ముందుగురివిందగింజలా తననలుపు తెలుసుకోవాలి. తన నలుపు తాను తెలుసుకోని తాను ఉన్నటువంటి పరిస్థితులు తెలుసుకొని విమర్శ చేస్తే అది సద్విమర్శ అవుతుందని ప్రతిపక్ష సభ్యులకు సవినయంగా మనవి చేస్తున్నాను. బడ్జెట్‌కు సంబంధించి చెప్పేముందు దేశంలో యిన్ని సంఘటనలు జరుగుతున్నాయి. చెవులతో వింటున్నారు. కళ్ళతో చూస్తున్నారు. యిన్ని చూస్తూ మంత్రులకు రోగమా అని ప్రతిపక్ష నాయకులు అడిగారు దేశంలో జరుగుతున్న సంఘటనలు విని చూస్తూ అర్థం చేసుకోకపోవడానికి గౌరవసభ్యులు, ప్రతిపక్షనాయకులు లచ్చన్నగారికి ఏమి రోగం వచ్చింది అని అడుగుతున్నాను. 12-20 p.m.

శ్రీ గౌతు లచ్చన్న :—నేను చెప్పిన రోగం ఆయనకు అర్థం కాదు. ఆయన చెప్పిన రోగం ఈయనకు అర్థం కాదు. ఇద్దరం చెప్పిన రోగం సభకు అర్థం కాదు.

శ్రీ సి హెచ్. శ్యామలరావు :—ఈ విషయాలు సభవారి ఎదుట ప్రతిపక్షం వారి ఎదుట ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఆర్థిక శాఖామాత్యులు బడ్జెట్ గురించి మాట్లాడేటప్పుడు—జాతీయ స్థాయిలో కొన్ని కార్యక్రమాలకు పెట్టేటప్పుడు, యింతకుముందు పెట్టిన కార్యక్రమాలకు లోపం రానివ్వకుండా యితరత్రా ప్రజాసంస్థలకు ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు వెచ్చించే డబ్బు కోత విధించకుండా మనకు ఉన్న పరిమితమైన వనరులలో ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పటికి కూడ వాటికి తోడు గత సంవత్సరంలో సంభవించిన ప్రకృతి వైపరీత్యాలవల్ల, తుఫాను వల్ల సంభవించిన అపార నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని యిన్ని అడ్డంకులు, ఆటంకాలు, అనర్థాలు యిన్ని అనూహ్యమైన పరిమాణాలు మధ్య రాష్ట్రం యిరుక్కొని మౌలికమైన సమస్యలకు విఘాతం లేకుండా ప్రవేశపెట్టిన బడ్జెట్ అభినందనీయమైనదని చెప్పక తప్పదు. విమర్శకోసం విమర్శ కాకుండా నిష్పాక్షికంగా విజ్ఞులైనవారు, విమర్శకులైనవారు, పండితులైన వారు చిత్తశుద్ధితో ఆలోచించినప్పుడు ఈ బడ్జెట్‌లోని అంశాల గురించి అభినందించక తప్పదు. ఒక మాటలో చెప్పాలంటే ఈ వార్షిక ప్రణాళిక ప్రగతి శీలక కార్యక్రమాలకు ఒక నివేదిక. మేము వేదిక మీదనుంచి యిచ్చిన

వాగ్దానాలకు ఒక రూపకల్పన. అంతేకాదు. అన్ని కులాల, అన్ని వర్గాల ఆశలకు ఆశయాలకు, ఆకాంక్షలకు, మా పార్టీ యిచ్చిన వాగ్దానాలను, హామీలను జతపెట్టి, వడపోసి మూసలో పోసి అద్ది తీర్చిదిద్దినటువంటి అపురూప రూపకల్పన అని చెపితే అతిశయోక్తి కాదు. ఆరు మాసాల బడ్జెట్‌తో దేశంలో సమస్యలు పరిష్కారం కావాలని వాదించడం సహేతుకం కాదు. వచ్చిన ఆరు మాసాలలో ఉన్న వనరులను సమీకరించుకొని మనం ఉన్న పరిస్థితుల మధ్య ఎంత మేరకు సాధ్యమైనంత ఎక్కువ అభివృద్ధిని సాధించగలము అనే పరిశీలనా దృష్టితో ఆలోచించినప్పుడు తప్పనిసరిగా ఈ బడ్జెట్‌ను అభినందించక తప్పదు. అయితే యింకో సమస్య లేకపోలేదు. ఇన్ని చేసినప్పటికి ముఖ్యంగా బలహీనవర్గాల సంక్షేమం కోసం యిన్ని కోట్ల రూపాయలు వెచ్చించినప్పటికి యింతటితో వారి సమస్యలు తీరిపోతాయని గాని యిదే మా బడ్జెట్ అని గాని చెప్పడం లేదు. మేము వేసిన ముందడుగులు మొదటి అడుగు మాత్రమే. మేము వేసినటువంటి ప్రగతి కార్యక్రమ సోపానంలో మొదటి మెట్లు మాత్రమే. కనుక ఈ మేరకు ఈ బడ్జెట్ ద్వారా దేశంలో ఎంత సాధించగలము అనేది ఆలోచన చేసినప్పుడు యిది సమంజసమైనదని మనవి చేస్తున్నాను ఇంకా చేయవలసినది ఎంతో వున్నది. ఇందిరా కాంగ్రెస్ తరపున యిచ్చిన వాగ్దానాలకు యింకా ఎంతో చేయవలసి వున్నదని మేము అంగీకరిస్తున్నాము. దేశంలో అసంఖ్యాక బడుగువర్గాలవారు ఉన్నారు. కర్షకులు, కార్మికులు శ్రమజీవులు నిరుద్యోగులు, నిర్భాగ్యులు ఎందరో ఉన్నారు. వారందరి సంక్షేమం కోసం యివ్వాళ వేసిన పథకములు గాక యికముందు కూడ విస్తృతమైన ప్రాతిపదికమీద వేసుకొని ఏదో కార్యక్రమంగా గాక ప్రణాళిక ద్వారా సాధించుకోవాలి తప్ప ఏదో విమర్శ కోసం దేశంలో ఉన్న వారందరికి యిళ్లు కట్టి యివ్వలేదని, దేశంలో ఉన్న విద్యావంతులు అందరికి ఉద్యోగాలు కల్పించలేదని దేశంలో దరిద్రాన్ని రూపుమాపడానికి సహకరించదని చేసే విమర్శ సహేతుకం కాదు. కనుక ఉన్న వాస్తవం గురించి ఆలోచన చేయండి. ఇవ్వాళ పుట్టిన బిడ్డ రేపు ఉదయానికి 15 సంవత్సరాల వాడుకావాలని అంటే కాలేదు. పాతాళ భైరవి సినిమాలో మాదిరి ఎస్.వి. రంగారావు లాగా మంత్రదండం పట్టుకొని అక్కడ వంతెన, యిళ్ళు తయారు కావాలని అంటే తయారై పోయే మంత్ర శక్తి ఉంటే ఆరు నెలలలో ఆరు గంటలలో సాధించడానికి అవకాశం ఉంటుంది గాని వాస్తవ పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని చూసినప్పుడు ఒక బృహత్తరమైన కార్యక్రమాన్ని ఎంత మేరకు సాధించగలము, సాధించగలుగుతున్నామనేది పరిశీలన చేయవలసిన అవసరం ఉన్నదని దానిని దృష్టిలో పెట్టుకొని ప్రతిపక్ష సభ్యులు విమర్శ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—బడ్జెట్‌లో కవిత్వం కాదు, గణితం కావాలి.

శ్రీ సి.హెచ్. శ్యామలరావు :—ఇది ప్రగతిశీలమైన బడ్జెట్. ఇందులో పస లేదని కొత్తదనం లేదని కొత్తసీసాలో పాతసారా అని విమర్శలు చేస్తున్నారు, కాని బడ్జెటులో కొత్తదనం లేకపోవడం కాదు. ప్రతిపక్ష సభ్యులు చేసే దానిలో విమర్శ లేదని, ఎప్పుడూ పాటే, పాత విమర్శే, పాత పదాలే, పాత తిట్లేతప్ప

కొత్తదనం లేదు. బడ్జెట్‌లో కావలసినంత కొత్తదనం వున్నదని ఈ వేదిక నుంచి మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ రోజున మనం కేటాయించిన మొత్తం యించుమించుగా 477 కోట్ల రూపాయల పైచిలుకు వున్నది. నాలుగవ పంచవర్ష ప్రణాళిక మొత్తం కంటె ఎక్కువ. ఒక వార్షిక బడ్జెట్‌లో ఒక పంచవర్ష ప్రణాళిక అంత మొత్తాన్ని కేటాయించి పెట్టుకొన్నా అందులో పస లేదని, జీవం లేదని, రుచి లేదని కొత్తదనం లేదని అనడం ఎంతవరకు భావ్యమో ఆలోచన చేయండి. ఈ రోజున యిక్కడ కేటాయించిన మొత్తాలు చాలడం లేదు అంటారు. ఆరవ పంచవర్ష ప్రణాళికలో నాలుగు వేల కోట్ల రూపాయలు కావాలని అడిగినప్పుడు దానిని సగానికి కుదించి రెండు వేలకు పెట్టింది. అది కూడ ఫైనల్ కాదు. జాతీయ స్థాయిలో పరిపాలన చేస్తున్నటువంటి కేంద్రప్రభుత్వంతో జనతా పెద్దలు మాట్లాడి నాలుగు వేల కోట్ల రూపాయలకు ప్రణాళిక తీసుకువస్తే ఈ రాష్ట్రాన్ని యితోధికంగా అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుంది. అటువంటి మంచి పని చేయగలిగితే దేశం సంతోషిస్తుంది. అనేక అభివృద్ధి కార్యక్రమాలకు అధిక మొత్తాలు పెట్టడానికి అవకాశం ఉంటుంది. బడ్జెట్‌లో చాలవరకు అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన మాట వాస్తవం. అయినా యింకా చేయవలసింది చాల వున్నది. ముఖ్యంగా గ్రామీణవ్యవస్థకు సంబంధించి చరిత్రాత్మకమైన నిర్ణయం తీసుకొన్న మాట వాస్తవం, రెండున్నర ఎకరాలు పల్లం, 5 ఎకరాలు మెట్ట పొలం ఉన్న రైతుకు శిస్తు మాఫీ చేయడం చరిత్రాత్మకమైన విషయం. ఈ మాఫీ అనేది యితర పెద్ద భూస్వాములు రెండున్నర ఎకరాల పరిధిలోకి వచ్చి బినామి లెక్కలు తయారు చేసి తప్పించుకోడానికి అవకాశం లేకుండా కట్టుదిట్టంగా ఈ చట్టాన్ని అమలు చేయవలసి వున్నది. పేద వర్గానికి, సన్నకారు రైతు అనుకొన్న వారికి ఈ మాఫీ అందించవలసిన అవసరం వున్నది. రైతు ఈ దేశానికి వెన్నెముక. రైతు తాలూకు చెమటధార జాతి జీవన ధార అయి పండించే పంట జాతి ఆకలిమంట తీర్చడానికి అవకాశం ఉంటుంది. ఈ విషయంలో జాగ్రత్త పడవలసిన అవసరం వున్నది.

ఇకపోతే, వ్యవసాయం తరువాత చేనేత పరిశ్రమ చాలా ముఖ్యమైనది. ఒక రకంగా చెప్పాలంటే—మన దేశానికి, అందమైన వస్త్రాలను అగ్గిపెట్టెలో అమర్చి యివ్వగలిగిన చైతన్యవంతమైన, చేవ గలిగిన చేనేత రంగం మనది. ఇటువంటి చేనేత రంగంలో ఆశించిన మేరకు అభివృద్ధి జరగలేదు, నా వుద్దేశంలో, యిప్పుడు, ప్రత్యేకంగా కేటాయించిన మొత్తం కూడా చాలదనే నేను అనుకుంటున్నాను. 12-30 p.m. కాబట్టి, చేనేత రంగానికి మరింత ఎక్కువగా కేటాయింపు పెంచి, చేనేత కార్మికులు అనుభవిస్తున్న దుర్భర దారిద్ర్యాన్నుంచి వారిని విముక్తులను చేయవలసిందిగా కోరుతున్నాను.

ఇంక, భూసంస్కరణల గురించి మనం అనేక చట్టాలు తీసుకొచ్చాము. గౌరవ ప్రతిపక్షసభ్యులు రాజేశ్వరరావుగారు చెప్పినట్లుగా, కోర్టులలో చాలా వ్యవహారాలు కేసురూపంలో నానుతున్నవి. ఈ విషయంలో నేను వారికి మనవి చేసేదేమంటే—యీ జాప్యాన్ని నివారించే సత్వర చర్యలు తీసుకోవాలి. ఈ రోజున మనం యించుమించుగా మూడులక్షల ఎకరాల అదనపు భూమిని సేకరించామని యిందులో ప్రకటించాము. కాని, 15 లక్షల ఎకరాలు సేకరించవలసి వున్న యీ

పరిస్థితులలో మూడు లక్షలు మాత్రమే వున్నదన్నప్పుడు దీనిని గురించి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించవలసి వుంది భూములు, పెట్టుబడిదారి వర్గాలు యీ సంస్కరణల నుంచి, యీ చట్టాల నుంచి తప్పుకుని వారికి వున్న వందల వేల ఎకరాలను బినామీ లెక్కలలో చూపి అనుభవిస్తున్న సందర్భాలు అనేకం వున్నాయి. ఇది కేవలం జల్లెడతో నీరు చేదుతున్నట్లుగా వున్నది. అందువలన, దీనిగురించి సందేశాలు, ఆదేశాలు-వాగ్దానాలు గాక వాటిని ఆచరణలో చేసి చూపించవలసిన అవసరం యీనాడు చాలా వున్నదని నేను ప్రత్యేకంగా మనవి జేస్తున్నాను. ఉదాహరణకు మా శ్రీకాకుళం జిల్లాలో మాజి జిల్లా పరిషత్తు చైర్మన్ గారికి 1100 ఎకరాలు వున్నదని లోక ప్రతీతి. వారికి యీ రోజున ట్రిబ్యునల్ కు సమర్పించిన దాని ప్రకారం ఒక్క సెంటు భూమి కూడా, యీ సంస్కరణ వలన పోవడం లేదు. ఇది అంతా దేనివలన జరుగుతున్నది? ప్రభుత్వ యంత్రాంగం వలన జరుగుతున్నది. ఈ యంత్రాంగాన్ని శాళన చేయకుండా ఎన్ని కోట్లు కేటాయించినా, ఎన్ని ప్రణాళికలు రచించినా ప్రయోజనం లేదని, ప్రభుత్వం యొక్క దృక్పథాన్ని వారు అర్థం చేసుకొని, యీ చట్టాను ప్రభుత్వం ఎందుకు చేస్తున్నదో గమనించి అమలు జరపకపోయినట్లయితే బలవంతులు దొంగలుగా తప్పుకుపోవడానికి, పేదవారు మరింత పేదవాడు కావడానికి, బాధలు అనుభవించడమే జరుగుతుందని మనవి జేస్తున్నాను. మన లెక్కలు కాగితాలపైన, మన సందేశాలు వేదికలపైన వుండిపోతాయి. మనం అనుకుంటున్న కార్యక్రమాలు అమలు జరగాలంటే ప్రభుత్వ యంత్రాంగాన్ని శాళన చేయడం కొరకు బృహత్తరమైన కార్యక్రమాన్ని ముందు చేపట్టవలసి వుంటుందని ముఖ్యమంత్రిగారికి, ఆర్థికమంత్రిగారికి నేను సవినయంగా మనవి జేస్తున్నాను, అప్పటివరకు యీ మోసం, ఈ దగా ఈ లంచగొండితనం, అంతం కావని, యీ చట్టాలు అమలు కావని నేను సవినయంగా వారికి మనవి జేస్తున్నాను.

ఇకపోతే, మత్స్య పారిశ్రామికులకు సంబంధించి చాలా బృహత్తరమైన కార్యక్రమాన్ని రూపొందించారు. ఆంధ్రదేశానికి వ్యవసాయ రంగం, చేనేత రంగం తరువాత మత్స్య పారిశ్రామిక రంగం కూడా అతి ప్రధానమైన అంగం, చాలా విశాలమైన తీర ప్రాంతం మనకు వున్నమాట నిజం, దీనిని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నమాట నిజమే. అయితే ఇందుకొరకు కేటాయించిన మొత్తం చాలదని నేను మనవి జేస్తున్నాను. మా శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి, మత్స్యపారిశ్రామికులు అనుభవిస్తున్న దుర్గతి తమద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తాను. శ్రీకాకుళానికి అతి విశాలమైన తీర ప్రాంతం వున్నప్పటికి, విశాఖపట్నం, కాకినాడ తదితర రేవులను అభివృద్ధి చేయడానికి యిందులో చేర్చారు, కాని శ్రీకాకుళం జిల్లాను చేర్చకపోవడం చాలా దురదృష్టకరమైన విషయం, ఇంత తీర ప్రాంతంవున్న శ్రీకాకుళం జిల్లాను కూడా ఇందులో చేర్చవలసిందిగా కోరుతున్నాను. ఇందులో మధ్య దళారిల దోపిడి నుండి మత్స్య పారిశ్రామికులను రక్షించడానికి తగిన కట్టుదిట్టాలు చేస్తామని చెప్పడం హర్షించదగిన విషయం. మా జిల్లాకు సంబంధించినంతవరకు మత్స్య పారిశ్రామికులు

అప్పులే ఆస్థిగా భార్యాబిడ్డలకు వదిలి సముద్రంపైకి వేడతారు. తిరిగి బ్రతికి బయటకు వస్తారో రారో తెలియని పరిస్థితి, చావు బ్రతుకుల మధ్యగా సుడి గుండాలమధ్యగా సముద్రగర్భంలోకి వెళ్ళి వారు తీసుకొచ్చిన రొయ్యలు కొంతమంది అయ్యల ఆస్తులు పెంచుకోడానికే వుపయోగపడుతున్నది. ఈ దోపిడీ తత్వాన్ని, యీ మధ్యదళారీ తత్వాన్ని సమూలంగా పెకిలించి, ఆపడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోబోతున్నదో తెలియజేయాలి. గతంలో వారు చెప్పిన చర్యలు తీసుకోలేదు. మత్స్య పారిశ్రామికులు తీసుకొచ్చిన చేపలను విదేశాలకు పంపి కొన్ని కోట్లు సంపాదిస్తున్నారు వ్యాపారస్థులు, ఇటువంటి సందర్భాలు శ్రీకాకుళంలో చాలా వున్నాయి. అందువలన, మత్స్య పారిశ్రామికులకు సంబంధించి దీనిలో శ్రీకాకుళం జిల్లాను కూడా చేర్చవలసిందిగా కోరుతున్నాను, చివరగా, బలహీనవర్గాల సముద్ధరణకు, సంక్షేమానికిగాను చేసిన వాగ్దానాలకు అనుగుణంగా, విప్లవాత్మకంగా యీ బడ్జెట్‌ను రూపొందించిన ఆర్థిక శాఖామాత్యులు రాజారాంగారికి అభినందనలు తెలియజేస్తూ, తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:—అధ్యక్షా, ఈ బడ్జెట్‌లో "బలహీన వర్గాల సంక్షేమానికి కొంత అదనపు కేటాయింపు" అనే మాట తప్ప మిగిలినదంతా గత 30 ఏళ్ళుగా చూస్తున్నటువంటిదే. ఎప్పుడూ ఏదో ఒక పేరుతో మభ్యపెడుతూ వస్తున్నటువంటిదే. కొంత శ్రేయోరాజ్యం అని, కొంత కాలం సర్వోదయమని, మరికొంత కాలం సంక్షేమ రాజ్యమని, కొన్నాళ్లు రామరాజ్యమని, కొంత కాలం సోషలిస్టు తరహా సమాజమని, కొన్నాళ్ళు సోషలిజమేనని ఇట్లా ఏదో ఒక పేరు చెప్పుకుంటూనే వస్తున్నారు. ఇప్పుడు బలహీనవర్గాల సంక్షేమం అంటున్నారు. అది కూడా లెక్కవేసి చూద్దామంటే—19 కోట్లు కేటాయించాము అన్నారు. అయిదుకోట్ల రాష్ట్ర జనాభాలో నాలుగు కోట్లు బలహీన వర్గాలవారు వుంటారు. అంతకు తక్కువలేదు. కులరీత్యా చూసినా, ఆర్థికంగా వెనుకబడిన వారిని చూసినా నాలుగు కోట్లకు తక్కువలేరు. ఆ లెక్కన యీ 19 కోట్లు పంచితే తలొక నాలుగు రూపాయల కాసిన పైసలు వస్తాయి. నాలుగు రూపాయాల పైన పైసలతో వారి అభివృద్ధి గనుక జరిగితే, యింతకంటే గొప్ప విషయం యింకేమీ వుండదు. వారు చెప్పినట్లుగా—మంత్రదండమే వున్నదనుకోవాలి. 30 ఏళ్ల తరువాత విద్యలో పదవస్థానంలోనో ఎక్కడో వున్నాం, ఆర్థికంగా కూడా అంతకంటే ఎక్కువ స్థానంలోనో, అదేస్థానంలోనో వున్నాం, వైద్యం. బలహీనవర్గాలకు వైద్య సౌకర్యం కల్పించే పరిస్థితిలో వున్నామా ? నేను రెండే మాటలు అడగదలచుకున్నాను. అయ్యా, యీ కేటాయింపుతో బలహీనవర్గాల ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుందా? ఎంత శాతం ఆర్థిక పరిస్థితిలో వారు మెరుగు సాధించగలరు ? ఎంతమంది బలహీనవర్గాల వారి పిల్లలను బడికి యీ సంవత్సరం అధికంగా పంపగలరు ? ఇందులో ఏమి చెబుతున్నారు? ఇళ్ళ భూమి యిస్తాం, స్కాలర్‌షిప్స్ యిస్తాము, కాకపోతే హాస్టల్స్ పెడతాము యిటువంటివే ఉద్యోగాల విషయం చూస్తే ఇప్పటికే అక్కడ ఎనిమిది లక్షల వరకూ వున్నారు, ఇంకి వీరికి ఎన్నడు దొరికేది. ఉద్యోగం లేకపోతే సరేసరి, చదువు అయినా యివ్వ

గలుగుతున్నామా ? కాలేజీ చదువుపరే, మనం సాధించిన అభివృద్ధి ఏ విధంగా వున్నదంటే-అయిదవ తరగతికి కూడా సీటు దొరకని పరిస్థితి యీ సంవత్సరం చూస్తున్నాం, చేరతాడు అందక బావి పూడ్చినట్లు, సామెత, ఆ పరిస్థితి వచ్చింది, సీట్లు యివ్వలేక స్కూల్సు, కాలేజెస్ తగ్గించడం, ఒక ప్రక్కన ఇంజినీర్సు కొరత మరో ప్రక్కన ఇక్కడ ఇంజినీరింగు కాలేజెస్‌లో సీటు దొరక్క పిల్లలు బెంగుళూరు పోతున్నారు. ఇలా వుంది బలహీనవర్గాల పరిస్థితి. 20 జిల్లాలలో బావులు త్రవ్వడానికి 40 లక్షలు కేటాయించామన్నారు. 20 జిల్లాలకు జిల్లాకు రెండు లక్షలు ఇస్తే చివరకు ఇంటికి పైసలు పంచుకోవాలి, జిల్లాకు 20 బావులు అవుతాయి. మా నల్గొండ జిల్లాలో 1120 గ్రామాలు ఉన్నాయి. ఆ గ్రామాలలో ఏటా ఎంతమంది బలహీన వర్గాల వారికి మేలు కలుగుతుందో చెప్పగలుగుతారా అని అడుగుతున్నాను. మీరు ఇచ్చే సబ్సిడీ బాంకుకు మార్జిన్ మనీగా ఇస్తాం అంటున్నారు. అది కూడా మధ్య దళారీల పాలు అవుతుందని చెప్పదలచుకున్నాను. నేను లెక్కలు తీసి చూపించగలను. గ్రామీణ బాంకులకు పోయి లెక్కలు చూడండి. కరెంటు మోటారుకు పోతే మూడువేలుంటుంది. మార్కెటులో కంటె ఎక్కువ ఉంటుంది. ఆయిలు ఇంజను మార్కెటులో 3500 రూపాయిలుంటే అక్కడ రు. 3800-4000 లు ఉంటుంది. ప్రతి దానికి ఐదారు వందలు హెచ్చు ఉంటుంది. మనం ఇచ్చే సబ్సిడీ ఈ వ్యత్యాసంలో పోతుంది. అప్పుకు తిరగడానికైనా పైరవీ ఖర్చులుంటాయి. నేను ఎన్నో ఉదాహరణలు ఇవ్వగలను. సమయం లేదు కనుక ఒక్క ఉదాహరణ చెబుతాను. చెరురుఅన్నారం గ్రామంలో జి. లింగయ్య అనే పేదరైతు ఉన్నాడు. రెండున్నర ఎకరాల భూమి ఉంది ఎక్కువభాగం కూలి చేసుకుని బ్రతుకుతాడు. ఇవ్వన్నీ వినగా వినగా అతనికి కోరిక పుట్టింది బావి త్రవ్వకుంటే ఉపయోగపడుతుందేమో వ్యవసాయానికి అని. ముందు పట్వారీకి రెండు వందలు ఇచ్చాడు. ఎక్కడో షావుకారు నుంచి తెచ్చాడు. పట్వారి నుంచి ప్రారంభమై పైరవీ చేయగా చేయగా రు. 600లు ఖర్చు ఐనది. రు. 2200లు అప్పు చేతికి వచ్చింది. అది మూడు కిస్తులలో ఇచ్చారు. మొదటి కిస్తు రు. 800 లలో పైరవీకి ఐన రు. 600లు పోగా రు. 200లు మిగిలింది. ఏమీ దానితో చేయలేక రెండవ కిస్తు వచ్చిన తరువాత బావి త్రవ్వకం మొదలు పెట్టాడు. రెండు నిలువులలోతు బావి ఐనది. ఇంకా రెండు నిలువులైనా కావాలి. మూడవ కిస్తుకు ఎదురు చూస్తుంటే అది రాకుండా పోయింది. విజయవాడకు బ్రతకడానికి పోయాడు సాధ్యంకాకుండా పోవడంతో మూడవ కిస్తు రెండవ కిస్తు ప్రిన్సిపాల్ క్రింద కట్టాడు. అప్పటికి ఐదు సంవత్సరాలై రు. 2200లు అప్పుకు రు. 3500లు కట్టవలసి వచ్చింది, రు. 900లు అపరాధం క్రింద పడింది. నిమ్మళంగా కూలి చేసుకుందామని భూమి అమ్మేశాడు. ఒక హరిజనుడు సి. సి. బాంకులో కరెంటు మోటారు కోసం అప్పు తీసుకున్నాడు. ఆ విధంగా 6-7 మంది తీసుకున్నారు. మూడు సంవత్సరాలైనది. ఒక్కొక్కరికి రు. 1250లు మిత్తి ఐనది. మూడు సంవత్సరాలైన తరువాత అప్పు క్రింద మోటారు తీసుకపోయారు. వడ్డీ క్రింద రెండు ఎడ్లు అంతకు ముందే పోయాయి. బలహీన వర్గాలకు మనం చేసేది ఈ విధంగా ఉంది. దీనిని గుర్తించకపోతే ఆర్థిక పరిస్థితిలో ఒక శాతం మార్పుకూడా

రాదు. ఎవరికి చెందాలో వాడికే పోతున్నది. మూడు సంవత్సరాలలో రు. 1100 లుండే కరెంటు మోటారు రు. 3000 అైనది. మూడు ఎకరాలున్న పేదవాడు రు. 5000 లు పెట్టి బావి త్రవ్వించి రు. 3000లు పెట్టి కరెంటు మోటారు కొని రు. 1000లు పైరవి క్రింద ఖర్చు చేసి ఆదాయాలంటే 10-12 వేలుంటేనే కాని కాదు. ఇంత అప్పు తీసుకని తీర్చే శక్తి ఉండాలి. అదీ లేదు, ఇదీ లేదు గజం మిధ్య, పలాయనం మిధ్య అన్నట్లు ఉంది. కమ్యూనిటీ బావులు గురించి సమితిలో ప్రశ్న అడిగాను. ఎన్ని ఎకరాలు నీకు వస్తున్నది అంటే ఎంత ఖర్చు ఐనదో లెక్క తీశారు. ఇక్కడ 1200 కోట్లు ఖర్చు చేస్తున్నారంటే లొట్టలు వేసుకుంటూ పోతే అక్కడ ఏమీ ఉండదు. ఏమిటి ఇదంటే ఎక్కడి కక్కడ చేతులు దులుపుకోడం కనిపిస్తుంది నూటికి 30 35 మంది వ్యవసాయ కూలీలుంటారు. గ్రామీణ బాంకులు అందరికి అప్పులు ఇవ్వడానికి పెట్టాం అన్నారు. హరిజనులకు ఇస్తాను. బర్రెలకు ఇస్తారు, చావుకు ఇస్తారు, అన్నింటికి ఇస్తారని చెప్పారు. ఇస్తున్నారా? సన్నగారు రైతు అని బిసి. ఎస్‌సి కార్పొరేషన్లు వ్రాసిన వాటిల్లో 50 శాతం మాత్రమే ఇస్తున్నారు. మిగతా 50 శాతం వారి ఛాయెస్-మైటిలు లేదంటారు. పని పాటలు చేసుకునే వారిలో అత్యధిక భాగం ఈనాం భూముల వారుంటారు. ఈనాం కనుక సరైన మైటిలు లేదంటారు. నీకు ఉన్నది ఎకరం భూమా నీకు ఎందుకు బావి, పశువు అంటున్నారు. మంత్రులు సర్టిఫికేట్లు ఇచ్చినవీ కూడా అట్లా పెరుగుతూనే ఉన్నాయి. ఇటువంటి ఉదాహరణలు ఎన్ని ఐనా చెప్పవచ్చు. రూరల్ బాంకులు పేదవారికి పెట్టాం అన్నారు. కానీ అక్కడ 20 శాతం డిపాజిటు ముందు కట్టుకోవాలి. మూడు వేలు కావాలంటే రు. 600లు డిపాజిటు చేయాలి. ఇదంతా ఎట్లా జరుగుతుంది? ఇదేనా మీరిచ్చే ఆర్థిక సహాకారం అంటే మేము మొన్ననే ఇచ్చాం అంటారు 30 సంవత్సరాలుగా ఉన్నది ఎవరు? అమ్మగారో, అయ్యగారో అంతా మీరే కదా? ఈ పథకాలన్నీ ఏ విధంగా అమలు జరుగుతున్నాయో సర్వే చేయించండి. మనం ఇద్దామనుకున్న బెనిఫిట్ వారికి దక్కిందా లేదా చూడాలి. మీరు ఇచ్చిన అప్పులు ఏమైనాయి? కరెంటు మోటార్లు ఏమైనాయి? బర్రెలు గొర్రెలు ఏమాత్రం మిగిలాయి? రిక్షాలు ఎన్ని మిగిలాయి? వీటిని ఒకసారి సర్వే చేయించండి. ఐదెకరాలలోపు శిస్తు తీసివేసాం, అది మా గొప్ప అంటున్నారు. వెనుక రు. 10 ల లోపు శిస్తు మాఫీ అన్నారు వేరేవి అప్పుడే పెంచారు ఇప్పుడైనప్పటికి పరిస్థితి అదే. ఇలాంటి వాటి బదులు ఐదెకరాల లోపల ఉన్న వానికి ఏదైనా అప్పు ఇస్తే వడ్డీ లేకుండా ఉండే స్కీము పెట్టండి. వాడికి ఇన్సెంటివ్ కలుగుతుంది అడ్డమైన పైరవీలు అక్కరలేకుండా ఐదెకరాల లోపు రైతు అప్పు తీసుకుంటే సకాలంలో కడితే అతని వడ్డీ ప్రభుత్వం భరిస్తుందంటే ఉపయోగంగా ఉంటుంది. బాంకు వారికి కూడా అప్పు సకాలంలో వస్తుంది. సబ్సిడీ రూపంగా ఇచ్చేది వడ్డీకి చెల్లించండి. మధ్య దళారీలకు పోకుండా ఉంటుంది. మీరు అనుకున్న సత్కార్యానికి ఉపయోగపడుతుంది. ఈ మాత్రమైనా మీరు ప్రకటించండి.

దవాఖానాలు విషయం తీసుకోండి. నిజంగా చాలా బాధ వేస్తుంది. మనసుకు చాలా కష్టం కలుగుతుంది. శాసన సభ్యుణ్ణి ఐనప్పటికి ఎవరికైనా

పేదవాణ్ణి హైదరాబాదులో ఎంతో మంది స్పెషలిస్టులున్నారు కదా, ఎవరి వద్దకైనా తీసుకువెళ్ళాలంటే ముందు రు. 40 లు పెట్టి తరువాత ఏదైనా. ఏ దవాఖానాలో ఎవరూ చూసే వారుండరు, అసలు చేర్చుకోడమే కష్టం. ఇట్లా ఉంటుంటే అందులో మూడు అంతస్థులు పెడతారట. టిబి హాస్పటలుకు పోతే చూసే దిక్కు ఉండదు, వైద్యం విషయంలోనే కాదు ప్రతి రంగంలోనూ ఇట్లాగే ఉంది. ఇటువంటి దుర్భరమైన పరిస్థితులు తాండవం చేస్తూంటే దీనిని కాదని కళ్లు మూసుకుని ఉష్ట్రపక్షి మాదిరి ఎక్కడో తల దూరిస్తే ప్రయోజనం ఏమిటి? ప్రతిపక్షం, ప్రభుత్వ పక్షం అనే ప్రశ్న కాదు. నిజంగా ఈ పరిస్థితుల పట్ల కష్టం కలిగినప్పుడు లోతుగా ఆలోచించాలి. మన ఆర్థిక మంత్రి గారు ఏమన్నారు ఏవో కష్టాలు చెబితే అదంతా నాకు అనవసరం, ఎలక్ట్రిసిటీ బోర్డుకు రావలసింది రావాలి అన్నారు. ఎందుకు ఈ కార్పరేషన్లు? పురంలో అంతఃపురాలు ఎందుకు? నిజాం నవాబు తనకు బలంగా ఉండడానికి జాగీర్లు పెట్టాడు. తనకు ఇష్టం ఉన్న వాడికి జాగీరులిచ్చాడు. జాగీరుదార్లుగా చేసాడు. ఈనాడు జాగీర్లు లేవు కాని 30-40 కార్పరేషన్లు జాగీర్లు మాదిరి ఉన్నాయి. కేబినెటు కంటె ఇవి ఎక్కువైపోయాయి. వీటన్నింటికి ఖర్చు పెడుతున్నాం. భారం మోసేది పెరిగిపోతున్నది. ఐదెకరాల లోపు వారికి కరెంటు రేటు మినహాయించండి. వారికి మోటాలు సబ్సిడీ రేటు మీద ఇప్పించండి, టాక్సు మినహాయించండి. అప్పుడు వారు వ్యవసాయంలో నిలబడడానికి వీలుంటుంది, ఈ బడ్జెటులో బలహీన వర్గాలంటూ ఎన్ని కబుర్లు చెప్పినప్పటికి వాస్తవంగా వారికి ఉపయోగించే నిర్దష్టమైన చర్యలు తీసుకోకపోతే ఉపయోగం లేదు. అవి కనబడడం లేదు.

12-50 p. m. ట్రీ ఫర్ టాపర్ అని ఎక్సైజ్ మంత్రిగారు. చాలా సంతోషం కల్గినది. కాని దాని వెనుక వున్న రహస్య విధానము గూర్చి ఆలోచించాలి. మామూలు యిచ్చే పద్ధతి అట్లాగే వుంది. ఏమి చేస్తే ఏమి ఉపయోగము. మామూలు యిచ్చేస్తే తరువాత మాట్లాడతాను అంటారు. అది పోవాలి. వసూలు చేసుకొనే దానికి కళ్లెము బిగించాలి. చెట్ల క్రింద అమ్ముతున్నారు. ఇంటి దగ్గర అమ్ముతున్నారు, అసలు ఒక షాపులో అమ్మాలని వుంది, రూలు చూపించి మామూలు తీసుకొంటారు. రూలు ఇది అంటారు. మామూలు యివ్వకపోతే ఎట్లా అమ్ముతావో చూస్తాను అంటారు. లాభము కల్గించాను కదా అని డబ్బు గుంజుకుపోతున్నారు ఈ పద్ధతివల్ల లాభము జరగదు, అందువల్ల ఒక నిర్దిష్టమైన విధానము తీసుకుని కనీసము వ్యవసాయ కూలీల వరకైనా మేలు చేయడానికి ప్రయత్నము చేయాలి.

శ్రీ ఆర్. రామలింగరాజు (రాజోలు):—అధ్యక్షా, ఆర్థికశాఖా మాత్యులు అత్యంత ప్రతిభావంతముగా, సమర్థవంతగా, ఆలోచనా నీయంగా, ప్రజలు ఆశించిన మేరకు ఎలాంటి సహాయాన్ని అందించగలరో ఆ మేరకు చేయగల్గిన బడ్జెటును ప్రవేశపెట్టినందుకు నేను సంతోషపూర్వకంగా ఆహ్వానిస్తున్నాను. ఎన్ని బడ్జెటులు అయినా చూస్తాము. ఎన్నో సమస్యలు తీరకుండా మిగిలివుంటాయి ఆ విధంగా ఈనాటి బడ్జెటు ఎంత ఉత్తమమైనప్పటికి కొరతలు కన్పిస్తున్నాయి, అనేక విషయాలను మాట్లాడడానికి నేను

నిలబడలేదు. కొన్ని ప్రత్యేక విషయాలను మాత్రమే మనవి స్తాను. నేను సముద్ర తీర ప్రాంత నివాసిని. కనుక అక్కడి సమస్యలు కొన్ని తమ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తాను. నేను రాజోలు తాలూకా వాణ్ణి. రాజోలు తాలూకా ప్రత్యేకించి ఐలండ్. నాలుగువైపులా నదుఃచేత, సముద్రముచేత చుట్టబడి వున్నది. రాత్రింబగళ్ళు ప్రయాణము చేయడానికి అక్కడి ప్రజలకు వసతులు లేక సంవత్సరాలనుంచి యిబ్బంది పడుతున్నాము. ఏనాటికైనా ఈ లోపములు తీరుతాయనే ఆశతోనే ప్రజలు జీవిస్తున్నారు. ఆ గడ్డ మీద వున్న ఫిషర్‌మన్ అవస్థలు చూసినపుడు వారికి ప్రభుత్వము చేయవలసిన సదుపాయము చేయలేకపోతోందని నేను బాధపడుతూ వుంటాను. ఎండనక, వాన అనక వారు సంపాదించిన చేపలు అమ్ముకొనడానికి తగిన సౌకర్యాలు లేక ఎంతో సతమతమవుతున్నారు. వారికి సౌకర్యము కల్గించడానికి ఈ బడ్జెటులో కొంత పొందుపరచినందుకు నేను సంతోషిస్తున్నాను. ఈ నాటి ప్రభుత్వము కొంత కేటాయింపు చూపించనందుకు, అ ప్రాంతపు ప్రజలు చాల సంతృప్తిని, సంతోషాన్ని చెందుతారని ఆర్థికశాఖామాత్యులకు తెలియచేస్తున్నాను. ఎంత మంచి కార్యక్రమాన్నయినా మంచి అభిప్రాయముతో నిర్వహించాలనుకొన్నా ఆచరణలో లోపము జరిగితే మాత్రం ఉపయోగము శూన్యము అయిపోతుంది. దానికి నియమింపబడిన అధికారుల సమర్థతను, నేర్పును పురస్కరించుకుని అభివృద్ధి చెందడానికి అవకాశము వుంటుంది. ఈ తీర ప్రాంతములోని ప్రజలు ప్రతి సంవత్సరం వాయుగండాలతో సతమతమవుతున్నారు గండ్లు పడుతూ ఉంటాయి. సముద్ర కెరటాలు వస్తూ వుంటాయి. సముద్రము పొంగినపుడు ఇతర ప్రాంతాలకు పోవడానికి రోడ్ సౌకర్యాలు లేవు. వాటిని ఏర్పాటు చేయాలి. రోడ్స్‌కి మొదటి ప్రయారిటీ యివ్వాలి. ముందు అక్కడి నుంచి పారిపోవడానికి అవకాశం వుంటే తరువాత బ్రతకడానికి అవకాశము వుంటుంది. పారిపోవడానికి అవకాశము లేకపోతే బ్రతకడానికి అవకాశమే వుండదు. అటువంటి పరిస్థితులను ఈ సంవత్సరం కృష్ణా జిల్లాలో చూశాము. సముద్ర తీరంనుంచి యితర ప్రాంతాలకు రావడానికి మార్గ సౌకర్యములు ఏర్పాటుకు ప్రాధాన్యము యివ్వించాలని కోరుతున్నాను. బెస్తవారి సంపత్తును యితర ప్రాంతాలకు ఏ సైకిళ్ల మీదనో తీసుకువెళ్లి నాలుగు డబ్బులు సంపాదించుకొనడానికి అవకాశము కలుగచేస్తూ క్రీక్స్ మీద బ్రిడ్జెస్ ఏర్పాటు చేయాలి. పెద్ద లారీస్ వెళ్ళేవి కాకపోయినా వారు ప్రయాణించడానికి వీలుగా అయినా బ్రిడ్జీలు ఏర్పాటు చేయాలి. ఈ ఐలండ్‌లో గీత కార్మికులు కూడ ఎక్కువగా వున్నారు. రెండున్నర ఎకరాల పల్లము, 5 ఎకరాల మెట్ట భూమి కలిగినవారిపైన పన్ను తీసివేసినట్లు ప్రకటించినపుడు చాల ఉత్సాహపడ్డాను. ప్రజలు చాల సంతోషించారు. ఈనాటి ప్రభుత్వము ఈ ఘనకార్యము చేయగలిగినదనే ఆత్మవిశ్వాసముతో ఈ ప్రభుత్వాన్ని అభినందించారు. తమ పొట్ట కోసము, భార్యాబిడ్డలను పోషించుకొనడానికి తమ ప్రాణాలకు తెగించి చెట్టు ఎక్కి కల్లు గీసుకునే విధానాన్ని లచ్చన్నగారు చెప్పినట్లు ఆ గీతపనివారు ఆవలంబించారు. వారు భాగ్యవంతులు కావడానికి అవకాశం లేదు. ఆ వృత్తి వారికి సహాయము చేయడానికి పన్ను లేకుండా చేస్తారని ఆశిస్తున్నాను. తప్పకుండా ప్రభుత్వం చేస్తుం

దని భావిస్తున్నాను. వీవర్స్ కూడ ఆ ప్రాంతములో ఎక్కువగా వున్నారు. అనేక మందికి తినడానికి తిండి కూడ లేదు ఒక పూట తినడానికయినా సహాకారం అందించాలి. వారికేమీ కోటానుకోట్ల రూపాయలేమీ అక్కర్లేదు తమ పొట్టకోసము పని చేసుకొనే తాహతును కల్పిస్తే ఆ వీవర్స్ బ్రతకడానికి అవకాశము వుంటుంది.

1-00 p. m. ఇలాంటి సమస్యలు వున్నాయి. ఆ ప్రజలకు చాలా ముఖ్యమైన సమస్య మరొకటి వుంది. ఆ ఐలెండ్‌కు ఇతర ప్రాంతాల ప్రజలు వెళ్ళటానికి మార్గంలేదు. చుట్టూ సముద్రం, నదులు వున్నాయి. రాజోలు తాలూకాకు ముఖ్యమైన కేంద్రం నర్సాపురం. రాజోలు తాలూకాకు నర్సాపురం ఇదివరలో హెడ్‌క్వార్టర్స్‌గా వుండేది. తరువాత అనేక కారణాల వల్ల విడదీశారు. స్టే వసతికైనా, ఏ అవసరానికైనా రాజోలు తాలూకా నర్సాపురం మీద ఆధారపడి వుంది. నర్సాపురం ఒక్క మునిసిపాలిటీయే కాద, ఒక తాలూకా, ఒక డివిజన్ అయికూడా వుంది. మహత్తరమైన చరిత్ర కలిగిన ఓడరేవుగా వుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడా లేని విధంగా ఆయిల్ గనులు పడుతున్నాయి. మొన్న మీటింగ్‌లో తడ నుండి ఇచ్ఛాపురం వరకూ రోడ్డు పడుతున్నదని చెప్పారు. పేద ప్రజలకు కల్పతరువుగా, సామాన్య మానవునికి జీవితాశ కల్గించే ఆ మహత్తర రోడ్డు సర్వే అయినది. ఇవాళో రేపో చేద్దామనే అభిప్రాయలో వున్నారు. అధ్యక్షా, ఆ తాలూకాకు సంబంధించిన ప్రధాన సమస్యపై మేము 20 సంవత్సరాల నుండి కృషి చేస్తున్నాము. 1960 లో నేను ఎమ్. ఎల్. సి. గా వున్నప్పటి నుంచి కృషిచేస్తున్నాను. మా జిల్లాలోని శాసన సభ్యులం, శాసనమండలి సభ్యులం ఎం. పీ లు మొత్తం 36 మందిమి కలసి మెమొరాండం ఇచ్చాము. మేమంతా ఒక్కమాటగా నర్సాపురం బ్రిడ్జి కావాలని, దానిని కట్టాలని కోరాము. ఆ నాటి ప్రభుత్వాలు దానికి చాలా ఉత్సాహం చూపించాయి. కాని ఆర్థిక లోపం వల్ల, ఇంకా అనేక లోపాల వల్ల అప్పుడు అమలు జరగలేదు. ఈ ప్రభుత్వానికి ముందు వున్న ప్రభుత్వం కష్టాలు: నష్టాలు చూసి అక్కడ బ్రిడ్జి కట్టడం అవసరం అనుకున్నది. అప్పటి ముఖ్యమంత్రి వెంగళరావుగారు 24 వేల మంది సమావేశం అయినప్పుడు వారి సమక్షంలో చెప్పారు. దాని చరిత్ర వారికి తెలుసు కనుక వారు చెప్పారు. రామలింగరాజూ, నువ్వు 25 లక్షలు కంట్రిబ్యూషన్ ఇవ్వటానికి సిద్ధంగా వున్నావా? నేను నర్సాపురం బ్రిడ్జి కట్టటానికి సిద్ధంగా వున్నాను అని అడిగారు. నేను రెడీ అన్నాను. ఏమీ ఆలోచించలేదు కూడా. 6 లక్షల 15 వేలు వారం రోజుల్లోగా కడతావా, నేను ఫౌండేషన్ వేస్తాను అన్నారు. నేను రెడీ అన్నాను. ప్రజలంతా దీపావళి పండుగంత సంబరపడ్డారు. ఇంతలో పానకంలో పుడకలాగా ఏదో మోసం జరిగింది. దొడ్డిపట్లలో కట్టాలని అన్నారు. ఎక్కడ కట్టినా నాకు అభ్యంతరం లేదు. ప్రజల కోసం ఎక్కడైనా కట్టవలసిందే. కాని ఈ బ్రిడ్జికోసం 20 సంవత్సరాల నుండి ప్రజలు అహోరాత్రులు కృషిచేసి, లేట్ అల్లూరి సత్యనారాయణ రాజుగారి వంటివారు కూడా కృషిచేసి, మొత్తం అక్కడి ప్రజానీకం అంతా ఎంతో ఆశలో వుండగా దానికి ఆటంకం ఏర్పడింది. సంవత్సరంలో నెలా పదిహేను రోజులు రేవు దాటటానికి అక్కడ వీలు వుండదు. రివర్. డేంజర్ పొజిషన్ దాటుతుంది. ఎవరైనా దాటటానికి ప్రయత్నిస్తే

ప్రాసిక్యూట్ చేస్తారు అటువంటి పరిస్థితిలో కూడా బ్రిడ్జి విషయంలో ప్రభుత్వ అభిప్రాయం మారింది. నర్సాపురం బ్రిడ్జి ప్రారంభిస్తాము, నువ్వు డబ్బు పెట్టు అని చెప్పి, అందుకు నేను సిద్ధపడినప్పటికి, ఇన్వెస్టిగేషన్ స్టేజి వచ్చేసరికి ఇక్కడా చేయి, ఇంకోచోట కూడా చేయండి అన్నారు. ఇంకోచోట చేయవలసిన అవసరం వుంటే ఆ ఇంకోచోటే చేయండి అని నేను అన్నాను. దానికి దీనికి లంకె పెట్టవద్దు రాజోలు తాలూకాలో కాని, నర్సాపురం తాలూకాలో కాని, ఇంకో తాలూకాలో కాని ఎవరైనా సరే దొడ్డిపట్లలో బ్రిడ్జి కావాలని కోరి వుంటే అక్కడే ఇవ్వండి కాని మాకూ మాకూ కలత పెట్టవద్దుఅని చెప్పాను. ఈ రేవు దాటించటానికి ఇక్కడ పాట 2 లక్షల 20 వేల వరకూ వుంటుంది దొడ్డిపట్ల వద్ద 14 వేల రూపాయలు కూడా లేదు. అక్కడి ప్రజలకు అక్కడ దాటే అవసరం వుండదు. రాజకీయమైన దౌర్భాగ్యం వల్ల వ్యవహారం మారింది. ప్రభుత్వాన్ని నేను కోరేది వాస్తవాన్ని గుర్తించండి అని. ఆ ప్రాంత శాసనసభ్యులను అడగండి. ప్రభుత్వం చేతిలో అధికారం వుంది కనుక ప్రయోజనకరమైన పని చేయండి. ఇక్కడైతే మూడు కోట్లు అవుతుంది. దొడ్డిపట్లలో అయితే రెండున్నరకోట్లే అవుతుంది అంటున్నారు. ఇంకోచోట కడితే రెండుకోట్లే కావచ్చు. ఇంకో పనికి రానిచోట కడితే కోటి రూపాయలే కావచ్చు. ప్రజలకు అవసరంలేని చోట డొంకతిరుగుడు మార్గానికే అవకాశం ఇవ్వవద్దని మనవిచేస్తున్నాను. ఇది చిన్న విషయం కాదు. ప్రజలలో మహా విప్లవం మహత్తరమైన ఉద్యమం లేవనెత్తే పరిస్థితి వుంది. అటూ ఒక మంత్రి, ఇటూ ఒక మంత్రి ఆ ప్రాంతంలో ఉన్నారు. వారికి అన్ని విషయాలూ తెలుసు. వారిని అడగండి. కొన్ని విషయాలపై ప్రత్యేకదృష్టి ఉంచాలి. ఇందిరాగాంధి పేరు చెప్పి వాగ్దానాలు చేసి ఇక్కడకు వచ్చారని కొందరు అంటున్నారు. అందులో న్యాయం లేదని మనవి చేస్తున్నాను. ఏ పార్టీ వారు అయినా వాగ్దానాలు చేయకుండా, మేము ఏ పనీ చేయము అని చెప్పి అధికారంలోకి రారు. కాని ఒకటి మాత్రం మరచిపోరాదు, ప్రజలు ఆశించిన విషయాలపై నిర్విరామంగా కృషి ప్రభుత్వం చేస్తే ఏ పరిస్థితి వచ్చినా సిగ్గు పడనవసరం లేదని మనవిచేస్తున్నాను. చెన్నారెడ్డిగారి మాటలు, ఆర్థికమంత్రిగారు ఇచ్చిన బడ్జెటు చూస్తే ప్రజలు భవిష్యత్తులో తమ ఆశలకు అవకాశం ఉందని భావించటానికివీలుందని మనవిచేస్తున్నాను, ఇక్కడ ట్రాన్స్‌పోర్టు మినిష్టరుగారు వున్నారు అన్ని గ్రామాలకూ బస్సులు వేస్తామంటున్నారు. వాగ్దానాలు తక్కువ చేసి కార్యక్రమాలు ఎక్కువ చేయండి అని మనవి చేస్తున్నాను.

ఏ వూరుకు యివ్వగలరో ఏ వూరుకు యివ్వలేరో, వున్న రోడ్డు మీద బస్సులు సరిగా లేవు. ఈ సంవత్సరం స్త్రీలు, ముసలివాళ్ళు పడిన అవస్థలు చెప్పనలవి కాదు. బస్సులు ఆగవు, ఆపుతే బస్సు క్రింద పడిపోతారేమోననే భయం, ఆపడం లేదనే పరుగెత్తే పిల్లల స్త్రీల బాధ వర్ణనాతీతం. ముందు రోడ్డు సంగతి చూడండి. రోడ్డు వున్నచోట బస్సులు చూడవచ్చు. వాటి గురించి ప్రాధాన్యత యివ్వాలని ట్రాన్స్‌పోర్టు మినిష్టరుగారిని కోరుతున్నాను. పోతే మాణిక్ రావుగారు సమర్థులు. వారికి అన్ని విషయాలు తెలుసుకునే శక్తి వుంది. ఏనాటి నుండియో ఆశించే బ్రిడ్జిని నిర్మించడానికి చెన్నారెడ్డిగారి చేత శంకుస్థాపన వేయించి 1-10 p.m.

ఆ ప్రాంతములో వున్నటువంటి బీద ప్రజల యొక్క ఆశాజ్యోతి ఆ బ్రిడ్జిని నిర్మించి ఆ ప్రజల ఆశీస్సులు పొందాలని అర్థిస్తూ యీ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (హిమాయత్‌నగర్) :— అధ్యక్షా, 80 సం॥ బ్రహ్మాండమైనటువంటి చరిత్ర కలిగినటువంటి కాంగ్రెస్ సంస్థ యీనాడు ముక్కలు ముక్కలై చెక్కలై కేవలం యీ రాష్ట్రం పక్క రాష్ట్రానికి మాత్రమే పరిమితమై వుందంటే దానికి కారణం కాంగ్రెస్‌లో చేరిన ఫ్లాట్టరర్స్ ఈ ఫ్లాట్టరీ సంస్థలో చేతులు ఎత్తడం వేలిముద్రలు వేయడం ఎంత తగ్గిస్తే అంత శ్రేయస్కరం. మంచిని మంచిగా చెడును చెడుగా విమర్శించే ధైర్యము వారిలో రావాలని హృదయపూర్వకంగా కోరుతున్నాను.

ప్రకృతి మరొకసారి చిన్నచూపు చూచింది. కృష్ణా గోదావరి డెల్టా ప్రాంతములో వరదల ప్రమాదం సంభవించింది. నిరుడు జరిగినటువంటి భీభత్సం ప్రళయంలో అనేక వేల మంది ప్రాణాలు బలి కావడం అనేక లక్షల మంది నిరాశ్రయులు కావడం లక్షలాది ఎకరాల పంట పోవడం, సాగుకు పనికి రాకుండా పోవడం, ఈ విషయాలన్నీ మన మనస్సుల నుండి చెదిరి పోలేదు. లోతుగా ముద్ర వేసుకొనిపోయిన సమయములో చూస్తూ వుండగా యీ వరదలు రావడం బాధాకరమైనటువంటి విషయం. అక్కడి ప్రజలకు హృదయపూర్వకమైన సానుభూతిని అందజేస్తున్నాను. అక్కడి ప్రజలకు నిష్కృతి లేదా ? శాశ్వత పరిష్కారం లేదా ? అనే విషయంలో ప్రభుత్వం ఎంతవరకు ఆలోచించిందో నాకు తెలియదు. కృష్ణా గోదావరి డెల్టా ప్రాంతానికి సమగ్రమైనటువంటి డ్రైనేజ్ పథకాన్ని సెంట్రల్ వాటరు కమీషనుకు అందజేస్తారా అందజేశారా లేదా అమలు జరుపుతారా లేదా అనే విషయంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. డ్రైనేజ్ ఛానల్స్, ఎంబాంక్‌మెంటు, రోడ్లు వేయడం ద్వారా ఆ ప్రాంతములో కొంతవరకు వరదలను నివారణ చేయడానికి అవకాశం వుంటుందని భావిస్తున్నాను. నిన్న వెంకటరావు గారు 5 కోట్ల పథకం పెట్టామని చెప్పినట్లుగా రేడియోలో విన్నాము. ఆ పథకాన్ని త్వరగా అమలు జరుపుతారా ? మీకు చేతకాకపోతే మాలాంటి వారి సహాయం తీసుకోండి. ప్రజలకు సంబంధించిన పథకాలు గాబట్టి అశ్రద్ధ లేకుండా వెంటనే పూర్తి చేయించాలని ప్రార్థిస్తున్నాను. ఇష్టం వచ్చినట్లు అడవులను నరకడం వరదలు రావడానికి ఒక కారణం అని అందరికి తెలుసు. సాయిల్ కంజర్వేషను, ఎఫోరెస్టేషను వరద నివారణ చర్యలుగా తీసుకుంటారు, ట్రైబల్ ఏరియాలో వున్నవారు యిష్టం వచ్చినట్లు స్వార్థపరులు చెట్లు నరకకుండా వుండేట్లు ప్రోగ్రాం అమలు జరుపాలని కోరుతున్నాను.

ఒక హృదయ విదారకరమైన గాథ. మనుషుల అంతరాత్మను కదలించేగాథ హైదరాబాద్ జిల్లాలో జరిగినటువంటి దానిని గురించి ఒక జడ్జిగారు జడిమెంటు యిచ్చారు.

"Women asked for death-gets lifer".

ఈమె ఎవరంటే దాసరి రాములమ్మ. వయస్సు 30 సంవత్సరాలు. రేగాడదోసివా గ్రామం చేవెళ్ల తాలూకా. పిల్లలకు తిండి పెట్టలేక వారిని బావిలోపడేసి ఆ మెకూడ బావిలో దూకింది. బావి చిన్నది గాబట్టి చచ్చిపోలేదు. అక్కడి ప్రజలు రక్షించి ఆమెను పోలీసులకు అప్పగించారు. కోర్టులో జడ్జిమెంటు ఇస్తూ ఏమి చెప్పారంటే "The Nation is bound to engulf in a cataclysm if the problems of the starving millions and the down-trodden are not solved with careful planning and faithful execution".

The Judge further observed: "Slave as I am to the laws enacted by the highest legislative body, I am not in a position even to help her by giving the death penalty to relive her of the extreme agony through out her incarceration period". She has, with her anguished look posed a lacunic question: "Am I alone guilty". Neither the Indian Penal Code nor any of us representing the State claming to punish her has a reply and every one of us should blush in shame."

లా అండు ఆర్డరు విషయంలో మన సోదరులు కొన్ని విషయాలు సెలవిచ్చారు. ఈ విషయాలు ప్రత్యేకంగా అపోజిషనువారికే సంబంధించినవి అనుకుంటే పొరపాటు. ఏ పార్టీకి చెందినవారైనా ప్రతి ఒక్కరు ఒక కార్యకర్త. పోలీసులు ప్రజల సేవ చేయడానికి వున్నారు. ప్రజలను శిక్షించడానికి, హింసించడానికి, బాధించడానికి లేరు. ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు అందరము ఒకే కంఠముతో విమర్శించాలని ఖండించాలని సోదరులను కోరుతున్నాను. ఒక చెడ్డ పేరు వచ్చిం దేమంటే యీ ప్రభుత్వం వచ్చిన తరువాత పోలీసు రాజ్యంగా ఉంది. యీ ప్రభుత్వమే గాదు. యింతకు ముందున్న ప్రభుత్వం యిప్పుడు కూడ అమలు జరుగుతుందని. ఇది కేవలం పోలీసు రాజ్యంగా వుందని యిది ప్రజా రాజ్యంగా లేదని ప్రజలలో వుంది. ఈ అపోహను పోగొట్టాలి. మనము పరిశీలిస్తే లా అండ్ ఆర్డరు అనేది పోలీసు డిపార్టుమెంటులోనే వుందా అనే అనుమానం కలుగుతుంది. ప్రొద్దున లేచిన నుండి అన్యాయం కేసులు బనాయించడం. అమాయకులను తీసుకువెళ్ళి జైలులో పెట్టడం, మామూళ్లు వసూలు చేయడం, అమాయక ప్రజలను చిత్రహింసలు పెడుతూ వుంటే ఎవరైనా చూచి సహించగలమా అనేది ఆలోచించాలి. వెంకయ్యనాయుడుగారు చదివారు. మొన్న పెదవడ్లపూడి అనే గ్రామంలో కాలకృత్యాలు తీర్చుకోడానికి వూరి బయటకు ఒక స్త్రీ పోతే, వూళ్ళో లావటరీస్ వుండవు గదా, అక్కడ 11 మంది ఆ స్త్రీని చెరిచారు. ఈ ప్రభుత్వం కనీసం స్త్రీలను రక్షించే స్థితిలో లేదు. చేతకాకపోతే విరమించుకోవడం మంచిది. మీరు ఏమి చేయగలుగుతున్నారు. ఏమి చేశారు అని ప్రశ్నిస్తున్నాను. కొన్ని విషయాలలో మీరు చేసే స్టేటుమెంట్సు, పోలీసులను రక్షించాలని చేసే ప్రయత్నాలవల్ల పోలీసు డిపార్టుమెంటులో వున్నవారికి గాని రౌడీలకు గాని ఒక విధమైనటువంటి ధైర్యం వస్తున్నది. మొన్న ముఖ్యమంత్రిగారు చెప్పారు. బోధన్‌లో డాక్టరు భయపడినారని. తన విద్యుక్తధర్మాన్ని నిర్వహించడానికి భయపడిన వ్యక్తిని సభా వేదిక నుండి సమర్ధిస్తే రేపటి నుండి ఎవరిని రక్షించగలడు? ఈ విధమైన పరిస్థితులు చూస్తే నక్సలైట్సు అనే వారు ఎక్కడి నుండియో రారు. ప్రతి పౌరుడు నక్సలైట్టుక్రింద తయారు కావడానికి పోలీసుల

1 20 p.m. అత్యాచారాల వల్ల జరుగుతుందని చెబుతున్నాను. వాళ్ళయొక్క మనస్తత్వం మార్చుకోవాలి. లేకపోతే వారే చిక్కుల్లో పడతారని గమనించాలని మనవిచేస్తున్నాను. పోలీసులు చట్టానికి అతీతమైనవారు అనుకుంటే పొరపాటు, ఇంతకుముందు మన రాష్ట్రంలో ఐ.జి.పి.గా పని చేసిన వ్యక్తి చట్టరీత్యా వ్యవహరించనందువల్ల వారికి రెండు సంవత్సరాల శిక్ష పడిన విషయాన్ని మరచిపోకూడదని మనవిచేస్తున్నాను. మన రాష్ట్రంలో పౌరహక్కులు మానవత్వపు హక్కులు అనేవి ఏవిధంగా అణచివేయబడినవి, దానికి పోలీసులు కాని అప్పటి ప్రభుత్వం కాని ఎంతవరకు కారణం అనే విషయాల గురించి శ్రీ జయప్రకాశ్ నారాయణగారు ఒక కమిటీని వేయడం, ఆ కమిటీవారు రిపోర్టు ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారం రాష్ట్రప్రభుత్వం భార్గవా కమిషను వేయడం. ఆ కమీషను విచారణ జరుగుతూ ఉండగా మధ్యలో— జూన్ 6వ తేదిన ప్రజా శ్రేయస్సు దృష్ట్యా రహస్యంగా సమావేశాలు జరపాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చెప్పడం జరిగింది. ఆ ప్రజా శ్రేయస్సు ఏమిటో తెలియదు? ఈ విషయంలో జస్టిస్ భార్గవాగారు—ఇది నావల్ల సాధ్యం కాదు, నన్ను రిలీవ్ చేయ డని అనడం వకీళ్లు కూడా దానికి అటెండు కావడానికి సిద్ధపడకపోవడం మనకందరికి తెలిసిన విషయమే. నాలుకలు కోయడం, చిత్రహింసలు పెట్టడం, సిగరెట్లతో కాల్చడం, వాతలు పెట్టడం, చంపడం—ఇటువంటి ఘోరకృత్యములు జరిగినవి. ఇలాగా చేయడం మానవత్వపు డిగ్నిటికే పెద్ద ప్రమాదమైన స్థితి అని ప్రపంచ సంస్థలు వాపోయాయి. ఎమ్నెస్టీ ఇంటర్నేషనల్ వాళ్ళు గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌కు తమ ప్రొటెస్టు ఎక్స్‌ప్రెస్ చేసారు. వారు ముఖ్యమంత్రి అయిన శ్రీ చెన్నారెడ్డి గారికి ఒక కేబుల్ పంపుతూ ఈ విధంగా చెప్పారు.

Amnesty Internationa1 greatly concerened at your Govetnment's request. Amnesty international consideis it most important that the facts regarding the allegaiions of such serious hnman rights violation as the torture and killing of politcal prisoners be established openly and publiclv. If these facts of these serious allegations are to be establihed beyond any doubt. any official Enquiry Committee should functoin openly and subject to public security. It should have full access to all relevant evidence and its findings should be made public in their entirety. ఈ విధంగా వాళ్లు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రొటెస్టు తెలియచేయడమే కాకుండా అప్పటి కేంద్ర మంత్రిగారికి కూడా ఈ విషయంలో సరైన స్టెప్పు తీసుకోవాలని చెప్పారు. ఈ బడ్జెటులో పోలీసులకు ఎక్కువ డబ్బు కేటాయించడం జరిగింది. వారి పద్ధతులవల్ల ఇంత డబ్బు వారికి అనవసరమని మనవిచేస్తున్నాను. పోలీసులు అలాగ ప్రవర్తించడం ఏ పరిస్థితులలోనూ అంతర్జాతీయంగా కాని జాతీయంగా కాని మన రాష్ట్రానికి గౌరవాన్ని తెచ్చేది కాదు. దీనివల్ల అన్‌సివిలైజ్డు స్టేటు అని, ఒక బార్బరస్ స్టేట్ అనే కళంకం మన రాష్ట్రానికి వస్తుంది కనుక ఈ కమిటీని ఎక్స్టెండు చేసి ఓపెన్ ఎంక్వయిరీ పెట్టించాలని కోరుతున్నాము. ప్రభుత్వం పోలీసు శాఖను

ఆర్గనైజు చేస్తారా లేదా? వారి పద్ధతులను ఏ విధంగా మారుస్తారని పోలీసులను ప్రజా భక్షకులుగా కాకుండా ప్రజా సేవకులుగా, ప్రజా రక్షకులుగా ఉండేటట్లు చూడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వంపైన ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను.

జనతా వర్కర్సును ఇష్టం వచ్చినట్లు చంపితే దిక్కులేదు. కొడితే దిక్కులేదు ఏమి చేసినా దిక్కు లేదు లక్ష్మారెడ్డి అనే యువకుడు మంచి కార్యకర్త. మంచి పలుకుబడి గలవాడు, ఎక్స్ సర్పంచి. ఆయనది వరంగల్ జిల్లాలో నర్సంపేట తాలూకాలో పెదకోరపల్లి అనే గ్రామం. అచ్చటి ఇంకొక పార్టీవారు అతనిని చంపితే నక్సలైట్సుమీద త్రోసివేస్తున్నారు. ఆయన తండ్రి శ్రీ జనార్దనరెడ్డి ఇది నక్సలైట్సు చేసింది కాదు ఒక పార్టీవారు చంపారని చెప్పారు. మీరు ఆ విధంగా వారికి రక్షణ కలుగజేస్తే మమ్ములను మేము రక్షించుకోవలసిన పద్ధతులు కూడా మాకు తెలుసు మీరు ప్రజలను రక్షిస్తారా లేదా? ప్రజలను రక్షించలేమనే అసమర్థతను ఒప్పుకుంటే తరువాత సంగతి మేము చూసుకుంటాము.

రమీజాబీ నాటకం అందరికి తెలుసు. ఆమె ముగ్గురు అమ్మాయిలను తెస్తూ ఉంటే అంబరుపేటలో పట్టుకున్నామని అంటున్నారు. అంబరుపేట నా నియోజకవర్గంలో ఉంది. ఆమెను అక్కడ అరెస్ట్ అందరికి తెలుస్తుంది కదా. అక్కడ ఎవరికి ఈ సంగతి తెలియదు ఆమె అక్కడ అరెస్టు కాలేదు. అసలు ఈ నాటకం ఏమిటి? నాకు ఒక కథ గుర్తుకు వస్తున్నది మద్రాసు రాష్ట్రంలోని మధురై అనేచోట కన్నగి అనేఆమె యొక్క భర్తను చంపితే ఆమె వెళ్ళి ఆ రాజుదగ్గర చెబుతుంది. అప్పుడు ఆ మధురై పట్టణమే సర్వనాశనం అయిపోయింది. ఒక స్త్రీ సందర్భంలో ఇలాగే ప్రవర్తిస్తే హైదరాబాదు పట్టణం ఒకసారి కాలింది. ఈ విషయం మనకందరికి తెలుసు. ఇదేనా మీ హృదయం. మీ నాయకునికి మీరు ఓట్లు వేయవచ్చు. కాని ఇటువంటి అక్రమమైన విషయాలు వస్తే వెంగళరావును ఎవరు రక్షించారో అలాగే మిమ్ములను కూడా రక్షిస్తారు. అది దృష్టిలో ఉంచుకోండి. I have got enough material to say that Rameeza Bee was arrested only to malign her. I have received many reports. ఎవరో సినిమాలోకి హీరోయిన్‌గా రమ్మనుటకు పిలిస్తే అప్పుడు అక్కడ హోం మినిస్టరుగారు ఉండి అని చెప్పినటువంటి విషయాలు వ్నాయి. తరువాత ఆమెను వెంటనే అరెస్టు చేయడం అన్నీ ఉన్నాయి. ముక్తదర్ కమిటీ రిపోర్టులో వచ్చిన విషయాలను తగ్గించడానికి ఈ విధంగా చేస్తున్నారు. ఆ ఆఫీసర్సుమీద ఏమి చర్యలు తీసుకున్నారు. ఆ పోలీసు స్టేషనులో మర్డరు చేస్తే ఇంతవరకూ ఎవరినీ ఉద్యోగంలో నుంచి తొలగించలేదు. వారిని ఉద్యోగంలో నుంచి తొలగించకుండా ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాము అంటున్నారు. వారిని రక్షించవలసిన అవసరం మీకెందుకు వచ్చింది? వారిని రక్షించడంలో మీరే పోవడం ఖాయం. సత్యానికి ఒక శక్తి ఉంది. ఇందిరాగాంధీగారు అసత్య మార్గంలో పోయినప్పుడు నేను పార్లమెంటులో కూడా ఇదే మాట చెప్పాను. నిజానికి ఒక శక్తి ఉంది. మీరు అసత్య మార్గంలో పోయినప్పుడు మిమ్ములను ఎవరూ రక్షించలేరు. కాబట్టి మీరు న్యాయ పంథాలో పోండి. ఒక ఆడదాని

మీద రాష్ట్రప్రభుత్వం యొక్క శక్తినంతా ఉపయోగిస్తున్నారు. కొనడానికి ఒక ప్రయత్నం, జైలుకు పంపడానికి ఒక ప్రయత్నం—ఇవన్నీ చేసారు అంటే ఎవరూ సహించలేరని మనవి చేస్తున్నాను. వాటి పరిణామాలు విపరీతంగా ఉంటాయని కూడా మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, కొంతమంది తెలంగాణా మువ్‌మెంటును నడిపించారు, ఆంధ్రా మువ్‌మెంటును నడిపించారు. అన్నీ అయిపోయినాయి. ఒక పీడలాగా మరచి పోదాము. ఆ మువ్‌మెంటు నడిపినవారు ఈనాడు అధికారం చెలాయిస్తున్నారు. తెలంగాణా మూవ్‌మెంటులో కాలు విరిగిపోయిన అబ్బాయి ఒకతను ఉన్నాడు. అలాగే కొంతమంది చచ్చిపోయినవారు, బాగా దెబ్బలు తిన్నవారు ఉన్నారు. వీరందరినీ మరిచిపోయారు. మన పని మనకు అయిపోయింది. ఆ రెండు మువ్‌మెంటులలో అన్యాయము జరిగినటువంటి కుటుంబాలకు, వ్యక్తులకు పనులు కల్పించడం, సహాయం చేయడం మొదలైనవి చేయాలని మనవిచేస్తున్నాను. మొన్నటి ఫైరింగులో కొంతమందికి కాళ్ళు పోయాయి. బ్రతికినవారికి వెయ్యి రూపాయలు ఇవ్వడానికి ఒప్పుకున్నారు. వారు తమ జీవితమంతా జీవచ్ఛవాలులాగ పడిఉండాలి. వారికి 5, 10 వేల రూపాయలు ఇస్తే కాని వారి జీవితం సెటిల్ కాదు. కాబట్టి ఆ విధంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

నా నియోజకవర్గంలో ఎక్కువ స్లమ్ ఏరియా ఉంది. అక్కడ వారిది చీకటి బ్రతుకులు. నిన్న ఆ ఏరియాకు వెళ్ళాను. తిలక్‌నగర్‌లో ఘోరమైన మురుగు ఉంది. యమలోకానికి పోతే వైతరణి ఉంటుందని చదువుతూ ఉంటాము. ఆ నరకం, ఆ బాధ ఇక్కడే అనుభవిస్తున్నారు హైదరాబాదు ఒక నాగరికమైన సిటీ

4-30 p.m. Mr. Deputy Speaker:—You can continue your speech tomorrow.

The House now stands adjourned till 8-30 a.m. tomorrow.

(The House then adjourned till half past eight O' clock on the 22nd day of August 1978.)